# ఐక్య ఉపాధ్యాయ

విద్యా విషయక మాసపత్రిక

సెప్టెంబర్ - 2016

సంపుటి- 42 సంచిక : 09



## సంపాదక వర్గం

ఎన్.కుమార్ రాజా

ప్రధాన సంపాదకులు

ఐ.వెంకటేశ్వరరావు

పి.బాబురెడ్డి

టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వరరావు

సిహెచ్.శ్రీహరి

జి.ప్రభాకరవర్మ


## ఈ సంచికలో...


| | |
|---|---|
| జాతీయం అంతర్జాతీయం | -04 |
| కార్పొరేట్ నీడలో జాతీయ విద్యా ... | -05 |
| కబుర్లు | -06 |
| ప్రత్యేక హెూదా ఆంధ్రుల హక్కు | -07 |
| విలువలతో కూడిన విద్య | -09 |
| సంఘ నిర్మాణం - స్థానిక సమస్యల... | -10 |
| అందరికీ అక్షరాస్యత ... | -11 |
| ఒలింపిక్స్ - 2016 | -13 |
| ఉద్యోగుల ఆరోగ్య పథకం | -14 |
| రాష్ట్రస్థాయి మహిళా వర్క్‌షాప్ | -15 |
| శాసన మండలిలో ప్రజల... | -16 |
| ముఖ్యమైన ప్రాతినిధ్యాలు | -17 |
| యుటియఫ్ ఆవిర్భావ దిన్సోతవాలు | -19 |
| ప్రశ్నోత్తరాలు | -23 |
| ఎస్‌టిఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవాలు | -26 |
| సిపిఎస్ రద్దుకై ర్యాలీలు .... | -29 |
| ర్యాలీలు - ధర్నాలు | -31 |
| సభలు - సమావేశాలు | -35 |
| సార్వత్రిక సమ్మె | -38 |
| ప్రభుత్వ ఉత్తర్వులు | -42 |



| | | |
|---|---|---|
| దశాబ్దిచందా | : | ₹ 1250-00 |
| 5 సం॥ చందా | : | ₹ 650-00 |
| సం॥ చందా | : | ₹ 150-00 |
| విడిప్రతి | : | ₹ 15-00 |

Union Bank Online
A/c No. 346402010025027
IFSC Code : UBINO534641

**ఐక్య ఉపాధ్యాయ**

యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి,
గవర్నర్‌పేట, విజయవాడ-520002

Ph.No. : 0866-2573763

Website: www.aputf.org

E-mail: ikyopadhyaya1975@gmail.com


# కదం తొక్కిన కార్మిక లోకం

కార్మికలోకం కదం తొక్కింది. నయా ఉదారవాద విధానాల దూకుడు పెంచిన మోడీ సర్కార్‌పై నిరసనగళం వినిపించింది. దేశవ్యాప్తంగా ఐక్యమత్యంతో కార్మిక వర్గం 'సార్వత్రిక సమ్మె'ను జయప్రదంగా నిర్వహించడం అభినందనీయం.

1991లో సరళీకరణ విధానాలు ప్రారంభం తర్వాత ఇది 17వ సార్వత్రిక సమ్మె. కార్మిక చట్టాలు నిర్వీర్యం చేయవద్దనీ, కనీస వేతనం 18 వేల రూపాయలు చేయాలని, పెన్షన్ భద్రత కల్పించాలని, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానాలకు వ్యతిరేకంగా కార్మికవర్గ డిమాండ్‌లతో పాటు అడ్డు అదుపు లేకుండా పెరుగుతున్న ధరలు తగ్గించాలని, ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టం చేయాలనే సామాన్య ప్రజల సమస్యలను తమ సమస్యలుగా కార్మిక వర్గం కదిలింది.

దేశంలోని అన్ని రంగాలకు చెందిన సంఘటిత, అసంఘటిత, ప్రభుత్వ, ప్రైవేట్‌రంగ కార్మికులు, ఉద్యోగులు 18 కోట్లమంది సమ్మెలో పాల్గొన్నారు.

సమ్మెలు, బంద్‌లు చేయరాదంటూ పాలకులు హెచ్చరికలు చేసినా ఆంధ్రప్రదేశ్ కార్మిక వర్గం వీరోచితంగా సమ్మెలో పాల్గొన్నది. వారి సమరశీలతకు జేజేలు.

మన రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు సమ్మెకు మద్దతు తెలిపాయి. సంఘీభావ కార్యక్రమాలు చేపట్టాయి. దేశంలో అమలు అవుతున్న సరళీకరణ విధానాల ప్రభావం అన్ని రంగాలతోపాటు మధ్య తరగతి ఉద్యోగుల హక్కులపైనా తీవ్ర దాడి జరుగుతోంది. అందులో భాగమే పాత పెన్షన్ రద్దు, కాంట్రిబ్యూటరీ పెన్షన్ అమలు, రెగ్యులర్ పోస్టుల్లో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ నియామకాలు, వైద్య, విద్యారంగాలలో కార్పొరేటీకరణ.

బడ్జెట్ కోతలు, పాఠశాలల మూత, హాస్టల్స్ మూత అన్ని శాఖల్లో ఖాళీలు ఉన్న పోస్టుల భర్తీ చేయుటలేదు. ఉన్న ఉద్యోగులపైనే భారం పడుతోంది. కార్మిక సంఘాల స్ఫూర్తితో సమస్యల సాధనకి ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ఐక్యంగా కదలడం ద్వారా మాత్రమే సరళీకరణ ఆర్థిక విధానాలను ఎదుర్కోగలం అనేది అందరం గమనించాల్సిన అంశం.

కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జీతాల పెంపు, సిపిఎస్ రద్దు, పిఆర్‌సి అరియర్స్, డిఎ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. ఎయిడెడ్, గురుకులాలు, మోడల్ స్కూల్ టీచర్లకు హెల్త్‌కార్డులు, పిఆర్‌సి అమలు జరపాల్సి ఉంది.

ఈ తక్షణ సమస్యలపై సెప్టెంబర్ 27వ తేదీన జెఏసి ధర్నాలకు పిలుపునిచ్చింది. ఈ ధర్నాల్లో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సంఘాల సభ్యులు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం.



# జాతీయం అంతర్జాతీయం



## డ్రాపౌట్ సంక్షోభంలో భారత్ స్కూళ్ళు

డ్రాపౌట్ సమస్యతో భారత స్కూళ్ళు పెద్ద సంక్షోభాన్ని ఎదుర్కొం టున్నాయని సింగపూర్ ఉపప్రధాని షణ్ముగరత్నం అన్నారు. ఢిల్లీలో "నీతి అయోగ్" ఏర్పాటు చేసిన "పరివర్తన చెందుతున్న భారత్" సదస్సులో ఉపప్రధాని ప్రారంభోపన్యాసం చేస్తూ "అత్యున్నత ప్రతిభ గల ఉన్నతశ్రేణి విద్యావంతులకు, అట్టడుగున కనీస సామర్థ్యాలు లేని అశేష జనావళికి పెద్ద అంతరం ఏర్పడి వుందన్నారు. భారత దేశంలో 43%మంది పిల్లలు ప్రాథమికోన్నత విద్య పూర్తికాకుండానే డ్రాపౌట్ అవుతున్నారు. 7లక్షల ప్రాథమిక ఉపాధ్యాయుల కొరత వుంది. 53% స్కూళ్ళలో మాత్రమే బాలికల టాయిలెట్లు వున్నాయి. 74% స్కూళ్ళలో మాత్రమే త్రాగునీటి సౌకర్యం వుంది. ఈవైపున చూస్తే తూర్పు ఆసియా దేశాలకు, భారత్‌కు మధ్య ఎంతో అంతరం కనిపిస్తోంది. ఓవైపు ఐఐటి, ఐఐఎం చదువులతో ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలను ఏలే మేధావులు ఇక్కడ తయారవుతున్నారు. అదే సందర్భంలో క్రిందవున్న స్థితి అలాలేదు. ఆందోళనకరంగా వుంది" అన్నారు.

"ఉన్నత విద్యారంగం కూడా లెక్కలేనంతమంది పట్టభద్రులను తయారుచేస్తోంది. కానీ వారిలో పాఠ్యాంశ జ్ఞానం తప్ప వాస్తవ పరిస్థితులకు అవసరమైన నైపుణ్యాలు ఉండడం లేదు. విద్యా వ్యవస్థను పునర్నించాల్సిన అవసరం వుంది. మానవ నైపుణ్యాల అభివృద్ధి జీవితంలో మొదటి 12 యేళ్ళకు లేదా 18 యేళ్ళకు పరిమితమైనదిగా కాకుండా జీవితాంతం అభివృద్ధి చేసుకొనేందుకు, నిరంతరం నేర్చుకొనేందుకు అవకాశాలు కల్పించాలని, వ్యవస్థలు రూపొందించాలని" తెలిపారు.

## ఉనామార్చ్ - భవిష్యత్ పోరాట సంకేతం

గుజరాత్‌లోని ఉనా గ్రామంలో 2016 జులై 11న గోవు చర్మాల్ని వలుస్తున్న నలుగురు దళితులపై గోరక్షక మూక పట్టపగలు కిరాతకంగా కొట్టిన సంఘటనతో దేశవ్యాప్తంగా అనేక నిరసనలు వెల్లువెత్తాయి. ఈ నిరసనలు ఒక పోరాట రూపం తీసుకొంది. అది ఆగస్టు 5న అహమ్మదాబాదు నుండి ఉనా వరకు చారిత్రక దళిత అస్మితాయాత్రగా రూపుదిద్దుకొంది. 400 కి.మీ. ఈ యాత్ర అనేక గ్రామాల గుండా సాగింది. ప్రతి గ్రామంలో అట్టడుగు వర్గాలు యాత్రకు గొప్పగా స్వాగతం పలికాయి. సభలు, సమావేశాలు ప్రతి గ్రామానా జరిగాయి. ప్రతి సభలో జంతు చర్మాలు ఒలవడం, మురికి కాల్వలు శుభ్రం చేయడం, మానవ మల తొలగింపువంటి సాంప్ర దాయక కుల "మురికి ఉద్యోగాలు" చేసేది లేదని ప్రమాణాలు చేశారు. ప్రతి కుటుంబానికి భూమి ఇవ్వాలని, ప్రత్యామ్నాయ ఉద్యోగ కల్పన చేయాలని డిమాండ్ చేశారు.

ఈ యాత్రలో ఆంధ్రప్రదేశ్ నుండి దళిత సంఘాలు, హైదరాబాద్ సెంట్రల్ యూని వర్శిటీ నుండి కార్యకర్తలు, తమిళనాడు నుండి అస్పృశ్యతా నివారణ వేదిక, అభ్యు దయ రచయితల సంఘం, కిసాన్ సభ, ఐద్వా, ఎస్ఎఫ్ఐ లాంటి సంఘాలు పాల్గొన్నా యి. రోహిత్ వేముల తల్లి రాధిక, కన్హయ్ కుమార్, ఎస్ఎఫ్ఐ విక్రమ్ తదితరులు ఆగస్టు 15న ఉనాలో జరిగిన ముగింపు సభలో పాల్గొన్నారు. కేంద్రం లో మోడీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి గోరక్షణ పేరుతో దళితుల్ని, ముస్లింలను పాశవికంగా కొట్టడం, గోమలాన్ని తినిపించడం, నగ్నంగా ఊరేగించడం జరుగుతున్న నేపథ్యంలో ఈ యాత్ర జరిగింది. కుల వివక్షతకు వ్యతిరేకంగా భవిష్యత్‌లో మహోద్యమంగా ఇది రూపుదిద్దు కోనుందా? చూడాలి!

## సార్వత్రిక సమ్మె విజయవంతం

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నయా ఉదారవాద విధానాలపై భారత కార్మిక వర్గం పిడికిలి బిగించింది. పది కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు సెప్టెంబర్ 2న జరిగిన దేశవ్యాప్త సమ్మెలో 18 కోట్లమందికిపైగా పాల్గొన్నారు. గత సంవత్సరం ఇదే రోజు జరిగిన సమ్మెలో 15 కోట్లమంది పాల్గొన్నారు. కేరళ, త్రిపుర, బెంగాల్, జార్ఖండ్ తదితర రాష్ట్రాలు సమ్మె అణచివేత చర్యలు తీసుకొన్నా కార్మిక వర్గం తిప్పికొట్టింది. బ్యాంకింగ్, రవాణా, బొగ్గు, స్టీల్ విద్యుత్, టెలికం, ఆదాయపన్ను, రోడ్డు రవాణా, భీమా రంగాల ఉద్యోగులు పెద్ద సంఖ్యలో సమ్మెలో పాల్గొన్నారు. ప్రజల ప్రయోజ నాలు తాకట్టు పెట్టి కార్పొరేట్ లూటీని ప్రోత్సహిస్తున్న ప్రభుత్వానికి ఇది ఒక ఘాటైన హెచ్చరిక. దేశవ్యాప్తంగా పట్టణాల్లోనే కాదు గ్రామాల్లో సైతం సమ్మె ర్యాలీలు జరగడం విశేషం.

## అర్జెంటైనాలో టీచర్ల సమ్మె

కొద్దికాలం క్రితం అర్జెంటైనా జాతీయ ఎన్నికల్లో ఆనాటి ప్రగతిశీల ప్రభుత్వాన్ని ఓడించి కార్పొరేట్ అనుకూల వ్యక్తి మాక్రి అధ్యక్షుడైన ప్పటినుండి సామాజిక రంగంలోను, విద్యారంగంలోను ప్రభుత్వ ఖర్చు తగ్గించే సంస్కరణలు మొదలు పెట్టాడు. ఉపాధ్యాయ సంఘాలు దీన్ని వ్యతిరేకిస్తూ ఆగస్టు 24నుండి సెప్టెంబర్ 21వరకు సమ్మెతో పాటు అనేక పోరాట పథకాలను అమలు చేయనున్నాయి. గతంలో ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ కార్యక్రమాలు కొన సాగించాలని, విద్యకు బడ్జెట్ కేటాయింపు తగ్గించరాదని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## ఆస్ట్రేలియాలో ప్రభుత్వ స్కూళ్ళ నిధుల కోత

ఆస్ట్రేలియా ఉత్తర ప్రాంత ప్రభుత్వ స్కూళ్ళ విద్యార్థులపై పెట్టే ఖర్చు 6.7% తగ్గించడంలో స్కూళ్ళు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నాయి. దాదాపుగా 330 టీచరు పోస్టులు రద్దయినాయి. దీంతో టీచర్, విద్యార్థి నిష్పత్తి బాగా పెరిగి నాణ్యతపై ప్రభావం చూపుతోంది. మారుమూల ప్రాంతాల విద్యార్థులపై పెట్టే ఖర్చు 13% తగ్గించడంతో ఆ ప్రాంత మూలవాసుల అభివృద్ధికి పెద్ద ఆటంకం ఏర్పడుతోంది.

# కార్పొరేట్ నీడలో జాతీయ విద్యా విధానం-2016

కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం-2016 ముసాయిదాను చర్చకు పెట్టిన విషయం తెలిసిందే. సరళీకరణ విధానాల నేపథ్యంలో 1986లో ప్రకటించిన జాతీయ విద్యా విధానం ఇప్పటివరకు అమలులో ఉంది. 30 సం॥ల తర్వాత ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం నూతన ముసాయిదాను చర్చకు పెట్టింది. ఈ ముసాయిదా **mhrd.gov.in/nep-new** వెబ్‌సైట్‌లో చూడవచ్చు.

2014లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన ఎన్‌డిఏ ప్రభుత్వం 2015 నూతన విద్యా విధానం పేరుతో 33 అంశాలపై ప్రశ్నావళి రూపొందించి దేశవ్యాప్తంగా అన్ని స్థాయిల్లో చర్చ జరిపింది. 2015 అక్టోబర్‌లో టిఎస్ఆర్ సుబ్రహ్మణ్యం నేతృత్వంలో ఐదుగురు సభ్యుల కమిటీ నియమించింది. ఆ కమిటీ 2016 ఏప్రిల్ 30న తన నివేదిక ప్రభుత్వానికిచ్చింది. కేంద్ర ప్రభుత్వం ఆ నివేదికను బహిర్గతం చేయకుండా జాతీయ విద్యా విధానం - 2016 ముసాయిదా పేరుతో ఒక పత్రాన్ని విడుదలచేసి ప్రజల అభిప్రాయం కోరింది. ఈ నెల 30తో గడువు ముగుస్తోంది.



**పి. బాబురెడ్డి**
**యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి**

జాతీయ విద్యా విధానాన్ని నిర్ణయించే ముసాయిదాపై ఉపాధ్యాయులు, మేధావులు, అధ్యాపకులు విద్యారంగ శ్రేయోభిలాషులు విస్తృతంగా చర్చించాలి. ప్రజల్లోకి తీసుకెళ్ళాలి. కేంద్ర ప్రభుత్వానికి తమ అభిప్రాయాలు తెలపాలి.

కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 43 పేజీల ముసాయిదా విద్యా విధానంలో కొన్ని ప్రధానమైన అంశాలను పరిశీలిద్దాం...

1. **ప్రీ ప్రైమరీ విద్య :** ప్రభుత్వ ముసాయిదాలో ప్రతిపాదించినట్లు అంగన్‌వాడీల ద్వారా ప్రీ ప్రైమరీ విద్య అందించడం సాధ్యం కాదు. ప్రీ ప్రైమరీ విద్య బాధ్యత అంగన్ వాడీలదా? పాఠశాలదా? అనేది స్పష్టంగా లేదు.
   ప్రీప్రైమరీ విద్య పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయుని పర్యవేక్షణలో నడిచే 'ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ (ఇసిసిఇ)' కేంద్రాలే సరైనవి.
2. **ప్రాథమిక విద్యలో** తక్కువమంది విద్యార్థులున్న ప్రాథమిక పాఠశాలలు మూసివేయాలి లేదా విలీనం చేయాలి అనే ప్రతిపాదనలు ఇప్పటికే మన రాష్ట్రంలో అమలులో ఉన్నాయి. పాఠశాలల పని విధానం, పర్యవేక్షణ, మీడియం, మౌలిక వసతులు, ఉపాధ్యాయుల వంటి సమస్యలు పరిష్కరించకుండా, పాఠశాల విద్య మధ్యలో మానేసేవారికి ఓపెన్ స్కూలు, నాన్ ఫార్మల్ స్కూల్సు ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ప్రభుత్వ పాఠశాలల మూసివేతకు మార్గాలే.
3. **డిటెన్షన్ :** ముసాయిదా పత్రంలో 5వ తరగతి వరకే నాన్ డిటెన్షన్ విధానం పరిమితం చేయాలని, 6వ తరగతి నుండి డిటెన్షన్ పాలసీ అమలు చేయాలని ప్రతిపాదించింది. అందుకు విద్యాహక్కు చట్టాన్ని సవరించాలని కూడ ప్రతిపాదించబడింది. డిటెన్షన్ వల్ల ఫెయిలయ్యే విద్యార్థులు ఎక్కువమంది ప్రభుత్వ పాఠశాలల్లోని బడుగు, బలహీన వర్గాలవారే ఉంటారు. ఇది పేద వర్గాలను పాఠశాల విద్యకు దూరం చేయడమే.
4. **విద్యార్థుల మధ్య అంతరాలు :** ఉన్నత చదువుల్లో సైన్స్, మ్యాథ్స్, ఇంగ్లీషు కోర్సులకు వెళ్ళదల్చుకున్నవారికి 'ఎ' లెవల్ పరీక్ష, మిగిలిన సబ్జెక్టులు చదవాలనుకొనే వారికి 'బి' లెవల్ పరీక్ష వ్రాయాలనే ప్రతిపాదన విద్యార్థులను రెండు కేటగిరీలుగా విభజించటం జరుగుతోంది. ఒకేషనల్ కోర్సులకు వెళ్ళేవారు బి లెవల్ పరీక్షకు ఆప్షన్ ఇవ్వాలని ప్రతిపాదించారు. అంటే 10వ తరగతి లోపే ఉన్నతమైన చదువులు చదివేవారిగా కొందరిని, సాధారణమైన వృత్తులకు వెళ్ళేవారిగా కొందరిని విభజించడం తీవ్ర అంతరాలను పెంచుతుంది.
5. **టీచర్లకు పరీక్షలు :** ఉపాధ్యాయుల సామర్థ్యాలను అభివృద్ధి కొరకు ఉపాధ్యాయ శిక్షణా సంస్థల నాణ్యత పెంచడం, నాణ్యతగల శిక్షణ ఇవ్వడం కోసం తగు చర్యలు చేపడతారు. ఉపాధ్యాయ నియామక కమీషన్‌లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదనల్లో ఉన్నాయి.
   ఉపాధ్యాయుల బోధనా నైపుణ్యాన్ని విషయ పరిజ్ఞానాన్ని ఐదేళ్ళకు ఒకసారి పరీక్షల ద్వార సమీక్షిస్తారు. అందులో ఉత్తీర్ణులైన వారే ఇంక్రిమెంట్లు, ప్రమోషన్‌లకు అర్హులవుతారు. కనీసం 5 సం॥ల బోధనానుభవం ఉన్న ఉపాధ్యాయులనుండే హెడ్మాష్టర్‌ని నియమిస్తారు. బయోమెట్రిక్ యంత్రాల ద్వారా గైరుహాజరుని అదుపు చేయాలని, ఉపాధ్యాయులపై క్రమశిక్షణా చర్యలు తీసుకొనే అధికారం ఎస్ఎంసిలకు అప్పగించాలని ప్రతిపాదనల్లో తెలిపారు.
   ఇప్పటికే మన రాష్ట్రంలో ఈ ప్రతిపాదనలు అమలుకు సిద్ధం అవుతున్నాయి. వీటి పర్యవసానాలు ఎలా ఉంటాయో తెలిసిందే.
6. **భాషా విధానం :** ప్రాథమిక పాఠశాల స్థాయి వరకు ఆయా రాష్ట్రాలు కోరుకుంటే మాతృభాష, ప్రాంతీయ భాషల్లో బోధించవచ్చు అని ప్రతిపాదించారు. 6వ తరగతి నుండి రాష్ట్రాలు తమకిష్టమైన భాషను బోధించవచ్చు అని ప్రతిపాదించడంతో మాతృభాష ఆప్షన్ అయ్యింది తప్ప తప్పనిసరికాదు. ఇక ప్రైవేట్ స్కూల్సులో తెలుగు భాష బోధన కూడ లేకపోయే ప్రమాదం ఉంది.
7. **మధ్యాహ్న భోజనం సామాజిక సంస్థలకు :** విద్యార్థి ఎదుగుదలకు అవసరమైన పౌష్టికాహారాన్ని అందించే మధ్యాహ్న భోజన పథకాన్ని కేంద్రీకృత వంటశాలలు నిర్వహించ గలిగే ప్రముఖ సామాజిక సంస్థలకు అప్పజెప్పబోతున్నారు.

**ముసాయిదా సమగ్రంగా పరిశీలిస్తే విద్యాభివృద్ధికి అవసరమైన బడ్జెట్ గురించి ఎక్కడా ప్రస్తావన లేదు. సామాజిక న్యాయం అమలయ్యేలా రిజర్వేషన్‌ల గురించి ఎక్కడా పొందుపరచలేదు. ఉన్నత విద్యలో క్రొత్త కళాశాలలు పెట్టేది లేదని ప్రకటించడం, ఫీజులు పెంచడం, స్కాలర్‌షిప్‌లు తగ్గించడం చూస్తే పేద విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేయడంతోపాటు, ఉన్నత విద్య వ్యాపారమయం చేయడమే.**

కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన జాతీయ విద్యా విధానం-2016 ముసాయిదా విద్య కేంద్రీకరణ, కార్పొరేటీకరణ, కాషాయీకరణకు అనుగుణంగా ఉందనేది స్పష్టమవుతోంది. ప్రభుత్వ విధానాల ధోరణి అందులో ప్రస్ఫుటమవుతోంది.

**ముసాయిదాపై అందరు తమ అభిప్రాయాలు సెప్టెంబర్ 30లోగా ఎంహెచ్ఆర్‌డి మెయిల్ nep.edu@gov.in కు పంపాలి.**

# కబుర్లు



ఎంవిఎస్ శర్మ
శాసనమండలి సభ్యులు

శ్రీరామ పట్టాభిషేకం జరుగుతోంది. ప్రజలంతా మహదానందంగా ఉన్నారు. హనుమంతుడూ అండ్ కో ఒకటే కుప్పిగెంతులు. వసిష్ఠుల వారు వేదమంత్రాలు పద్ధతి ప్రకారం చదువుతున్నారు. ఇంతలో లక్ష్మణుడికి పెద్ద ఆవులింత వచ్చింది. బలవంతాన ఆపుకున్నాడు. ఎవరైనా చూస్తే బాగుండదు కదా. ఎందుకనో అప్పుడు లక్ష్మణుడికి నవ్వొచ్చింది.దానినీ ఆపుకున్నాడు. ఎవరైనా చూస్తే బాగుండదు కదా. కాని అందరూ చూసేశారు. రాముడితో సహా.

"పధ్నాలుగేళ్లూ నేను నిద్రపోయాను. ఆయన అడవుల్లో మేలుకుని కాపలా కాశాడు. నిద్ర పోయింది మా ఆవిడైతే నాకెందుకొస్తున్నాయి ఆవులింతలు? అని నవ్వుకుంటున్నాడేమో"– ఇది ఊర్మిళ సందేహం.

"అడగకూడని వరాలడిగినందుకు నాకు తగిన శాస్తి జరిగిందని నవ్వుకుంటున్నాడా?" ఇది కైకేయి సందేహం.

"గీత గీసి దాటొద్దని చెప్పినా మరిది మాట వినకుండా గీత దాటి రావణుడి చెర అనుభవించాల్సి వచ్చింది నేను. వదినకు తగిన శాస్తి జరిగిందిలే అని నవ్వుకుంటున్నాడా?" – ఇది సీతమ్మ వారి సందేహం.

ఇలా అందరికీ సందేహం లక్ష్మణుడు ఎందుకు నవ్వేడు? అని. ఇదిగో! మళ్లీ ఈ రోజు మా హెచ్ఎం గారు అదే పనిచేసేడు. ఎందుకని?

సంఘం ఆఫీసులో అందరమూ చేరేం. టీ లు వచ్చేయి. కబుర్లు సాగేయి. రోజూ జరిగే తతంగం ఇది. స్కూలు వాచ్‌మెన్ సుబ్బయ్య వచ్చేడు. సంఘం కార్యదర్శి సుబ్బారావు చెవిలో ఏదో చెప్పేడు. దండం పెట్టి వెళ్లిపోయేడు. సుబ్బారావు ముఖం సీరియస్ అయింది. గబుక్కున లేచేడు. "పదండి! హెచ్ఎం గారి ఇంటికి మనం వెళ్తున్నాం" అన్నాడు.

దారిలో సంగతేమిటో కనుక్కోవచ్చులే అనుకుని వెంట బయల్దేరేను నేను, నాతో పాటు తక్కిన వాళ్లూ. ఆఫీసుకి రెండు సందుల అవతలే హెచ్ఎం గారి ఇల్లు. ఇంటి దగ్గర అప్పటికే జనం పోగయేరు. ఊర్లోని పెద్దలూ ఉన్నారు. స్కూలు పిల్లలూ, వాళ్ల పేరెంట్సూ ఉన్నారు. ఇందర్నీ చూడగానే గుండె గుభేలుమంది. హెచ్ఎం గారిక మనకి లేరేమో అన్న ఆలోచన బాధ కలిగిస్తోంది. ఎంతైనా ఇరవై ఏళ్ల ఆయనతో కలిసి పనిచేసిన అనుబంధం నాది. తీరా వరండాలో చూస్తే హెచ్ఎం గారు వాలుకుర్చీలో సుఖంగా వాలి నవ్వుకుంటున్నాడు. సుబ్బారావు, నేను హెచ్ఎం గారిని పలకరించేం. " ఏం సార్! ఏంటి సంగతి?" అన్నాడు సుబ్బారావు. సమాధానంగా హెచ్ఎం గారు మళ్లీ నవ్వేరు. పరిశీలించి చూస్తే అది మామూలు నవ్వులాగా అనిపించలేదు నాకు. హెచ్ఎం గారిలో ఏదో తేడా కనిపిస్తోంది. ఎందుకలా నవ్వుతున్నారో తెలియడం లేదు. ఎవరు పలకరించినా అదే తంతు.

మెల్లిగా హెచ్ఎం గారి సతీమణి దగ్గరికెళ్లేను. ఆవిడ అప్పటికే రాగాలు పెడుతోంది; మధ్య మధ్యలో ముక్కు చీదేస్తోంది. "ఈ వయస్సులో నాకేమిటీ ప్రారబ్ధం? ఆయనకెందుకు రావాలీ పాడుబుద్ధి! హవ్వ! మనవల్నెత్తు కోవాల్సిన వయస్సులో ఈ అర్ధరాత్రి తిరుగుళ్లేవిటి చెప్పండి! ఉండబట్టకపోతే రాత్రి గట్టిగా అడిగేశాను మరి. "అబ్బే! అలాంటిదేమీ లేదే, ఇక వెళ్లను లే'' అని బతిమాలుకుంటారేమో! కాస్త అలక నటించి ఆనక సర్దుకుపోదామని అనుకుంటే జంకూగొంకూ లేదా మనిషికి చూడండి! మళ్లీమళ్లీ వెళ్తారట. పైగా " ఆన్‌లైన్" అట. అంటే ఏవిటండీ! ఏకంగా ఇంటికే తెచ్చేస్తారా? అనడిగేశా. "అదే కదా ఇంట్లోనే తెచ్చిపెట్టుకుంటే బైటికి అర్ధరాత్రి తిరగక్కర్లేదు. నీక్కూడా ఊసుపోతుంది; తోడుంటుంది" అంటున్నారండీ! ఇంతకు బరి తెగిస్తారా! మీరే చెప్పండి! " అంటోందామె.

నాకేమీ పాలుపోలేదు. ఆపక్కనే స్కూలు మేనేజిమెంట్ కమిటీ చైర్మన్ పుల్లయ్య ఉన్నాడు. అతగాడో పేద, వెనుకబడ్డ రైతు; పలుకుబడి మాత్రం ఉంది. "నిన్న పిల్లల స్కాలర్‌షిప్‌ల గురించి కాస్త గట్టిగానే మా ఇద్దరి మధ్యా జరిగిందండీ! నాలుగేళ్లుగా అప్లికేషన్లు పెడుతూనే ఉన్నాం. ప్రతీసారీ సర్టిఫికెట్లకి వందలు, వందలు ఖర్చు అవుతున్నాయే తప్ప స్కాలర్‌షిప్‌లు రావడం లేదు. ఆన్‌లైన్‌లో పంపేశానని చెప్తే సరిపోతుందా? అని కడిగేశానండీ! ఇంటికెళ్లాక మరీ అంత కటువుగా మాట్లాడి వుండకూడదనిపించి ఈరోజు వచ్చా. పాపం! ఇలాగైపోయి కనపడ్డాడు." అంటూ ఒకింత పశ్చాత్తాపంతో చెప్పాడు పుల్లయ్య. హెచ్ఎం గారి భార్య మరీ రచ్చ చేస్తున్నారేమో కాస్త తగ్గమని చెప్తే బాగుంటుందనిపించింది. ఆ పని చేయడానికి మా సోషల్ మేడమ్ లక్ష్మీదేవి సరైన వ్యక్తి. ఆవిడా అక్కడే ఉంది. మెల్లగా ఆమె దగ్గరకి వెళ్లేను. " మూడు నెలలుగా మొక్కలు తేవడం; నాటడం; ఫొటోలు తీసి హెచ్ఎం గారికి ఇవ్వడం. ఓ పక్క ఆ మొక్కల్ని ఏ పశువులు తొక్కేస్తాయోనన్న బెంగ; ఇంకో పక్క నేను పెంచుతున్న మొక్కలకి ఇంకెవరన్నా ఫొటోలు తీసేసి నాకంటే ముందు ఆన్‌లైన్లో పెట్టేస్తారేమోనన్న బెంగ. ఈయనేమో ఏమీ చెప్పరు. ఏదో ఓ వంద మొక్కలు పెంచేసి తొందరగా ట్రాన్స్‌ఫర్ అయిపోతే బాగుంటుందని, పనిలో పని ఇంక్రిమెంటు కూడా వస్తుందని అనుకుంటే మధ్యలో హెచ్ఎం గారేవిటీ? ఇలా అయిపోయారు? రోజూ నా మొక్కల గురించి సాధిస్తున్నందుకేనేమిటి చెప్మా? కొంపదీసి?" అంటోంది లక్ష్మీదేవి గారు.


"కాదమ్మగోరూ మాం భోజనాలెట్టే లెక్కల్ని రోజూ అదేటమ్మా అదీ! ఆ! ఆఆన్‌లైన్. అదిగో ఆ ఆన్‌లైన్లో ఎట్టాలట. ఈయనగోరు అది సెయ్యప్పోతే మాకు బిల్లులు రావు. మరందుకని నిన్న పెద్ద పంతులు గోరిని గట్టిగా జాడించీసినాను. ఈయనగోరు మరీ సున్నితంలాగుంది."

అంటూ మధ్యాహ్న భోజనం అప్పాయమ్మ తన అంచనా చెప్తోంది. ఈ లోపు ఎంఇఓ గారొచ్చేరు. "నిన్ననే స్వచ్ఛ విద్యాలయం రిపోర్టు, టెన్త్ క్లాసు పిల్లల రిపోర్టు ఇంకా రాలేదేవిటని కాస్త గట్టిగానే అడిగేనండీ మరి." అంటూ అర్ధోక్తిలో ఆగేరు. డిఇఓ ఆఫీసు సూపర్నెంటుగారొచ్చేరు. "అడ్మిషన్లయిపోయేయి గనుక చైల్డ్ ఇన్‌ఫర్మేషన్ డేటా – అదేనండీ ఆ 46 కాలమ్స్‌నీ ప్రతి స్టూడెంట్ అడ్మిషన్‌కీ సంబంధించి నింపాలి – అదే మరి. ఆ డేటా ఎందుకు పంపలేదని మెమో పంపించానండీ. పాపం! అందుకేనేమో" అన్నాడాయన.

"సమగ్ర మూల్యాంకనం అనగానేమి? ఫార్మేటివ్ ఏమి? సమ్మేటివ్ ఏమి? ఇంటర్నల్ ఏమి? వీటన్నింటినీ ఆన్‌లైన్‌లో పెట్టుట ఎటుల? ఎవరు ఆ పని చేయవలెను, ఒక వేళ నాకు తెలియకున్నచో ఆ బాధ్యత హెచ్ఎంగా మీదే గదా? అయిననూ మాబోటి భాషా పండితులకు ఈ వయస్సులో ఏమిటీ తిప్పలు? మా మనువడు ఆ కంప్యూటర్‌తో తెగ ఆడుకుంటూ ఫేస్‌బుక్కు, యూట్యూబూ అంటూ కాలక్షేపం చేయును గాని, ఆ దిక్కుమాలిన మాయా తంత్రం చూచినంతనే నాకు కించిత్తు భయం. ఏమీట నొక్కిన ఏమగునోయని! నా బాధను నిన్ననే ప్రధానోపాధ్యాయుని వద్ద వెళ్ల బోసుకొంటిని మరి! అంత మాత్రమునకే ఇట్లాయెనా ఆ పెద్ద మనిషి! ఏమైననూ ఆ మహా యిల్లాలు మాంగల్య బలం గొప్పది" అంటున్నాడు శేషావతారం గారు.

ఇలా ఎవరికి వారు హెచ్ఎం గారి వెర్రి నవ్వు వెనుక కారణం ఊహించుకుంటూ గందర గోళంలో ఉంటే ఆయన మనవడు వొచ్చేడు. "బాబూ! మీ తాతయ్య ఎందుకలా ఉన్నాడు?" అనడిగా. "ఓస్! అదా! నిన్న నేనో సలహా ఇచ్చా. ఆ దెబ్బకే అలా అయిపోయాడు తాత" అన్నాడా పిడుగు. "ఏం సలహారా బాబూ!" అంటే చెప్పాడు. అసలు చదువంతా ఆన్‌లైన్‌లోనే చెప్పేస్తే అప్పుడంతా ఆన్‌లైన్‌లోనే రికార్డయిపోతుంది గదా! అప్పుడెంచక్కా స్కూళ్లన్నీ మూసెయ్యొచ్చు; మేం ఎంచక్కా ఆడుకుంటూ వుండొచ్చు" అని తుర్రుమన్నాడా గడుగ్గాయి.

# ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు





కెఎస్ లక్ష్మణరావు

**శాసనమండలి మాజీ సభ్యులు**


ఆంధ్రులు నాలుగు దశాబ్దాల క్రితం "విశాఖ ఉక్కు – ఆంధ్రుల హక్కు" అంటూ ఉద్యమించి విశాఖ ఉక్కు కర్మాగారాన్ని సాధించు కున్నారు. "ప్రత్యేక హోదా – ఆంధ్రుల హక్కు" అంటూ ప్రతి ఆంధ్రుడు ఉద్యమించ వలసిన సమయం ఆసన్నమైంది. కేంద్ర మంత్రులు ప్రకటనలు చూస్తుటే ప్రత్యేక హోదా ఇవ్వకుండా ప్యాకేజీతో సరిపెట్టే పరిస్థితి కనబడుతుంది. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి, మంత్రులు ప్రత్యేక ప్యాకేజీకి తలలూపి సరిపెట్టే పరిస్థితి కనబడుతుంది. ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధికి సంబంధించినంతవరకు ప్రత్యేక హోదా సంజీవని, దానిని కేంద్రంపై ఒత్తిడితెచ్చి సాధించుకోవలసి ఉన్నది. కేంద్ర మంత్రులు, కొంతమంది నాయకులు చేస్తున్న వాదనలలో నిజా, నిజాలు తెలుసుకోవలసి ఉన్నది.

### ప్రత్యేక హోదా – ప్రత్యేక తరగతి హోదా

భారత రాజ్యాంగం ప్రత్యేక హోదా 370వ నిబంధన ప్రకారం జమ్మూ–కాశ్మీర్ రాష్ట్రానికి ఇచ్చినది. ఒక రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలంటే రాజ్యాంగ సవరణ అవసరం. కాని ఆంధ్రప్రదేశ్‌కు మనం కోరుతున్నది ప్రత్యేక తరగతి హోదా (స్పెషల్ కేటగిరీ స్టేటస్) ఇది ఇవ్వటానికి రాజ్యాంగ సవరణ అవసరం లేదు. 1969లో గాడ్గిల్– ముఖర్జీ ఫార్ములా ద్వారా ప్రత్యేక తరగతి హోదా ఇవ్వటం ప్రారంభ మైనది. ప్రత్యేక తరగతి హోదా ఇవ్వాలంటే చట్టం కూడా అవసరం లేదు. ప్రణాళికా సంఘం సిఫార్సు చేసి, జాతీయ అభివృద్ధి మండలి ఆమోదిస్తే సరిపోతుంది. గతంలో 11 రాష్ట్రాలు – అస్సాం, నాగా లాండ్, జమ్మూ–కాశ్మీర్, అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్, మేఘాలయ, మిజోరాం, ఉత్తరఖండ్, త్రిపుర, హిమాచల్‌ప్రదేశ్, సిక్కిం ప్రత్యేక తరగతి హోదా పొందాయి. ఈ రాష్ట్రాలకు ప్రత్యేక తరగతి హోదా ఇవ్వటానికి రాజ్యాంగ సవరణగాని, ప్రత్యేక చట్టంగాని చేయలేదు.




### ప్రత్యేక వర్గ హోదా – ప్రయోజనాలు

ఒక రాష్ట్రానికి ప్రత్యేక వర్గ హోదా లభిస్తే అనేక ప్రయోజనాలు సమకూరతాయి అవి...

- కేంద్రం అందించే ఆర్థిక సహాయం మొత్తంలో 90% గ్రాంట్‌గాను, 10% రుణంగాను అందుతుంది. ప్రత్యేకవర్గ హోదా లేని రాష్ట్రాలకు 30% గ్రాంట్‌గాను, 70% రుణంగాను అందుతుంది.
- కేంద్రం ఖర్చుచేసే మొత్తం ప్రణాళిక వ్యయంలో 30% ప్రత్యేక వర్గ హోదా రాష్ట్రాలకు, 70% ఇతర రాష్ట్రాలకు అందుతుంది.
- ఎక్సైజ్ డ్యూటీలు, ఇతర పన్నులలో రాయితీలు లభిస్తాయి. దీని వలన పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టి పరిశ్రమల స్థాపనకు ఆసక్తి చూపుతారు.
- ప్రత్యేకవర్గ హోదా రాష్ట్రాలు తమ రుణాలు చెల్లించే విషయంలో వాయిదాలు వేసుకోవచ్చు. రుణాలను రీ–షెడ్యూల్ చేసుకోవచ్చు.
- విదేశీ రుణ ఆధారిత ప్రాజెక్టుల నిధుల విషయంలో ఈ తరహా రాష్ట్రాలకు 90:10 నిష్పత్తిలో నిధులు లభిస్తే, మిగతా రాష్ట్రాలకు ఎంత ఇస్తే అంత తిరిగి చెల్లించే పద్ధతిలో నిధులు మంజూరు అవుతాయి.
- ప్రత్యేక ప్రణాళికా సహాయం ఆధారిత ప్రాజెక్టుల నిధుల విషయంలో 90% గ్రాంట్‌గాను, 10% రుణంగాను లభిస్తాయి. అదే ప్రత్యేక కేంద్ర సహాయమైతే 100% గ్రాంట్‌గా లభిస్తుంది.
- ఏక్సలరేటెడ్ ఇరిగేషన్ బెనిఫిట్ ప్రోగ్రాం క్రింద ప్రత్యేవర్గ హోదా రాష్ట్రాలకు 90% గ్రాంట్‌గా లభిస్తే, మిగతా రాష్ట్రాలకు ప్రాజెక్టు సమయంలో 25% నిధులు మాత్రమే లభిస్తాయి.
- ప్రత్యేకవర్గ హోదా పొందిన రాష్ట్రాలకు గిరిజన ప్రాంతాలు, కొంత ప్రాంతాలు, వెనకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు లభిస్తాయి.

### ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక వర్గ హోదా సంజీవినే

ఆంధ్రప్రదేశ్ ప్రస్తుతమున్న పరిస్థితులలో ప్రత్యేకవర్గ హోదా సంజీవినిలాగా పనిచేస్తుంది. 2014 జూన్ 2న విభజన నాటికి ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలు జనాభా నిష్పత్తి 58.32 : 41.68 కలిగి ఉన్నాయి. అదే సమయంలో ఏపి ఆదాయం 47% ఉంటే తెలంగాణా ఆదాయం 53% ఉన్నది. విభజన అనంతరం తలసరి ఆదాయం ఏపిలో రూ. 1,03,000 ఉంటే, తెలంగాణాలో రూ. 1,38,000 ఉండగా, కర్నాటకలో రూ. 1,40,000 ఉన్నది. విభజన నాటికి 16వేలకోట్ల లోటు బడ్జెట్‌తో రాష్ట్రం ఉన్నది. అదే తెలంగాణా రాష్ట్రానికి 3,555 కోట్ల మిగులు ఉన్నది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన శ్వేతపత్రం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సంక్షోభ స్థితిలో ఉన్నదని వివరించినది. రెవెన్యూ లోటు 4.8%, ఆర్థిక లోటు 7.18% ఉంటుందని తెలిపినది. నూతన రాష్ట్రంలో వేతనాలు, పింఛన్ల ఖర్చు దాని సొంత రెవెన్యూలో 73% మేర ఉంటుంది. ఉమ్మడి రాష్ట్రంతో పోలిస్తే ఇది 58% ఎక్కువ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థూల రాష్ట్రీయోత్పత్తి ఉమ్మడి రాష్ట్ర జిఎస్‌డిపిలో 55.7% మాత్రమే. 58% జనాభా కలిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఉమ్మడి రాష్ట్రంలోని "విలువ ఆధారిత పన్ను" (వ్యాట్‌లో) 46.6% మాత్రమే లభిస్తున్నది.

ఆంధ్రప్రదేశ్‌లో 13 జిల్లాలలో పారిశ్రామికాభివృద్ధి గత ఆరు దశాబ్దాలలో పరిమితంగానే జరిగినది. ఒక విశాఖపట్నం నగరాన్ని మినహాయిస్తే మిగిలిన ఏ ప్రాంతంలోను భారీ పరిశ్రమల స్థాపన జరగలేదు. గత ఆరు దశాబ్దాలుగా పారిశ్రామికాభివృద్ధి హైదరాబాద్ చుట్టూ కేంద్రీకృతమైనది. బిహెచ్ఇఎల్,

ఐడిపిఎల్, మిధాని, డిఆర్ డిఎల్, ఆల్విన్, హెచ్‌యంటి వంటి ఎన్నో పరిశ్రమలు హైదరాబాద్‌లో ఏర్పడ్డాయి. వేలాదిమందికి ఉపాధి కల్పన జరిగినది. అనేక జాతీయ పరిశోధనా సంస్థలు హైదరాబాద్‌లో అభివృద్ధి చెందాయి. పారిశ్రామి కీకరణ ద్వారానే అభివృద్ధి జరుగుతుందనే వాదనకు హైదరాబాద్ ఉదాహరణగా నిలిచినది. ఉమ్మడి రాష్ట్రంలో ఐటి రంగం అభివృద్ధి చెంది సుమారు 65వేల కోట్ల ఎగుమతులు జరగగా, ప్రస్తుతం ఏపి నుండి కేవలం 1,600 కోట్ల ఐటి రంగ ఎగుమతులు జరుగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామీకరణ జరగాలంటే ప్రత్యేక వర్గ హోదా అవసరం.

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో 366 ఇంజనీరింగ్ కళాశాలలు, 30 విశ్వ విద్యాలయాలు, 120 బి.ఫార్మసీ కళాశాలలు, 1174 డిగ్రీ కళాశాలలు, 320 ఎంసిఏ, ఎంబిఏ కళాశాలలు కొనసాగుతున్నాయి. వీటి నుండి ప్రతి సంవత్సరం సుమారు 4 లక్షలమంది విద్యార్థులు డిగ్రీలు పూర్తిచేసి బటయకు వస్తున్నారు. వీరికి ఉపాధి అవకాశాలు పెరగాలంటే రాష్ట్రంలో పెద్ద ఎత్తున పరిశ్రమలు, ఐటి రంగ పరిశ్రమలను స్థాపించాలి. ప్రత్యేకవర్గ హోదా ద్వారా లభించే రాయితీలతో పారిశ్రామికవేత్తలను ఆకర్షించవచ్చు.

## ప్రత్యేక వర్గ హోదా – భిన్నమైన వాదనలు – సమాధానాలు

**విభజన చట్టంలో లేదు :**

అనేమంది బిజెపి నాయకులు, మంత్రులు ప్రత్యేక హోదా గురించి విభజన చట్టంలో చేర్చలేదని వాదిస్తున్నారు. ఒక రాష్ట్రానికి ప్రత్యేక వర్గ హోదా ఇవ్వటానికి రాజ్యాంగ సవరణగాని, చట్టంలో చేర్చటం గాని అవసరం లేదు. గతంలో ఇచ్చిన 11 రాష్ట్రాలకు ప్రణాళికా సంఘం సిఫార్సులతో, జాతీయ అభివృద్ధి మండలి ఆమోదంతో జరిగినది. ఆంధ్రప్రదేశ్‌కు కూడా అదే విధంగా ఇవ్వవచ్చు.

**ప్రణాళికా సంఘం రద్దయిపోయినది :**

కొంతమంది ప్రణాళికా సంఘం రద్దయిపోయినది కాబట్టి ప్రత్యేక వర్గ హోదా ఇవ్వటం సాధ్యంకాదని వాదిస్తున్నారు. 1950ల ఏర్పడిన ప్రణాళికా సంఘం 2014 డిసెంబర్‌తో రద్దయినది. 2015 జనవరి 1 నుండి "నీతిఆయోగ్' ఏర్పడింది. గతంలో ప్రణాళికా సంఘం నిర్వహించిన బాధ్యతలను నీతిఆయోగ్ నిర్వహిస్తున్నది. అందువలన ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకవర్గ హోదాను నీతిఆయోగ్ ద్వారా సిఫార్సు చేయించి, జాతీయ అభివృద్ధి మండలి ఆమోదించవచ్చు.

**14వ ఆర్థిక సంఘం ఇవ్వద్దు అని చెప్పినది:**

భారత రాజ్యాంగం 280వ నిబంధన ప్రకారం 5 యేళ్ళకొకసారి ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేస్తారు. ఈ సంఘం కేంద్రం, రాష్ట్రాల మధ్య ఆర్థిక వనరుల పంపిణీకి మార్గదర్శక సూత్రాలను రూపొంది స్తుంది. 2013 జనవరి 2న 14వ ఆర్థిక సంఘం వైవి రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సంఘం 2015 ఫిబ్రవరి 24న నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించినది. ఈ సంఘం రాష్ట్రాలకిచ్చే పన్నుల వాటాను 32% నుండి 42%కి పెంచినది. ఈ వాటా అన్ని రాష్ట్రాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌కి కూడా పెరిగినది తప్పితే ప్రత్యేకంగా ఒరిగిందేమీ లేదు. ఆర్థిక సంఘానికి, ప్రత్యేక హోదాకు ఎటువంటి సంబంధం లేదు. ప్రత్యేక హోదా మంజూరుచేసే అంశం ఆర్థిక సంఘం పరిధి లోనిది కాదు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ఒక సెమినార్‌లో 14వ ఆర్థిక సంఘం సభ్యులు అభిజిత్‌సేన్ మాట్లాడుతూ 14వ ఆర్థిక సంఘం ప్రత్యేక హోదా గురించి ఎటువంటి ప్రస్తావనలు చేయలేదని చెప్పారు. కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ ఏ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వొద్దని ఆర్థిక సంఘం సిఫార్సు చేసినదని చెప్పటం ఆంధ్రులను వంచించటమే. గత రెండేళ్ళలో ఏపికి 70వేల కోట్లకుపైగా సహాయం అందించామని కేంద్ర ఆర్థిక శాఖ సహాయమంత్రి జయంత్‌సిన్హా చెప్పారు. దేశ జనాభాలో 4% ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు 14వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు ఇతర రాష్ట్రాలకు ఇచ్చినట్లే ఇచ్చారు తప్ప, అదనంగా ఇచ్చినదేమీ లేదు.

**ఇతర రాష్ట్రాలు అడుగుతున్నాయి :**

ప్రత్యేకవర్గ హోదాను ఆంధ్రప్రదేశ్‌తోపాటు బీహార్, ఒడిస్సా, గోవా, కర్నాటక వంటి రాష్ట్రాలు కూడా అడుగుతున్నాయి అని కొంత మంది కేంద్రమంత్రులు, నాయకులు వాదిస్తున్నారు. ఆ రాష్ట్రాలకు ఇస్తారా? లేదా? అనేది ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అనవసరం. ఆ రాష్ట్రాలకు కూడా ఇస్తే ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఎటువంటి అభ్యంతరం లేదు. కాని ఆంధ్రప్రదేశ్ ప్రస్తుత ఆర్థిక పరిస్థితులు, పారిశ్రామికీకరణ, ఉపాధి అవసరాల దృష్ట్యా ప్రత్యేకె వర్గ హోదా అవసరం. ఆ రాష్ట్రాలను ఒప్పించవలసిన బాధ్యత కేంద్రంపై ఉన్నది.

**ఆనాటి ప్రధాని హామీకి విలువ ఉన్నదా? :**

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా అంశం విభజన చట్టంలో లేదంటూ కేంద్ర ప్రభుత్వం తప్పించుకోవటానికి వీల్లేదని సముద్ర చట్టాల అంతర్జాతీయ న్యాయమూర్తి, రాజ్యాంగ నిపుణుడు, పద్మభూషణ్ డాక్టర్ పిసి రావు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లుపై చర్చ సందర్భంలో ఆనాటి ప్రధానమంత్రి ఆంధ్రప్రదేశ్‌కు ఐదేళ్ళపాటు ప్రత్యేక హోదా కల్పిస్తామని హామీ ఇచ్చారని, ఆ హామీకి న్యాయబద్ధత ఉంటుందని డాక్టర్ రావ్ చెప్పారు. ఆనాడు ప్రధానమంత్రి ఇచ్చిన హామీకి చట్టబద్ధత ఉన్నది కాబట్టి వెంటనే ఏపికి ప్రత్యేక హోదా ప్రకటించాలి.

**అఖిలపక్షం ద్వారా కేంద్రంపై ఒత్తిడి :**

ప్రస్తుత పరిస్థితులు గమనిస్తే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్యాకేజీతో సంతృప్తి పడేట్లు కనిపిస్తున్నది. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఇది ఎంత మాత్రం నమ్మకం కాదు. ముఖ్యమంత్రి స్పందించి అఖిలపక్ష సమా వేశాన్ని ఏర్పాటు చేయాలి. ఇటీవల కాశ్మీర్ సమస్యపై అఖిలపక్ష సమావేశం జరిగి, అన్ని పార్టీల ప్రతినిధులు కాశ్మీర్ వెళ్ళారు. తెలంగాణా ప్రభుత్వం నూతన జిల్లాల ఏర్పాటుపై అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి వివిధ అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నది. ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీలు ముఖ్యపాత్ర పోషిస్తాయి. అధికార పార్టీ ద్వారానే ప్రజాస్వామ్యం కొనసాగదు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక వర్గ హోదాపై అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి, అన్ని పార్టీల ప్రతినిధులతో ఢిల్లీ వెళ్ళి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి. లేకపోతే చరిత్ర క్షమించదు.

### ఎస్ఎస్ఏ వల్ల ఏం ఒనగూడిందో సామాజిక ఆడిట్ చేయించండి

**– పిడిఎఫ్ ఎమ్మెల్సీలు**

సర్వశిక్షాభియాన్ నిధులు, ఏకరూప దుస్తులు, అదనపు తరగతి గదుల నిర్మాణం పై శాసనమండలిలో జరిగిన చర్చలో పాల్గొంటూ పి.డి.ఎఫ్. ఫ్లోర్ లీడర్ వి.బాలసుబ్రహ్మణం ఎస్.ఎస్.ఎ. ప్రారంభించిన నాటినుంచి ఇప్పటిదాకా పెట్టిన ఖర్చు, ఒనగూడిన ఫలితాలు, ఎన్.జి.ఓ. లు ఖర్చు చేసిన సొమ్ము, వచ్చిన ప్రయోజనాలు, ఇవన్నీ సమీక్షించాలని డిమాండు చేశారు. ఎస్.ఎస్.ఎ. ప్రవాసితులందరికి నిలయంగా మారిందని విమర్శించారు. క్షేత్రస్థాయిలో సామాజిక ఆడిట్ నిర్వహించి పనితీరు నిగ్గు దేల్చాలని డిమాండు చేశారు.

# విలువలతో కూడిన విద్య నేటి అవసరం


డా॥ చుక్కా రామయ్య

స్వాతంత్ర్యోద్యమంలో మహా నాయకులు తమ పుట్టిన రోజులను సామాజిక ఆశయాలతో ముడిపెట్టుకున్నారు. పుట్టిన రోజును కొత్త తీర్మానాలు చేసుకొనేదిగా నిర్ణయించుకున్నారు. కొత్త ఆశయాలకు కంకణబద్ధులై అందుకు ప్రణాళిక రచించుకొనే రోజుగా మార్చుకొని రాజీలేని పోరాటం చేశారు. కాబట్టే సెప్టెంబర్ 5న భారతరత్న డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని యావత్ భారతావని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకొంటుంది. 'విద్యకు విద్యార్థులు అంకితం... ఉపాధ్యాయులు విద్యార్థులకు అంకితం' అని చెప్పిన మహానుభావుడు ఆయన. ఉపాధ్యాయు దిశానిర్దేశం లేకపోతే విద్యార్థుల జీవితాలు అగమ్యగోచరమే అనేందుకు మరో మాటలేదు. తల్లిదండ్రులు పిల్లలకు జన్మనిస్తే... వారికి విద్యాబుద్ధులతో పాటు క్రమశిక్షణను, సామాజిక విలువలను ఒంటబట్టించి సమగ్ర వ్యక్తిత్వం కల్గిన మనిషిగా తీర్చి దిద్దడంలో గురువు కృషి అసమానమైనది. అందుకే మాతృదేవో భవ, పితృ దేవోభవ, ఆచార్యదేవో భవ అంటారు. అయితే, నేడు విద్య అంగడి సరుకుగా మారిన తరుణంలో విద్యా వ్యవస్థలో విచ్ఛిన్నకరమైన ధోరణులు ప్రవేశించాయి. పాఠశాలల్లో గ్రంథాలయాలు, ఆట స్థలాలు, ప్రయోగశాలలు, తరగతి గదులు ఉంటేనే ఉపాధ్యాయుడు తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించగల్గుతాడు. ఎలాంటి విద్యా వసతులు కల్పించకుండా విద్యా ప్రమాణాల పతనానికి ఉపాధ్యాయులనే బాధ్యులుగా చేయడం సబబు కాదు. ఇప్పటికే దిగజారిపోయిన విద్యా ప్రమాణాలపై ప్రభుత్వాలు దృష్టి పెట్టకపోతే టీచర్లను మొక్కుబడిగా సత్కరించే రోజుగానే ఉపాధ్యాయ దినోత్సవం మిగిలిపోయే ప్రమాదం ఉంటుందని పాలకులు గుర్తుంచుకోవాలి.

## గురువే మార్గదర్శి

ప్రతి మనిషీ తన జీవిత కాలంలో కుటుంబ సభ్యుల తర్వాత ఎక్కువ సమయం గడిపేది ఉపాధ్యాయునితోనే. అందుకే వారు చెప్పేదే విద్యార్థి వింటాడు.. ఆ మాటలకే ప్రేరేపితుడవుతాడు. ఆయన మార్గాన్నే అనుసరిస్తాడు... ఆయననే అనుకరిస్తాడు... చివరకు ఆయన జీవన విధానానికే ఆకర్షితుడై తనకు మార్గదర్శిగా భావిస్తాడు. జీవితాంతం ఆయనను గుర్తు పెట్టుకుంటాడు. ఇదో సామాజిక ప్రక్రియ. గురువు జీవితం విద్యార్థి క్యారెక్టర్‌ను ప్రభావితం చేస్తుంది కాబట్టే గతంలో ఇంటర్వ్యూల్లో మీ గురువు ఎవరు అని కూడా అడుగుతుండేవారు. ఒక విద్యార్థి జీవితంపై గొప్ప ఉపాధ్యాయుడి ప్రభావం ఎంత ఉంటుందో చెప్పేందుకు ఇదో మంచి ఉదాహరణ. సామాజిక విలువలతో కూడిన చదువే సమాజాభివృద్ధికి బీజం వేస్తుంది. మానవత్వాన్ని పరిమళింపజేస్తుంది. ప్రాచీన భారతీ విద్యా వ్యవస్థ వ్యక్తిత్వ, విలువలు, నైతికత, నిస్వార్థ జీవన విధానాలను నేర్పింది. తద్వారా సామాజిక అభ్యున్నతికి కొత్త బాటలు నిర్మించింది. ఈ ప్రక్రియలో ఉపాధ్యాయులకు ఎంతో గౌరవం ఏర్పడింది. ఉపాధ్యాయులు కూడా నిత్య విద్యార్థులుగా ఉంటూ ప్రజల అవసరాలను తీర్చే దిశగా చొరవ తీసుకుంటూ మార్గ దర్శకులుగా ఉండేవారు. బతకలేక బడిపంతులు అనే నానుడి ఆ రోజుల్లో ఉన్నా... ఉపాధ్యాయులు మాత్రం నిరాడంబర జీవితాన్ని కొనసాగిస్తూ సామాజిక అభ్యున్నతికే కృషి చేశారు. గ్రామ గ్రామాన తిరిగి విద్యా వ్యాప్తికి వారు సాగించిన పోరాటం ఆజరామరం. ఎంత పేదరికం అనుభవించి నప్పటికీ పాఠశాలల పట్ల మమకారాన్ని, విద్యార్థుల పట్ల ప్రేమను, వృత్తి పట్ల అంకితభావాన్ని వదులుకోలేదు. విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు బోధించడం తమ సామాజిక బాధ్యతగా గుర్తించారు తప్ప ఏనాడూ దాని నుంచి పక్కకు తప్పుకొనే ప్రయత్నం చేయలేదు.

## ప్రేమకు ప్రతీక

ఉపాధ్యాయుడు ప్రేమ, సామాజిక బాధ్యత, భవిష్యత్తుపై ఆలోచన అనే మూడు అంశాలను ప్రతీకగా నిలుస్తాడు. ప్రేమ లేనిదే చదువు లేదు. ఉపాధ్యాయుడు నేర్పిన విద్యను పిల్లలు నేర్చుకోవాలంటే వారి పట్ల ప్రేమ పూర్వకంగా వ్యవహరించాలి. అప్పుడే వారు శ్రద్ధగా విని ఒంటబట్టించుకుంటారు. దేశంలోని ప్రజల పట్ల ప్రేమబీజాలు చిన్నప్పుడే నాటాలి. ఉపాధ్యాయుడు ఎంత వాత్సల్యంతో చిన్నారులను దగ్గరకు చేర్చుకుంటాడో వారు కూడా భవిష్యత్తును అంతగా ప్రేమిస్తూ ప్రజలకు అండగా నిలుస్తారు. ఉపాధ్యాయుడు తన సామాజిక బాధ్యతను ఎవరి గొప్పల కోసమో నిర్వర్తించడు. వచ్చే తరానికి సామాజిక బాధ్యత కల్గిన సైన్యాన్ని తయారు చేయాలనే కాంక్షతోనే ఇదంతా చేస్తాడు. గతం కన్నా భవిష్యత్తుపైనే ఉపాధ్యాయుడు ఎక్కువగా దృష్టి సారించాలి. ఎందుకంటే మారుతున్న పరిస్థితులకనుగుణంగా రాబోయే కాలంలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనే తరాన్ని సిద్ధం చేయాలి. జ్ఞానంతో పరుగెత్తాలంటే తాను స్వతహాగా అధ్యయనశీలి కావాలి. పాత భావాలను వల్లెవేయడమో, కొత్త భావాలను చెప్పడమో బోధన కాదు. సరికొత్త భావాలను పిల్లల్లో రేకెత్తించే నైపుణ్యాలను వారికి బోధించాలి. జీవితమంతా సుఖమయం కాదు. ఎన్నో ఒడిదుడుకులు, సమస్యలు ఎదురవుతాయి. ఆపాటి సమస్యలకు కుంగిపోవడం, అనుకూల పరిస్థితులు ఎదురైనప్పుడు నీరుగారిపోవడం ఉపాధ్యాయుని లక్షణం కాదు. సమాజంలోని నిగూఢమైన అంశాలను భవిష్యత్తు తరాలకు తెలియ జెప్పడమే బాధ్యతగా గుర్తించాలి. ఉపాధ్యాయుడు చేసే పని కేవలం వృత్తిపరమైనదే కాదు... అది సామాజిక బాధ్యతలో భాగం మాత్రమే. రాజ్యాంగం అందరికీ సమానమైన హక్కులు కల్పించింది. కానీ సమత్వం లేని ఈ సమాజంలో అంతస్తులు రూపుమాపేందుకు ఉపాధ్యాయుడే ఓ రోడ్ రోలర్‌గా వ్యవహరించాలి. నాలుగు గోడల మధ్య మేధోమథనం ద్వారా సమసమాజాన్ని స్థాపించే అవకాశం ఒక్క గురువుకే సాధ్యమవుతుంది. కానీ పాలకులు సిలబస్ పూర్తిచేసేంత వరకే ఉపాధ్యాయులను పరిమితం చేస్తున్నారు. కమాండ్ అండ్ కంట్రోల్ (ఆదేశించు, నియంత్రించు) అనే పద్ధతుల్లోనే బోధనను కొనసాగించేలా వ్యవహరిస్తున్నారు. దీంతో విద్యార్థి అసమాన సమాజానికే సమిధగా మారుతున్నాడు.

విద్యార్థులు సమాజంలోకి రాకముందే లింగవివక్ష, వివక్షకు గురవుతున్న పరిస్థితులను మనం చూస్తున్నాం. సమాజంలో పాతుకుపోయిన కులవ్యవస్థకు మరింత ఆజ్యం పోసేలా పాలకులు వ్యవహరిస్తున్నారు. చివరకు స్త్రీల భద్రతకు, ఉపాధికి భరోసా కల్పించలేకపోతున్నాం. మన విద్య విధానంతో తోటి చెల్లెళ్లకు జీవితంపై కొత్త ఆశలు కల్గించే వాతావరణం తీసుకురావాల్సి ఉంది.

అసమాన సమాజానికి మూలకారణం కుల వ్యవస్థే అని గుర్తించినా

# సంఘ నిర్మాణం స్థానిక సమస్యలపై కేంద్రీకరించండి

## యుటియఫ్ మధ్యంతర కౌన్సిల్ పిలుపు



ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర మధ్యంతర కౌన్సిల్ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఆగస్టు 7న విజయవాడలో జరిగింది. కౌన్సిల్ సమావేశాన్ని ప్రారంభించిన రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ వైఖరి విదేశీ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉందన్నారు. రైల్వే, రక్షణ రంగంతో సహా ఎఫ్‌డిఐలను ఆహ్వానించడం దేశ రక్షణకే ప్రమాదమన్నారు. మతోన్మాద చర్యలు పెరిగి దళితులపై దాడుల చేయడాన్ని ఖండించారు. సెప్టెంబర్ 2వ తేదీన జరిగే సమ్మెలో భాగస్వాములవుదామని అన్నారు. పెండింగ్‌లో ఉన్న ప్రధాన సమస్యలపై జెఏసి ఆధ్వర్యంలో ఆందోళనలు త్వరలో నిర్ణయిస్తామని అన్నారు.

ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు సామాజిక, ఆర్థిక అంతరాలు తొలగాలంటే విద్య ద్వారానే సాధ్యమని అందు కోసం కామన్ స్కూల్ విధానాన్ని అమలు చేయాలని అన్నారు.

రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి ప్రవేశపెట్టిన కార్యదర్శి నివేదికపై అన్ని జిల్లాల ప్రతినిధులు చర్చల్లో పాల్గొన్నారు.

కోశాధికారి కె.సంజీవరెడ్డి ఆర్థిక నివేదికను ప్రవేశ పెట్టారు. చర్చల అనంతరం భవిష్యత్ కర్తవ్యాలను నిర్ణయిస్తూ పలు తీర్మానాలు చేశారు.

పి.బాబురెడ్డి భవిష్యత్ కర్తవ్యాలు వివరిస్తూ సంఘ నిర్మాణం, స్థానిక సమస్యలపై కేంద్రీకరించాలన్నారు. అన్ని జిల్లాలో సభ్యత్వ క్యాంపెయిన్ ఆగస్టు 31లోగా ముగించాలని, అక్టోబర్ 15లోగా మండల / పట్టణ శాఖల నిర్మాణాలు, నవంబర్ 15వ తేదీలోగా జిల్లా శాఖల నిర్మాణాలు పూర్తి కావాలన్నారు. రాష్ట్ర కౌన్సిల్ సమావేశా లు డిసెంబర్ 12,13 తేదీల్లో విజయనగరంలో జరుగుతాయని ప్రకటించారు.

ఆగస్టు 10న యుటియఫ్, ఆగస్టు 12న ఎస్‌టిఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవాలు జరపాలన్నారు.

ఆగస్టు 28న రాష్ట్ర స్థాయి మహిళా టీచర్ల వర్క్‌షాప్ జరపాలని,

సిపిఎస్ రద్దు చేయాలని ఎస్‌టిఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రారంభించిన కోటి సంతకాల సేకరణ ఆగస్టు 31 నాటికి పూర్తిచేసి జిల్లా కేంద్రాలకు పంపాలని తెలిపారు.

నవంబర్ 29కి 'ఛలో పార్లమెంట్' ధర్నాకి వెయ్యిమందిపైగా వెళ్ళేలా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

సిపిఎస్ రద్దు, డిఏ, పిఆర్‌సి అరియర్స్, హెల్త్‌కార్డులు, మున్సిపల్ సర్వీస్ రూల్స్, జిపిఎఫ్ సౌకర్యం, ఎయిడెడ్ టీచర్ల ప్రమోషన్‌లు, ఖాళీలు భర్తీ, మోడల్ స్కూల్ టీచర్స్, గురుకులాల ఉపాధ్యాయుల సమస్యలపై జెఏసి, ఫ్యాప్టో ఆధ్వర్యంలో పోరాటాలు చేయుటకు సిద్ధం కావాలని అన్నారు.

సిసిఇ పద్ధతిలో నోట్‌బుక్స్‌లో పరీక్షల నిర్వహణా భారం, ఆన్‌లైన్ అప్ డేటింగ్ సమస్య టీచర్లకు తొలగించాలని ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలన్నారు.

చర్చల అనంతరం భవిష్యత్ కర్తవ్యాల ఆమోదంతో రాష్ట్ర కౌన్సిల్ ముగిసింది..

---

అదే కులం కోసం నేడు పాకులాడుతున్న వైనం తేటతెల్లమవుతోంది. సమాజంలో శాంతి స్థాపనకు బదులు ద్వేషం, అసూయలను రగిల్చేలా వ్యవహరిస్తున్నారు. సామాజిక పరివర్తనకు ప్రధాన సాధనమైన విద్య స్వార్ధపరుల చేతుల్లోకి మారిపోయిన తర్వాత సామాజిక అంతస్తులకు బీజం పడింది. విధేయులైన కార్మికులను తయారుచేసే విద్యా విధానాలు దేశంలో అమలవుతున్నాయి. సామాజిక అంతస్తులు కూల్చేస్తుందన్న విద్యే నేడు అసమానతలకు కారణమై... కొందరిని కోటీశ్వరులను చేస్తుంటే.... మరొకొందరిని బికారులుగా మార్చుతోంది. ఆర్థిక ఆదాయాన్ని ఆశించని ప్రక్రియ నేడు కనబడటం లేదు. మానవత్వ ఛాయలు దూరమవుతున్నాయి. ఉపాధ్యాయులు ఈ విష వలయంలో సమిథలు కాకుండా అప్రమత్తం కావాల్సిన సమయమిది. విద్యా ద్వారానే నవభారత సమసమాజం సాధ్యమని నమ్మి, అందుకు తమ జీవితాలనే త్యాగం చేసిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ లాంటి ఎంతో మంది గొప్ప గురువులందరినీ ఆదర్శంగా తీసుకోవాల్సిన సందర్భ మిది. ప్రతి ఉపాధ్యాయుడూ సామాజిక బాధ్యతతో మెలిగి ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకొనే దిశగా, విలువలతో కూడిన విద్యా వ్యాప్తికి కృషి చేయాలి. అప్పుడే సర్వేపల్లి రాధాకృష్ణన్ లాంటి మహో ఉపాధ్యాయుల మహాసంకల్పంలో మనమూ భాగస్వాములం కాగలం.

**(వ్యాసకర్త ప్రముఖ విద్యావేత్త, సామాజిక విశ్లేషకులు)**

---

## పిడిఎఫ్ ఎమ్మెల్సీ రాముసూర్యారావు గార్కి ముఖ్యమంత్రి అభినందన

**– పిడిఎఫ్ ఎమ్మెల్సీలు**

శాసనమండలి సమావేశాల చివరిరోజున "కరువు"పై సమాధానమిస్తున్న ముఖ్యమంత్రి తాను ఎంతో కష్టపడి పనిచేస్తున్నానని, ఆర్థికంగా చాలా కష్టంగా వుందని చెప్పినప్పుడు పిడిఎఫ్ ఎమ్మెల్సీ రాము సూర్యారావుగారు ప్రభుత్వం దుబారా తగ్గించుకోవాలని, పశ్చిమగోదావరి జిల్లా మంత్రులు సంక్రాంతికి ప్రభుత్వమిచ్చిన నిధులతో గజారోహణ చేశారని సభదృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సూర్యారావుగారి నిరాడంబరత, సేవాభావం, అజాతశత్రుత్వం తనకు ఎంతో నచ్చాయని, అలాంటి వారు అరుదని ప్రసంశించారు. ఏలూరు ఆసుపత్రి ఛైర్మన్‌గా వారిని నియమించామని వెల్లడించారు.


దీని పై ఫ్లోర్ లీడర్ బాలసుబ్రహ్మణ్యంగారు స్పందిస్తూ ఆయన్ని ఓడించడానికి తెలుగుదేశం సకల ప్రయత్నాలు చేసిందని, టీచర్లకు ఓటుకోసం రూ.3,000/–ల వంతున డబ్బు పంచిందని ఆయన దృష్టికి తెచ్చారు. ఎన్నికల్లో డబ్బులిచ్చి ఓట్లు వేయించుకోడానికి తాము తీవ్ర వ్యతిరేకులమని ముఖ్యమంత్రిగారు చెప్పుకొచ్చారు!

# అందరికీ అక్షరాస్యత అందేదెన్నడు...?

ఏ దేశమైనా ప్రగతిపథంలో నిలవాలంటే విద్యే శక్తివంతమైన సాధనం. విద్య వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడుతుంది. ఇది ప్రజలకు ప్రభుత్వం అందించే సాంఘిక సేవలలో ముఖ్యమైనది. మౌలిక నైపుణ్యాలను, సామర్థ్యాలను వృద్ధిచేసి, విలువలను పెంపొందించటంలో విద్య ప్రముఖ పాత్ర వహిస్తుంది. విద్యావ్యవస్థలో అందించే విజ్ఞానం, నైపుణ్యాలు, చక్కదిద్దే అలవాట్లు, స్థిరపరచే అవగాహన, దేశభక్తి, సామాజిక సేవ, నాయకత్వపు లక్షణాలు వంటివే విద్యార్థులను సరైన మార్గంలో నడిపిస్తాయి. ప్రపంచంలోని పలురకాల అసమానతలు, సామాజిక బలహీనతలు, మూఢనమ్మకాలు పారదోలే శక్తివంతమైన సాధనం - విద్యా బోధన. అందుకే విద్యే ప్రగతికి బాట గురువే దానికి రాచబాట అన్నారు. నేటి ప్రపంచ అక్షరాస్యత దినోత్సవ సందర్భంగా దేశ అక్షరాస్యతను, అక్షర వ్యవస్థను పరిశీలిద్దాం.

**చరిత్ర :**

యునెస్కో పిలుపుమేరకు ఐక్యరాజ్య సమితి సభ్యదేశాలు విద్య ప్రజలందరికీ అందించిన నాడే తాము పురోగమించగలమని, నమ సమాజం ఫలాలు ప్రజలందరికి అందుతాయని గ్రహించి 1966 నుండి సెప్టెంబర్ 8న అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవంగా పాటిస్తూ ప్రభుత్వాలు సదస్సులు, సెమినార్లు నిర్వహించి విద్యాభివృద్ధికై క్రొత్త ప్రణాళికలకు శ్రీకారం చుట్టడం మనం చూస్తున్నాం. అయినా నేటికీ విద్య ఆసియా, ఆఫ్రికా దేశాలలోని సగంపైగా దేశప్రజలకు, చిన్నారులకు అందనంత దూరంలోనే వుంది. ఫలితంగా పేదరికం ప్రజల్ని పీడిస్తే చిన్నారులను పోషకాహారలోపం దానివలన కలిగే అనర్థాలు, బాల్య వివాహాలు, అక్రమ రవాణా, వేధింపులు, బాల కార్మిక వ్యవస్థ లాంటి రుగ్మతలు బాల్యంను పట్టి పీడిస్తున్నాయి. ఫలితంగా బాల్యం బలహీనమై రేపటితరాన్ని నిర్వీర్యం చేస్తున్నది.



జిసి మధుసూదనరావు
నెల్లూరు జిల్లా

నేటికీ అయిదుమంది పెద్దలలో ఒకరు మరియు ప్రతి ముగ్గురు స్త్రీలలో ఇద్దరు నిరక్షరాస్యులుగానే ఉన్నారు. విద్యాగ్లోబల్ మానిటరింగ్ రిపోర్టు ప్రకారం దక్షిణ మరియు పశ్చిమ ఆసియా దేశాలలో ప్రాంతీయ వయోజనుల అక్షరాస్యత రేటు 58.6%. 2003-2012 దశాబ్దాన్ని అక్షరాస్యతా దశాబ్దంగా ప్రకటించి 'లిటరసీ ఫర్ ఆల్, వాయిస్ ఫర్ ఆల్, లర్నింగ్ ఫర్ ఆల్' అనే అంశాల్ని లక్ష్యంగా నిర్ధేశించుకున్నారు. కానీ లక్ష్యం గురి తప్పింది.

**భారత్‌లో విద్య :**

దేశంలో నేటి అక్షరాస్యత 74.4%. ఆంధ్రప్రదేశ్‌లో అక్షరాస్యత 67.02%. మనకంటే మన ఇరుగుపొరుగు రాష్ట్రాలే అక్షరాస్యతలో ముందున్నాయి. దేశం మొత్తం మీద చూస్తే మన రాష్ట్ర స్థానం 31. నేడు దేశంలో 858916 ప్రాథమిక పాఠశాలలు, 589796 ప్రాథమికోన్నత పాఠశాల్లో వున్నాయి. 2001-2014 వరకు ప్రాథమిక పాఠశాలల్లో చేరే వారి సంఖ్య 18.6 మిలియన్లకు, ప్రాథమికోన్నత పాఠశాలల్లో చేరే వారి సంఖ్య 23.7 మిలియన్లకు పెరిగింది. యువతలో అక్షరాస్యత రేటు 2001-2011 మధ్య కాలంలో 76.43 నుండి 86.14%నికి పెరిగింది. పురుషులతో పోలిస్తే మహిళలు అక్షరాస్యత విషయంలో 14.1% అధికంగా వున్నారు. ఇక దేశంలో ఉన్నత విద్య స్థూల నమోదు నిష్పత్తి 12%గా వుంది. దేశంలో 26వేలకుపైగా విద్యా సంస్థలు ఉన్నత విద్యను అందిస్తున్నాయి. ప్రపంచంలో అధిక విద్యా సంస్థలు కలిగిన దేశం మన దేశమే. కానీ నమోదులో వెనుకబడి వుండటం బాధాకరం. అదే అమెరికాలో 83, రష్యాలో 77, బ్రిటన్ 57, బ్రెజిల్ 34, చైనా 23%గా విద్యార్థులను నమోదు చేస్తున్నాయి. ఇక దేశంలో డ్రాప్‌అవుట్స్ సమస్య విద్యా రంగాన్ని ఆందోళనకు గురి చేస్తోంది. దేశంలో ప్రాథమిక విద్య పూర్తికాకముందే దేశంలో 29% మంది, ఉన్నత పాఠశాలల్లో 43% మంది పిల్లలు బడి మానేస్తున్నారు. కేవలం 42% మంది మాత్రమే పాఠశాల విద్య పూర్తిచేస్తున్నారు. 1.4 మిలియన్ల మంది 6 నుండి 11 సంవత్సరాల వయసుగల విద్యార్థులు బడిబయట వుండటం విశేషం. ప్రపంచవ్యాప్తంగా పరిశీలిస్తే ప్రాథమిక పాఠశాల బయట ఉన్న వారిలో మనదే ప్రథమ స్థానం.

**అందరికీ విద్య :**

అందరికీ విద్యపై యునెస్కో నాలుగు లక్ష్యాలను విద్యపై సభ్య దేశాల కృషిని పరిశీలిస్తుంది. 1.విశ్వజనీన ప్రాథమిక విద్య 2.వయోజన విద్య 3.నాణ్యమైన విద్య 4.లింగబేధం.

**చదువుచున్న ఎస్సీ, ఎస్టీలు :**

భారత్‌లో చదువుపట్ల మక్కువ ఎస్సీ, ఎస్టీ ప్రజల్లో పెరగడం ఆహ్వానించదగ్గ మార్పు. ఓ నివేదిక ప్రకారం 2000-2001నుంచి 2013-14 మధ్య కాలంలో ప్రాథమిక విద్యలో ప్రవేశం పొందిన ఎస్సీ బాలల సంఖ్య 2.13కోట్లనుంచి 2.63 కోట్లకు పెరిగింది. అంటే ఈ దశాబ్దకాలంలో 24.1% పెరిగింది. ఇదే వ్యవధిలో ఎస్టీ బాలల సంఖ్య 1.1 కోట్లనుంచి 1.47 కోట్లకు చేరింది. ఇది 33.6% గా వుండటం జరిగింది. ప్రాథమికోన్నత స్థాయిలోనూ ఎస్సీలలో 67 లక్షలనుంచి 1.29 కోట్లకు, ఎస్టీలలో 31 లక్షల నుంచి 65 లక్షల పెరుగుదల తెలుస్తుంది. ఇది ఇలా ఉంటే బాలురతోపాటు బాలికల ప్రవేశం కూడా పెరగడం విశేషం. ఈ దశాబ్దకాలంలో ఎస్సీ బాలికల సంఖ్య పెరుగుదల 48.6% కాగా బాలురలో అది 18.8%గా ఉంది. ఎస్టీల విషయంలో బాలురలో 2.5% తగ్గుదల కనిపించగా, బాలికలలో ఏకంగా 26.4% పెరుగుదల నమోదు కావడం విశేషం. ఈ గణాంకాలను బట్టి బాలురు, బాలికలనే తేడాలేకుండా తమ పిల్లలు అక్షరాస్యులు కావాలన్న ఎస్సీ, ఎస్టీ తల్లిదండ్రుల తపనను ప్రభుత్వం మరింత రాయితీలతో వారిని ప్రోత్సహించాలి. ఎందుకంటే 2008-2009లో వీరిలో చదువు మానేసిన బాలుర సంఖ్య 42.3% కాగా ఇందులో ఎస్సీలు 47.9, ఎస్టీలు 58.3%గా ఉంది. అంటే ప్రాథమిక విద్యలో ప్రవేశిస్తున్న వారిలో 5వ తరగతి చేరేలోగా మానేస్తున్నవారు 50% లేదా పైగా వుండటం ఆందోళన కల్గిస్తోంది. కావున వీరి డ్రాప్‌అవుట్స్ నివారణకై ప్రణాళికలు చిత్తశుద్ధితో పాలకులు, ఉపాధ్యాయులు రచించాలి, అమలు చేయాలి.

**విద్యా ప్రమాణాలు ఆశాజనకంగా లేవు :**

ప్రాథమిక పాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు ఆశాజనకంగా లేకపోవడం ఆందోళన కల్గిస్తోంది. 2013లో వెలువడిన ఓ నివేదిక ప్రకారం దేశంలో 3వ తరగతి చదువుతున్న విద్యార్థుల్లో 78%మంది, 5వ తరగతి చదువుతున్న వారిలో 50%మంది విద్యార్థులు కనీసం రెండవ తరగతి పాఠ్యపుస్తకాలను కూడా చదవలేకపోతున్నారు. లెక్కలకు సంబంధించి 5వ తరగతి విద్యార్థులు కనీసం లెక్కలను కూడా చేయలేక పోతున్నారు. డిగ్రీ విద్యార్థులు కేవలం 30% మంది విద్యార్థులకే తమ డిగ్రీ పరిజ్ఞానంపై మంచి పట్టు వుండటం తెలుస్తున్నది.

**చిత్తశుద్ధిలేని పాలకులు :**

అందరికీ విద్య అందించటం మా లక్ష్యమనే పాలకులు విద్యకు మాత్రం 4%లోపు నిధులు కేటాయించడం విచారకరం. స్థూల జాతీయోత్పత్తిలో 6% నిధులు కేటాయించాలని భావించినా నేటికీ పాలకులు ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడం తెలిసిందే. పిండికొద్దీ రొట్టె అన్న సామెత మన విద్యావ్యవస్థకు వర్తిస్తుంది. అందుకే దేశంలో నేటికీ 689000మంది ఉపాధ్యాయుల కొరత వుంది. 59% పాఠశాలలు మాత్రమే బాలికలకోసం ప్రత్యేక మరుగుదొడ్లను కలిగి వున్నాయి. 27% పాఠశాలల్లో తాగునీటి సదుపాయాలు లేవు. 98% ప్రాథమిక పాఠశాలలు నివాస ప్రాంతానికి ఒక కిలోమీటరు దూరంలోపు, 92% ప్రాథమికోన్నత పాఠశాలలు నివాస ప్రాంతానికి మూడు కిలోమీటర్ల దూరంలో వున్నాయి. 108 మిలియన్ విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం విద్యార్థులకు పౌష్టికాహారం సరిగా అందించడం లేదు. ఇక పాఠశాలల్లో డిజిటల్ యుగం పాఠశాలనుండే కంప్యూటర్ విద్యా బోధన అంటూ ప్రధాని, రాష్ట్ర ముఖ్యమంత్రి పదేపదే అంటారు చేతల్లో మాత్రం ఇప్పటికీ ఉన్నత పాఠశాలల్లోని కంప్యూటర్ శిక్షకులు లేక నిరుపయోగంగా 2 సం॥ల నుండి మూలపడి వున్నా శిక్షకులను నియమించిన దాఖలులేవు. పేదరిక నిర్మూలన కాగితాలకే పరిమితం కావడంతో, బాలకార్మిక సమస్య పాలకుల విద్యా అసమర్ధతను చాటు తున్నది. ఇక మన రాష్ట్రంలో విద్యార్థి ఉపాధ్యాయ నిష్పత్తి సరిగా లేదు. దాని పరిష్కారానికి పాలకుల్లో శ్రద్ధలేదు. ఇక ఉపాధ్యాయుల, ఉమ్మడి సర్వీస్ నియమావళి పరిష్కారంనకు పాలకులు చిత్తశుద్ధితో ప్రయత్నించకపోవడంతో భేతాళుడిలా హైదరాబాద్, ఢిల్లీల మధ్య కొర్రీలతో ఈఫైలు నడుస్తున్నది.

ఏది ఏమైనా పాలకులు చిత్తశుద్ధితో విద్యాభివృద్ధికై నిధులు కేటాయించాలి, ప్రణాళికలను సరిగా అమలు చేయాలి. పర్యవేక్షకుల సంఖ్యను పెంచాలి. బలహీనవర్గాల తల్లిదండ్రులకు తమ పిల్లలను వారు చదివిస్తే నెలవారీ రాయితీలు కల్పించాలి. నాణ్యమైన విలువల తో కూడిన విద్యావిధానానికి ప్రభుత్వం పెద్దపీట వేయాలి. నాడే అక్షరాలతో భారత్ వెలుగుతుంది. ఇతర దేశాలకు మార్గం చూపు తుంది. అ..అంటే అక్షరాస్యత, ఆ..అంటే ఆంధ్రప్రదేశ్‌గా మనం నిలవగలం.



## హృదయపూర్వక కృతజ్ఞతలు

ఉపాధ్యాయ వృత్తిలో 27 సం॥ల సుదీర్ఘ సర్వీసు పూర్తి చేసి ది. 31.08.2016వ తేదీన స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన శ్రీమతి వోగేటి రుక్మిణి గారి ఆత్మీయ సత్కార సభకు విచ్చేసి సభను జయప్రదం చేసిన యుటియఫ్ రాష్ట్ర, జిల్లా, వివిధ మండలాల నాయకులకు, కార్యకర్తలకు, ప్రజా ప్రతినిధులకు, రాజకీయ నాయకులకు; అధికారులకు, ఉపాధ్యాయులకు, సోదర సంఘాల నాయకులు, కార్యకర్తలకు మా కుటుంబం తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు

**శ్రీ చింతాశేష వెంకటరమణమూర్తి,** హెచ్ఎం, ఎంపిపిపిఎస్, గుమ్ములూరు, కోరుకొండ(మం), తూర్పుగోదావరి జిల్లా
**శ్రీమతి రుక్మిణి,** రిటైర్డ్ ,ఎంపిపిపిఎస్, పాలచర్ల, రాజానగరం(మం)

శ్రీ ఏ.వెంకటసుబ్రహ్మణ్య శాస్త్రి
శ్రీమతి నాగ వీరలక్ష్మి శ్యామల

శ్రీ కె.శ్రీరఘు కిరణ్
శ్రీమతి నాగవెంకట పావనీ మేఘన

# ఒలింపిక్స్ - 2016



**జి.ప్రభాకరవర్మ**
**ఐక్యఉపాధ్యాయ**
**సంపాదకవర్గ సభ్యులు**

**16** రోజుల పాటు క్రీడాభిమానులను ఉర్రూతలూగించిన విశ్వ క్రీడా పండుగ రియో ఒలింపిక్స్-2016 జయప్రదంగా ముగిసింది. ప్రారంభ వేడుక ముందువరకూ ఏర్పాట్లపై ఉన్న సందేహాలను పటా పంచలు చేస్తూ "ఒక అద్భుత నగరంలో నిర్వహించబడిన అద్భుతమైన క్రీడా సంబరాలివి" అనే ప్రశంసను ఒలింపిక్ కమిటీ అధ్యక్షుడు థామస్ చాఖ్ నుండి అందుకున్నది. రియోలో ఒలింపిక్స్ జరుగుతాయని ప్రకటించే నాటికి మంచి ఊపులో ఉన్న బ్రెజిల్ ఆర్థిక పరిస్థితి క్రీడలు ప్రారంభమయ్యేనాటికి సంక్షోభంలో కూరుకుపోయింది. అయినప్పటికీ చిన్న చిన్న లోటుపాట్లు ఉన్నా జయప్రదంగా క్రీడలను నిర్వహించడం ద్వారా వర్ధమాన దేశాలు కూడా విశ్వ క్రీడలను నిర్వహించగలవు అని బ్రెజిల్ నిరూపించింది.

మొత్తం 309 స్వర్ణపతకాల కోసం జరిగిన పోటీలో 46 స్వర్ణాలు గెలుచుకొని అమెరికా తన అగ్రస్థానాన్ని నిలబెట్టుకొంది. 27 స్వర్ణాలతో బ్రిటన్ రెండవస్థానంలోను, 26 స్వర్ణాలతో చైనా మూడవ స్థానంలోను నిలిచాయి. రియోలో 59 దేశాలు స్వర్ణపతకాలు గెలుచుకోగా 87 దేశాలకు ఏదోఒక పతకం వచ్చింది. మొత్తం 20 ప్రపంచ రికార్డులు, 70 ఒలింపిక్ రికార్డులు బద్దలుచేసి క్రీడాకారులు ప్రపంచ క్రీడా నైపుణ్యాన్ని మరోమెట్టు పైకి ఎక్కించారు. పది కొత్త దేశాలు ఒలింపిక్ చరిత్రలో తొలిసారిగా పతకాలు గెలుచుకున్నాయి. పరుగు పందెంలో మూడు ఒలింపిక్స్‌లో మూడేసి చొప్పున 9 స్వర్ణపతకాలు గెలుచుకొని ట్రిపుల్ హ్యాట్రిక్ సాధించిన ఉస్సేన్‌బోల్ట్, అయిదు ఒలింపిక్స్‌లో 23 స్వర్ణపతకాలతో సహా 28 పతకాలు సాధించిన మైఖేల్‌ఫెల్ప్స్ ఒలింపిక్స్ చరిత్రలో చెరగని ముద్రవేసి ఒలింపిక్స్‌కు వీడ్కోలు పలికారు.

ఒలింపిక్స్‌లో భారతదేశానికి సుదీర్ఘ చరిత్రే ఉన్నది. 1900 సం॥లో భారత దేశం తొలిసారిగా ఒలింపిక్ క్రీడలకు ప్రాతినిధ్యం వహించింది. భారత్ తరపున ఏకైక క్రీడాకారుడుగా అథ్లెటిక్స్‌లో పాల్గొన్న నార్మన్ ప్రిచర్డ్ 2 రజత పతకాలు సాధించాడు. 1920లో భారత్ తొలిసారి 'జట్టు'ను ఒలింపిక్ క్రీడలకు పంపింది. ఆ యేడాది ఒలింపిక్స్‌లో నలుగురు అథ్లెట్లు, ఇద్దరు కుస్తీ యోధులు భారత్‌కు ప్రాతినిధ్యం వహించారు. స్వాతంత్ర్యానంతరం 1948లో లండన్‌లో జరిగిన ఒలింపిక్స్‌కు 79మంది క్రీడాకారుల బృందం వెళ్ళింది. రియో ఒలింపిక్స్ వరకు ఈ సుదీర్ఘ ప్రస్థానంలో 9 స్వర్ణాలు, 7 రజతాలు 12 కాంస్య పతకాలు మాత్రమే మనకు దక్కాయి. వాటిలో 8 స్వర్ణాలు జాతీయక్రీడ హాకీ ద్వారా వచ్చినవే. హాకీ గత వైభవంగా మారిన తర్వాత పతకాల పట్టికలో స్థానమూ అదృశ్య మైంది. 2008లో బీజింగ్ ఒలింపిక్స్‌లో పది మీటర్ల ఎయిర్ రైఫిల్ షూటింగ్ విభాగంలో అభినవ్ భింద్రా మొదటి వ్యక్తిగత స్వర్ణ పతకాన్ని సాధించాడు. 2012లో లండన్ ఒలింపిక్స్‌లో 83మంది క్రీడాకారులు పాల్గొనగా 2 రజతాలు, 4 కాంస్యాలు సాధించారని, ఈసారి మూడంకెల సంఖ్య (118)లో క్రీడాకారులను పంపిస్తున్నా మని, రెండంకెల సంఖ్యలో పతకాలు సాధించుతామని మన ప్రభుత్వ వర్గాలు, క్రీడా పండితులు తెలిపారు. కాని ఒక రజతం, ఒక కాంస్యం మాత్రమే సాధించి 130 కోట్ల జనాభాగల మన దేశం రియోలో వెలవెలపోయింది.

ఒలింపిక్స్ ప్రారంభమై పదిరోజుల పాటు పతకాల పట్టికలో భారత్ పేరు చేరకపోవడంతో నిరాశతో ఉన్న భారత క్రీడాభిమానుల్లో ఉత్సాహం నింపుతూ షటిల్ బ్యాడ్మింటన్‌లో సింధు, కుస్తీ పోటీల్లో సాక్షి మాలిక్ సాధించిన రెండు పతకాలు రియో ఒలింపిక్స్‌లో భారత్ పరువును నిలిపాయి. బ్యాడ్మింటన్ ఫైనల్‌లో ప్రపంచ నెంబర్‌వన్ కరోలినాకు గట్టిపోటీ ఇచ్చిన తెలుగుతేజం పి.వి.సింధు మ్యాచ్ గెలవలేకపోయినా బ్యాడ్మింటన్‌లో తొలిసారి ఫైనల్‌కు చేరిన భారత మహిళగా చరిత్ర సృష్టించి రజతం సాధించింది. ఈ అమోఘమైన విజయం వెనుక ఆమె అకుంఠిత దీక్షతోపాటు, కోచ్ పుల్లెల గోపీచంద్ కృషి అసామాన్యమైనది. ఫైనల్ మ్యాచ్‌లో తను ఓడిపోయినప్పటికీ విజయం సాధించిన ఆనందంలో ఉద్వేగంతో కోర్టులోనే ఉండిపోయిన విజేత కరోలినా వద్దకు వెళ్ళి మరీ అభినందనలు తెలిపి సింధు విశ్వక్రీడా స్ఫూర్తిని చాటింది. బీహార్ అమ్మాయి సాక్షి మాలిక్ తన ఉడుముపట్టుతో కుస్తీ పోటీల్లో కాంస్య పతకం సాధించింది. ఒలింపిక్స్ లో పతకం సాధించ లేక పోయినా త్రిపుర క్రీడాకారిణి దీపా కర్మాకర్ తన జిమ్నాస్టిక్స్ ప్రతిభతో దేశ ప్రజలను మంత్రముగ్ధులను చేసింది. అత్యంత కఠినమైన ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్స్‌లో అర్హత సాధించడమే అబ్బురమను కొంటే అందులో నాల్గవ స్థానంలో నిలిచి కోట్లాది భారతీయుల హృదయాల్లో స్థానం సాధించింది.


ఈ ఒలింపిక్స్ సందర్భంగా ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా లోను, సోషల్ మీడియాలోను మహిళల విజయాలను ప్రస్తుతిస్తూ అనేక వ్యాఖ్యానాలు వచ్చాయి. ఆడపిల్లను గర్భంలోనే చంపేస్తున్న దేశంలో, వారిపట్ల అడుగడుగునా వివక్ష చూపుతున్న సమాజంలో తమను సక్రమంగా పెరగనిస్తే ఎలాంటి ఫలితాలు వస్తాయో మన క్రీడాకారిణులు నిరూపించారు. సింధు, సాక్షిలు సాధించిన రెండు పతకాలు ఒలింపిక్స్‌లో భారత్ పరువును నిలబెట్టాయి. వీరితోపాటు జిమ్నాస్టిక్స్ లో పతకానికి చేరువుగా వెళ్ళిన దీపాకర్మాకర్, పరుగుపందెంలో ప్రతిభ చూపిన లలితాబాబర్ భారతదేశ పతాకాన్ని ప్రపంచ క్రీడా వేదికపై సమున్నతంగా ఎగుర వేశారు. మరోవైపు పివి సింధు ఏ కులానికి చెందినదో తెలుసుకోవ డానికి లక్షలాదిమంది సోషల్ సైట్లలో శోధించడం ఒక వైపరీత్యం. ఇంకో ప్రక్క కేంద్ర క్రీడల శాఖ మంత్రి విజయ్‌గోయల్ తన సెల్ఫీల పిచ్చితో ఇబ్బంది పెట్టిన కారణంగా ఆయన అక్రిడిటేషన్ రద్దు చేస్తా మని హెచ్చరించేస్థాయికి నిర్వాహకులు వెళ్ళారంటే ఆయనగారి నిర్వాకం చెప్పనలవికాదు. భారత్ నుంచి రియోకు క్రీడాకారులను ఎకనామిక్ క్లాసులో తీసుకువెళ్ళారని అధికారులు, ప్రభుత్వ పెద్దలు మాత్రం దర్జాగా బిజినెస్ క్లాసులో వెళ్ళారని ఆరోపణలు రావడం సిగ్గుచేటు.

తమ స్వీయ ప్రతిభతో క్రీడాకారులు సాధించిన పతకాల ఖ్యాతిని తమ ఖాతాలలో వేసుకోవడానికి పాలకులు చేసిన ప్రయత్నాలు చూస్తే "విజయానికి అందరూ తండ్రులే! అపజయమే అనాథ'అనే సామెత గుర్తుకురాక మానదు. క్రీడాకారులు పతకాలు గెలిచిన తర్వాత కోట్లాది రూపాయల నజరానాలు ప్రకటిస్తున్న ప్రభుత్వాలకు, నేతలకు బడ్జెట్‌లో క్రీడలను నిధులను కేటాయించడంలో మాత్రం ముందుచూపు ఉండదు. విద్య వ్యాపారమైనాక, కార్పొరేటీకరణ విస్తరించాక పిల్లలను బండెడు పుస్తకాలతో కుస్తీ పట్టించడం తప్ప ప్రైవేట్ స్కూళ్ళలో, కాలేజీల్లో ఆటలకు తావులేకుండాపోయింది. క్రీడా మైదానాలు లేకున్నా, ఆయా విద్యాసంస్థల నిర్వహణకు ప్రభుత్వం అనుమతులు ఇస్తూనే ఉంది. ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయులు లేకపోవడం, వారు ఉన్నచోట ఆటస్థలాలు లేని పరిస్థితి. క్రీడా సామగ్రి సమకూర్చడం లేదు. నిత్యం శిక్షణ, పోటీలను నిర్వహించడం లేదు. మరి పతకాలు ఏ విధంగా వస్తాయి? అంతేగాక నగరాలలో జిల్లా కేంద్రాల్లో సరైన క్రీడా మైదానాలు లేవు. ప్రతి పాఠశాలలో, కళాశాలలో క్రీడా మైదానాలు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడా శిక్షకులు ఉండాలి. క్రీడా ప్రాధికార సంస్థలు జిల్లా కేంద్రాల్లోనే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లోనూ క్రీడా పోటీలు నిర్వహించాలి. ప్రత్యేకించి ప్రతి జిల్లాలో స్పోర్ట్స్ హాస్టల్ ఏర్పాటు చేసి మెరికల్లాంటి ఆటగాళ్ళను తీర్చిదిద్దేందుకు కృషి చేయాలి. ప్రభుత్వం తగిన ప్రణాళికతో పాఠశాల స్థాయినుంచే క్రీడలకు ప్రాముఖ్యమిచ్చి బడ్జెట్‌లో అవసరమైన కేటాయింపులు చేస్తే మరుగునపడిన మాణిక్యా లెన్నో వెలుగులోకి వస్తాయి. విశ్వ క్రీడా వేదికలపై పతకాల పట్టికలో మన దేశాన్ని సముచిత స్థానంలో నిలబెడతాయి.

# ఉద్యోగుల ఆరోగ్య పథకం

# హెల్త్‌కార్డుల అమలు మెరుగు పరచాలి

ఉద్యోగుల ఆరోగ్య పథకంలో హెల్త్‌కార్డులు పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని రాష్ట్ర జెఎసి తరపున, మేనేజ్‌మెంట్ కమిటీ తరపున ముఖ్యమంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఎన్‌టిఆర్ వైద్యసేవ సిఇఓ లతో అనేక దఫాలుగా చర్చించడం జరిగింది. అమలులో వచ్చే ఇబ్బందులను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళడం జరుగుతోంది. కొంత పురోగతి సాధించినప్పటికి క్షేత్రస్థాయిలో ఈ పథకం అమలు పట్ల ఉద్యోగుల్లో అసంతృప్తి నెలకొన్నది. 13.01.2016న ముఖ్యమంత్రితో జరిగిన సమావేశంలో ప్రైవేటు నెట్‌వర్క్ ఆసుపత్రులు హెల్త్‌కార్డులపై వైద్యం చేయడంలేదని, ప్యాకేజీ రేట్ల పేచీ కొనసాగుతున్నదని, ఈరోజు నుంచి హెల్త్‌కార్డులు అమలు చేయాలని జెఎసి తరపున విజ్ఞప్తి చేశాము. ముఖ్యమంత్రి సీరియస్‌గా స్పందిస్తూ జనవరి 16 నుండి హెల్త్‌కార్డులపై పూర్తిస్థాయిలో వైద్యం చేయాలని, ప్యాకేజీ రేట్లు ఎప్పుడు ఫైనల్ చేసినా జనవరి 16 నుండి పెరిగిన రేట్లు చెల్లిస్తామని, ప్రభుత్వం 200 కోట్లు ఉద్యోగులకు 200 కోట్ల పెట్టుబడితో హెల్త్‌కార్డుపై వైద్యం జరగాలని ఆదేశించారు.



ఐ.వెంకటేశ్వరరావు

జెఏసి సెక్రటరీ జనరల్

ఆంధ్రప్రదేశ్ నెట్‌వర్క్ ఆసుపత్రులలో వైద్యం జరుగుతున్నది. హైదరాబాద్, చెన్నై, బెంగుళూరు ఆసుపత్రులలో హెల్త్‌కార్డుపై వైద్యం నడవడం లేదు. ఈ ఆసుపత్రులలో వైద్యానికి రీయింబర్స్‌మెంట్ పెట్టుకోవాల్సి వస్తుంది. రీయింబర్స్‌మెంట్ 2 లక్షలకు లోబడి చెల్లించబడడం వలన ఉద్యోగులు నష్టపోవడం జరుగుతున్నది. **ఎయిడెడ్, మోడల్‌స్కూల్ టీచర్లకు తక్షణం హెల్త్‌కార్డులు అయినా ఇవ్వాలి లేదా తాత్కాలికంగా రీయింబర్స్‌మెంట్ అయినా వర్తింప చేయాలని మరోసారి స్పష్టం చేయడం జరిగింది.**

జనవరి 13న జరిగిన సమావేశంలోను తదుపరి ఎన్‌టిఆర్ వైద్యసేవ సిఇఓ ఆధ్యక్షత జరిగిన పలు సమావేశాల్లో ఈ విషయం గట్టిగా చెప్పడం జరిగింది. దీనికి సంబంధించి మేనేజ్‌మెంట్ కమిటీ తరపున ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని చెప్పాము. రెండవ దశలో గురుకులాలు, ఎయిడెడ్, మోడల్‌స్కూల్, ప్రభుత్వ రంగ సంస్థల యూనివర్సిటీ, గ్రంథాలయ సిబ్బందికి హెల్త్‌కార్డులు మంజూరు ప్రక్రియ వేగవంతం చేయాలని నొక్కి చెప్పడం జరిగింది. మార్చి 2016కు వీరికి హెల్త్‌కార్డులు యిస్తామని గతంలో హామీ యిచ్చినా అమలు కాలేదు. కర్నూలు, విశాఖపట్నం నగర కార్పోరేషన్ ఉపాధ్యాయులకు హెల్త్‌కార్డులు యిప్పించడం జరిగింది.

**ప్రభుత్వానికి మేనేజ్‌మెంట్ కమిటీ ప్రతిపాదనలు:**

ఇహెచ్ఎస్ మేనేజ్‌మెంట్ కమిటీ మొదటి సమావేశం 6.8.2016న హైదరాబాద్, జాన్‌బాగ్‌లో ఎన్‌టిఆర్ వైద్యసేవా కార్యాలయంలో సిఇఓ డా॥ ఎ.రవిశంకర్ అధ్యక్షతన జరిగింది. ఐదున్నర గంటలు చర్చలు జరిగాయి. కమిటీ చర్చించి రూపొందించిన ఈ క్రింది ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని నిర్ణయించడమైనది.

- ఎయిడెడ్, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు హెల్త్‌కార్డులు ఇవ్వాలి. ఈలోగా తక్షణం మెడికల్ రీయింబర్స్‌మెంట్ వర్తింపజేయాలి.
- గురుకులాలు, ప్రభుత్వరంగ ఉద్యోగులు, గ్రంథాలయ ఉద్యోగులకు హెల్త్‌కార్డులు ఇవ్వాలి.
- హెల్త్‌కార్డులున్న అందరికీ మాస్టర్ హెల్త్‌చెక్‌అప్ ఒకసారి ప్రత్యేక ప్యాకేజీగా అమలు చేయాలి.
- 40 సం॥ వయస్సు దాటినవారికి సం॥నకు ఒకసారి మాస్టర్ హెల్త్‌చెక్‌అప్ అన్ని ప్రైవేట్ నెట్‌వర్కు ఆసుపత్రులలో అనుమతించాలి.
- ఈ సదుపాయం భార్య / భర్త / పెన్షనర్లకు వర్తింపజేయాలి.
- క్రానిక్ వ్యాధులకు 382 ప్రైవేట్ నెట్‌వర్కు ఆసుపత్రులన్నింటిలో వైద్యం అందించాలి.
- ఔట్ పేషెంట్స్‌కు ప్రైవేట్ నెట్‌వర్క్ ఆసుపత్రులలో ఉచిత ఓపి సదుపాయం అనుమతించాలి. పరీక్షలకు సంబంధించిన కో–పేమెంట్ విషయంలో ఏకాభిప్రాయం లేదు. తదుపరి చర్చిద్దామని మెజార్టీ సభ్యులు అభిప్రాయంగా చెప్పారు.
- కర్నాటక, తమిళనాడు, హైదరాబాద్‌లో ప్రముఖ ఆసుపత్రులను ఇహెచ్ఎస్ పథకంలోకి తీసుకురావాలి. ఈ ఆసుపత్రులు పథకంలోకి వచ్చేవరకు మెడికల్ రీయింబర్స్‌మెంట్ అమలు చేయాలి.
- **చెన్నైలోని మధురై, బెంగుళూరులోని వైదేహి ఆసుపత్రులు హెల్త్ కార్డులపై వైద్యానికి అంగీకరించినట్లు సిఇఓ తెలిపారు.**
- మెడికల్ రీయింబర్స్‌మెంట్‌కు ఇహెచ్ఎస్ రేట్లు వర్తింపజేయాలి.
- ఇక మీదట మెడికల్ బిల్లులు డిడిఓల ద్వారా రప్పించుకొని ఎన్‌టిఆర్ వైద్యసేవ ద్వారా ఆన్‌లైన్ పేమెంట్ చేయాలి.
- 1885 ప్రొసీజర్స్ కాకుండా అన్ని వ్యాధులకు హెల్త్‌కార్డులపై వైద్యం చేయాలి. **అన్ని వ్యాధులకు వైద్యం చేయాలని నెట్‌వర్క్ ఆసుపత్రులకు ఆదేశాలు పంపించారు.**
- హెల్త్‌కార్డులు అమలుచేయని ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలి.
- హెల్త్‌కార్డులపై వైద్యం సందర్భంగా ప్రీ ఆథరైజేషన్ తీసివేసి నెంబరు చెబితే వైద్యం అందించాలి.
- సంతాన సాఫల్యానికి హెల్త్‌కార్డు ద్వారా వైద్యం అందించాలి.

# రాష్ట్రస్థాయి మహిళా వర్క్‌షాపు



## ఆంధ్రప్రదేశ్ విమెన్ టీచర్స్ ఫోరం ఏర్పాటు

రాష్ట్రస్థాయి మహిళా టీచర్ల వర్క్‌షాపు ఆగస్టు 28న విజయవాడలో యుటియఫ్ రాష్ట్ర కార్యాలయంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.జయప్రభ అధ్యక్షతన జరిగింది. ఈ వర్కుషాపును యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి ప్రారంభిస్తూ సామాజిక మార్పులు రావాలన్న, అన్ని ఉద్యమాలలో మహిళల భాగ స్వామ్యం పెరగాలని, రోజువారీ విద్యారంగంలో వస్తున్న పరిణామాలను అధ్యయనం చేయాలన్నారు.

నాగార్జున యూనివర్శిటీ ప్రొఫెసర్ అంజిరెడ్డి "కులం-మతం -మహిళలపై ప్రభావం" అనే అంశంపై మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో కులతత్వ, మతతత్వ ధోరణులు కొందరి స్వార్థప్రయోజనాల కు రెచ్చగొడుతున్నారని, జాతీయతా భావాన్ని విస్మరిస్తున్నారని, విశాల అవగాహన టీచర్లుగా అవసరమని అన్నారు.




''పాఠశాల విద్యారంగం- మహిళా టీచర్లు - బాలికా విద్య స్థితి గతుల"పై ఆలిండియా విమెన్ టీచర్స్ ఫోరం జాయింట్ కన్వీనర్ కె.విజయ గౌరి మాట్లాడుతూ విద్య ప్రభుత్వ రంగంలో లేకపోతే వచ్చే నష్టాలను, రాష్ట్రంలో బాలికలు విద్యకోసం ప్రతి పాదనలు - స్థితిగతులను వివరించారు.

యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి. శ్రీదేవి "మహిళా టీచర్లు - ఉద్యమాలలో భాగస్వామ్యం - ఆర్గనైజేషన్ అవగాహన"పై మాట్లాడారు. విద్యారంగంలో అన్ని మేనేజ్‌మెంట్లలో పనిచేస్తున్న మహిళా టీచర్లంతా వారి వారి సమస్యలపై స్పందించి, ఒక వేదికపై సంఘటితం కావాలన్నారు.

యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇప్పటికీ అనేక బంధనాలు, పరిమితులు వెంటాడుతున్నాయని, వాటి నుండి బయట పడాలంటే ఆర్గనైజేషన్ చైతన్యం అవసరమని, అధ్యయనం, పరిశీలన, స్టడీ సర్కిల్స్‌వంటివి దోహదపడతాయని వాటిని అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

అనంతరం విమెన్ టీచర్స్‌ఫోరం జాయింట్ కన్వీనర్ పద్మావతి 18 తీర్మానాలను వర్కుషాపులో ప్రవేశపెట్టారు. ఏకగ్రీవంగా ఆమోదించారు.

ఈ వర్కుషాపులో చర్చించిన అంశాలపై, భవిష్యత్ కార్యాచరణపై 13 జిల్లాల నుండి ప్రతినిధులు మాట్లాడారు. పద్మజ, రామలక్ష్మి (శ్రీకాకుళం), జి.నిర్మల, రోజారమణి (విజయనగరం), విజయకుమారి (విశాఖ), సోనీ (తూర్పు గోదావరి), కనకదుర్గ (పశ్చిమగోదావరి), బేగం (కృష్ణా), రాజసులోచన, జాన్సీపాల్ (ప్రకాశం), అజయ్ సంపత్‌కుమారి (నెల్లూరు), భాగ్యలక్ష్మి (చిత్తూరు), నాగమణి (కర్నూలు), షకీలా బేగం (గుంటూరు) చర్చలలో పాల్గొన్నారు.

**ఏపి ఉమెన్స్ టీచర్సు ఫోరం నూతన కమిటీని ఎన్నుకున్నారు.**

**రాష్ట్ర కన్వీనర్ :** కె.విజయగౌరి

**జాయింట్ కన్వీనర్లు :** బి.శ్రీదేవి, ఎస్.జయప్రభ, సిహెచ్.పద్మావతి, పి.లీల, జి.నిర్మల, ఎన్.అరుణ కుమారి.

**సభ్యులు :** విజయగౌరి (తూర్పుగోదావరి), కనకదుర్గ (పశ్చిమ గోదావరి), బి.ఆదిలక్ష్మి (గుంటూరు), ఎం.మురందరి (చిత్తూరు), జి.నిర్మల (విజయనగరం), ఎస్ఎస్ నాగమణి (విశాఖ), బి.ధనలక్ష్మి (శ్రీకాకుళం), మాధవి (నెల్లూరు), నాగమణి (కర్నూలు), పుష్పలత (కృష్ణా), సరళ (అనంతపురం), రాజ సులోచన (ప్రకాశం), కడప, ఎన్.సుజాత (కెజిబివి), ప్రేమలత (గురుకుల పాఠశాలలు)లతో నూతన కమిటీ ఏర్పడింది.

యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.లీల ఆహ్వానించిన ఈ వర్కుషాపు లో 13 జిల్లాల నుండి 86 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. యుటియఫ్ రాష్ట్ర కోశాధికారి కె. సంజీవరెడ్డి, సహాధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర్లు, ఎస్‌పి మనోహర్ కుమార్, భగీరథి, శాంతి, రవిచంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### SMS Alert

**చందాదారులకు విజ్ఞప్తి :** ఐక్యఉపాధ్యాయ పత్రిక చందాదారులుగా వున్న వారు మీ చందా నంబర్, పేరు, జిల్లా, ఫోన్ నెంబర్ పోస్టుకార్డు / ఇ-మెయిల్ ద్వారా పంపగలరు. ప్రతి నెల పత్రిక 11,12 తేదీలలో పోస్టు అవుతుంది. వెంటనే మీకు మెసేజ్ ఆటో జనరేట్ అయి మీ మొబైల్‌కి మెసేజ్ వస్తుంది. పైన తెలిపిన వివరాలతో పాటు ఒక సంవత్సరం / 5 సం॥ / 10 సం॥ / ఏజెన్సీ ఏదనే వివరం కూడా తెలుపగలరు. **- సంపాదకవర్గం**

# శాసన మండలిలో ప్రజల పక్షాన, ఉద్యోగ, ఉపాధ్యాయుల పక్షాన నినదించిన పి.డి.ఎఫ్ ఎమ్మెల్సీలు

సెప్టెంబరు 8,9,10 తేదీల్లో జరిగిన శాసనమండలి సమావేశాలు హైదరాబాదులో జరిగిన చివరి సమావేశాలు. వీటిని కనీసం 10 రోజులైనా జరిపి, అన్ని ప్రజాసమస్యలు చర్చించి, భావోద్వేగంతో హైదరాబాదుకు వీడ్కోలు పలికేలా ప్రభుత్వం నిర్వహించి వుండాలి. అలాకాక "మూన్నాళ్ళ ముచ్చటగా" జరిపి 'మమ' అన్పించింది. శాసనసభ మూడు రోజుల్లోనూ రెండు గంటలైనా జరగలేదు. శాసన మండలి మాత్రం మూడు దినాలూ అర్ధవంతంగా జరిగింది.

**వి.బాలసుబ్రహ్మణ్యం**
**పిడిఎఫ్ ఎమ్మెల్సీ**

మొత్తం మీద ప్రభుత్వానికి కావలసిన జిఎస్‌టి. బిల్లు ఈ సమావేశాల్లో ఆమోదం పొందింది. ప్రజలు ఆగ్రహంతో డిమాండు చేస్తున్న "ప్రత్యేక హోదా" మాత్రం ప్రత్యేక ప్యాకేజితో సరిపెట్టుకోవాల్సి వచ్చింది.

అయితే పి.డి.ఎఫ్ ఎమ్మెల్సీలు ఈ కొద్దికాలాన్ని కూడా అత్యంత సమర్ధవంతంగా ఉపయోగించుకోగలిగారు. ప్రత్యేక హోదా పై పిడిఎఫ్ సభానేత వి.బాలసుబ్రహ్మణ్యం చేసిన ప్రసంగం ముఖ్యమంత్రి గారిని కూడా ఆకర్షించింది. సమాధానం చెప్పలేని స్థితిని కల్పించింది.

కరువు పై డా॥ గేయానంద్, యండపల్లి శ్రీనివాసులురెడ్డి గార్లు కూడా ప్రభుత్వాన్ని అడుగడుగునా నిలవేశారు. తెలుగుదేశం ప్రభుత్వం వీరి ప్రసంగాల పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీలు కరువు పై ఎలా మాట్లాడతారని ఎదురుదాడికి దిగారు తెలుగు తమ్ముళ్ళు.

**గురుకుల టీచర్ల శిక్షల్ని సహించం**

గురుకుల ఉపాధ్యాయుల్ని, ఉద్యోగుల్ని మానసికహింసకు గురిచెయ్యడం, ఉద్యోగులపై కఠిన శిక్షలకు పూనుకోవడంపై కౌన్సిల్‌లో బాలసుబ్రహ్మణ్యం గారు ఆగ్రహం వ్యక్తంచేశారు. పి.ఆర్.సి లేని, రెగ్యులర్ పే స్కేళ్ళు లేని కాంట్రాక్టు, పార్టు టైం ఉపాధ్యాయులైతే మంచి విద్యనందిస్తారన్నది ప్రభుత్వ పాలసీనా అని ప్రశ్నించారు. వారికి పి.ఆర్.సి. ఎందుకివ్వరని నిలదీశారు. టీచర్ల పై ఇదే వేధింపులు సాగితే తిరుగుబాటు తప్పదని, దానికి తామే నాయకత్వం వహిస్తామని హెచ్చరించడంతో మంత్రి రావెల కిషోర్ బాబు ఇప్పటిదాకా తీసుకొన్న క్రమశిక్షణా చర్యలన్నింటిని పున:పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. (ఆ తర్వాత సాంఘిక సంక్షేమ శాఖ సంఘనాయకుల సస్పెన్షన్లు రద్దయ్యాయి.

**పాఠం చెప్పడంమాని కంప్యూటర్ సెంటర్లలో ఉండమంటారా?**

పాఠశాలల్లో కంప్యూటర్ ఆపరేటర్ల నియామకంపై చర్చ జరిగినప్పుడు ఉపాధ్యాయులకు, హెడ్మాష్టర్లకు ఎన్నిరకాల అంశాల్ని ఆన్ లైన్‌లో అందించాలో చెప్పాల్సిందిగా పి.డి.ఎఫ్ ఎమ్మెల్సీలు డిమాండ్ చేశారు. పాఠాలు చెప్పడం మాని కంప్యూటర్ సెంటర్ల దగ్గర పడిగాపులు కాయాల్సి వస్తోందని వివరించారు. ఇలానే జరిగితే ఫలితాలు దారుణంగా వుంటాయని హెచ్చరించారు. కంప్యూటర్ పరిజ్ఞానం కల్గిన జూనియర్ అసిస్టెంట్ స్థాయి ఉద్యోగిని నియమించి, ఆన్‌లైన్ పనిభారం తగ్గించాలని డిమాండు చేశారు. సి.సి.ఇ. విధానం కూడా శిరోభారంగా మారిందని దీనిని సరళతరం చేయాలని డిమాండు చేశారు. త్వరలో కంప్యూటర్ ఆపరేటర్లను నియమిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. (ఇలాంటి హామీలు మామూలే) కానీ మరునాడు విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆదిత్యనాథ్ దాస్ గారు దీన్ని తప్పకుండా సమీక్షిస్తామని, జంబ్లింగ్ విధానంతో మూల్యాంకనం చెయ్యడాన్ని నిలుపదల చేస్తామని పి.డి.ఎఫ్. ఎమ్మెల్సీలకు హామీ ఇచ్చారు.

**మున్సిపల్ టీచర్ల పిఎఫ్, సర్వీసు రూల్సు ఎప్పుడిస్తారు?**

బొబ్బిలి మున్సిపాలిటీలోని ఉపాధ్యాయుల పి.ఎఫ్. నిధుల గల్లంతు పై పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఎంవియస్ శర్మ గారి ప్రశ్న పై జరిగిన చర్చలో మున్సిపల్ ఉపాధ్యాయుల జిపిఎఫ్ సమస్య ముందుకొచ్చింది. వేతనాలు 101 పద్దు క్రింద ఇస్తున్నా, ఆర్ధిక శాఖ, అకౌంటెంట్ జనరల్ గారు తమకు అభ్యంతరములేదని తెలిపినా ఫైలు కదలడం లేదని మంత్రి నారాయణ గారి దృష్టికి పి.డి.ఎఫ్. ఎమ్మెల్సీలు తెచ్చారు. అలాగే సర్వీసు రూల్సు ఫైలు రెండు నెలల నుండి మంత్రి వద్దనే వుందని, ఎప్పుడు దీనికి మోక్షం వస్తుందని ప్రశ్నించారు. విద్యాశాఖకు, మున్సిపల్ శాఖకు సంబంధం లేనందువల్ల పండితుల అప్‌గ్రేడేషన్ నుండి కొత్త పాఠశాలల ఏర్పాటు దాకా ప్రతిదీ సమస్యగా మారుతోందని వివరించారు.

మంత్రి నారాయణ గారు దీనికి జవాబిస్తూ ఆర్థికశాఖతో చర్చించి దీన్ని స్వయంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సర్వీసు రూల్సు కూడా త్వరగా ఫైనల్ చేస్తామన్నారు.

## సిపియస్‌పై ముఖ్యమంత్రితో భేటీ
## పిడిఎఫ్ ఎమ్మెల్సీలకు మంత్రి హామీ

శాసనమండలిలో 9వ తేదీ సిపియస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చెయ్యాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీ డా॥ గేయానంద్ వాయిదా తీర్మానం ప్రవేశపెట్టగా పి.డి.ఎఫ్. ఎమ్మెల్సీలందరూ ఈ విషయమై ప్రభుత్వం నుంచి స్పష్టమైన ప్రకటన వచ్చేదాకా సభా కార్యక్రమాలు వాయిదావేయాలని పట్టుపట్టారు. గత సమావేశాల్లో క్యాబినేట్‌లో ఈ విషయం చర్చిస్తామని స్వయంగా ఆర్థికశాఖా మంత్రి పి.డి.ఎఫ్. ఎమ్మెల్సీలకు హామీ ఇచ్చారని, అది ఏమైందని వారు ప్రశ్నించారు. సి.పి.యస్. విధానం ప్రవేశ పెట్టిన తర్వాత 20 మందికి పైగా మరణించారని కనీసం గ్రాట్యుటీ కూడా లేక ఈ కుటుంబాలన్నీ వీధిన పడ్డాయని, తెలుగుదేశం ప్రభుత్వం ఒక పాలసీ నిర్ణయం తీసుకొని సి.పి.యస్. రద్దుచేయాలని లేకుంటే ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గపు ఆగ్రహం చవిచూడాల్సివస్తుందని హెచ్చరించారు.

దీనితో దాదాపు అరగంటసేపు సభ స్తంభించింది. అప్పటి దాకా మౌనం వహించిన ఇతర ఎమ్మెల్సీలు కూడా నోరు విప్పక తప్పలేదు. సభాపతి చక్రపాణిగారు జోక్యం చేసుకొని గత సమావేశంలో కూడా ఇది చర్చకు వచ్చిందని, సభలో తీవ్ర ప్రతిష్టంభన ఏర్పడిందని దీనిపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు.

దీంతో ప్రభుత్వం దిగివచ్చింది. ప్రభుత్వ పక్షాన సమాచార సాంకేతికశాఖామాత్యులు పల్లె రఘునాధ రెడ్డిగారు హామీ ఇస్తూ త్వరలో ముఖ్యమంత్రిగారితో ఎమ్మెల్సీల సమావేశం ఏర్పాటు చేస్తామని, దానికి తాను బాధ్యత వహిస్తానని ప్రకటించారు.

# ముఖ్యమైన ప్రాతినిధ్యాలు

### పండిట్స్, పిఇటి పోస్టుల అప్‌గ్రేడేషన్

ఉపాధ్యాయ ఉద్యమం సుదీర్ఘ పోరాట ఫలితంగా పండిట్స్ 1450, పిఇటి 1200 పోస్టులు అప్‌గ్రేడ్ చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు 144,తేది:02.08.2016ను ఆర్థికశాఖ ఉత్తర్వులు విడుదల చేసింది. మొదటి దశలో ఈ పోస్టులు 200లు ఆపై విద్యార్థులు గల ఉన్నత పాఠశాలలకు కేటాయించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఈ పోస్టులు అన్ని జిల్లాలకు సమాన ప్రాతిపదికన పంపిణీ చేయాలని, పాఠశాలలకు కేటాయిస్తూ ఉత్తర్వులిప్పించాలని పాఠశాల విద్యా డైరెక్టర్‌కు యుటియఫ్ తరపున విజ్ఞప్తి చేయడమైనది. అయితే ఆర్థికశాఖ మంజూరు ఉత్తర్వులపై విద్యాశాఖ ఉత్తర్వులు విడుదల చేయలేదు. ఈ పోస్టులలో మున్సిపల్ పాఠశాలలకు కొన్నింటిని కేటాయించాలని వచ్చిన విజ్ఞప్తులపై విద్యాశాఖ నేటికి నిర్ణయం తీసుకోలేదు. ఆగస్టు 30వ తేదీన ఫ్యాప్టో కార్యవర్గ సమావేశంలో జిల్లాపరిషత్, ప్రభుత్వ, మున్సిపల్ పాఠశాలలకు రేషియో ప్రకారం మంజూరు చేయాలని ఫ్యాప్టో తరపున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలని నిర్ణయించడం జరిగింది. ప్రభుత్వానికి లేఖ ఇవ్వడమైనది.

### అంతర్ రాష్ట్ర బదిలీలకు అనుమతించాలి

భార్యాభర్తలు, లోకల్ క్యాడర్ ఉద్యోగుల పరస్పర బదిలీలు, రాష్ట్ర కేడర్ ఉద్యోగుల పరస్పర బదిలీల కొరకు విధివిధానాలు రూపొందించి నివేదిక సమర్పించాలని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ప్రభుత్వ ప్రధానకార్యదర్శులు ఎస్.పి.టక్కర్, రాజీవ్‌శర్మలు ఆఫీసర్స్ కమిటీ ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయ భార్యాభర్తలకు, పరస్పర బదిలీలు వర్తింపచేయాలని, వీటితోపాటు అంతర్‌రాష్ట్ర రిక్వెస్ట్ బదిలీలకు కూడా అవకాశం కల్పించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి విజ్ఞప్తి చేయడమైనది.

ఐ.వెంకటేశ్వరరావు
రాష్ట్రఅధ్యక్షులు

### నగదు రహిత వైద్యం నిరాకరిస్తే చర్యలు

**- సిఇఓ ఎన్‌టిఆర్ వైద్యసేవా ట్రస్టు**

ప్రైవేట్ నెట్‌వర్క్ ఆసుపత్రులలో హెల్త్‌కార్డులపై వైద్యాన్ని నిరాకరిస్తున్నారని, నగదు వైద్యం చేయించుకోవాలని వత్తిడి చేస్తున్నారని దీనిపై చర్యలు తీసుకోవాలని ఎన్‌టిఆర్ వైద్యసేవా సిఇఓకు విజ్ఞప్తి చేశాము. ఉద్యోగుల ఆరోగ్య బీమా పథకం అమలులో కొన్ని నెట్‌వర్కు ఆసుపత్రులు హెల్త్‌కార్డులపై నగదు రహిత వైద్యం నిరాకరిస్తున్నట్లు ఉద్యోగ సంఘాల నుండి విజ్ఞప్తులు వచ్చాయని, వైద్యం నిరాకరిస్తే తీవ్రమైన చర్యలు తీసుకొంటామని డా॥ఎన్‌టిఆర్ వైద్యసేవాట్రస్టు ముఖ్యకార్య నిర్వాహణాధికారి డా॥ ఎ.రవిశంకర్ ఒక సర్క్యులర్ ద్వారా తెలియచేశారు.

ఆమేరకు వైద్య పర్యవేక్షకులకు, మేనేజింగ్ డైరెక్టర్లకు, నెట్‌వర్క్ ఆసుపత్రుల సిఇఓలకు, జిల్లా కోఆర్డినేటర్లకు సర్యులర్‌ను పంపించారు. ఎన్‌టిఆర్ వైద్యసేవ జిల్లా కోఆర్డినేటర్లు ఉద్యోగుల ఆరోగ్య పథకం అమలుకు సంబంధించి జిల్లాలో ఉద్యోగ సంఘాలు మరియు వైద్యపర్యవేక్షకులు, మేనేజింగ్ డైరెక్టర్లు, నెట్‌వర్క్ ఆసుపత్రుల సిఇఓలతో ప్రతినెలా సమీక్షా సమావేశాలు నిర్వహించి 'ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని' సమర్థవంతంగా నిర్వహించాలని సర్క్యులర్‌లో ఆదేశించారు.

### స్కూల్ అసిస్టెంట్లకు ఆన్‌లైన్ పరీక్ష విరమించాలి

**- యుటియఫ్**

నేషనల్ సర్వేలలో వెనకబడ్డామని టీచర్లకు ఆన్‌లైన్ పరీక్ష పెట్టడం విరమించుకోవాలని యుటియఫ్ తరపున విజ్ఞప్తి చేశాము.

విద్యాహక్కు చట్టానికి విరుద్ధంగా సెక్షన్‌కి 60 మంది విద్యార్థులతో పాఠశాలలు నడుపుతూ సిసిఇ మోడల్ ప్రయోగాలు చేసి సర్వేల్లో వెనుకబడ్డామంటూ ఇప్పుడు టీచర్లకు పరీక్ష పెట్టడం ప్రభుత్వ లోపాన్ని ఉపాధ్యాయుల మీద నెట్టడానికే. ఇప్పటికే ఉన్న విద్యార్థులకు మీడియం తగినంత మంది టీచర్లు లేరని అనేక సర్వేలు చెబుతున్నాయి. టెలీకాన్ఫరెన్స్ ట్రైనింగ్‌లు ఉపాధ్యాయులకు ఏమాత్రం ప్రయోజనాన్ని ఇవ్వలేదు. ఆన్‌లైన్ పరీక్ష రాసేటువంటి కంప్యూటర్ పరిజ్ఞానం కొంతమందికి ఉండే అవకాశం లేదు. ప్రభుత్వమే పరీక్ష పెడుతూ 300 రూపాయల ఫీజు వసూలు చేయడం సరియైందికాదు. వెంటనే పరీక్ష ఉపసంహరించుకొని నూతన బోధన విధానాల మీద సెలవు రోజుల్లో ట్రైనింగ్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశాము.

### స్కూల్ అసిస్టెంట్లకు టిఎన్ఐటి పరీక్ష రద్దు చేయాలి

స్కూల్ అసిస్టెంట్లకు సంబంధిత సబ్జెక్టులలో కంటెంట్ బోధన పద్ధతులు, కంప్యూటర్ సామర్థ్యాలు పరీక్షించాలని ట్రైనింగ్ నీడ్స్ ఐడెంటిఫికేషన్ టెస్ట్ (టిఎన్ఐటి) ఆన్‌లైన్‌లో నిర్వహించడాన్ని రద్దు చేయాలని ఫ్యాప్టో తరపున విద్యాశాఖ మంత్రిని కలిసి విజ్ఞప్తి చేయగా ఆమేరకు టెస్ట్ వాయిదా వేయడమైనది.

### ఎయిడెడ్ విద్యార్థులకి ఉచిత దుస్తులు పంపిణీ చెయ్యాలి

ఎయిడెడ్ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచిత దుస్తులు పంపిణీ చేయాలని పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ఆదిత్యనాథ్‌దాస్‌కు ఆగస్టు 24న విజ్ఞప్తి చేయడమైనది. గత విద్యా సంవత్సరం యుటియఫ్ విజ్ఞప్తి మేరకు ఎయిడెడ్ విద్యా సంస్థల విద్యార్థులకు ఉచిత దుస్తులు పంపిణి చేశారని, ఈ సంవత్సరం దుస్తుల పంపిణీ నిలుపుదల చేశారని చెప్పడం జరిగింది. ఎయిడెడ్ విద్యా సంస్థల్లో చదివే విద్యార్థులు పేద తరగతికి చెందిన వారని, ఎయిడెడ్ విద్యార్థులపట్ల వివక్షత సరికాదని, అందరితోపాటు వీరికి కూడా ఉచిత దుస్తులు పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేయగా తగుచర్యలు తీసుకుంటామని చెప్పారు.

### సిపిఎస్ ఉద్యోగులకు గ్రాట్యుటీ, పెన్షన్ అమలు చేయాలి

నూతన పెన్షన్ పథకంలోనున్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు మరణించిన లేదా ఇన్‌వాలిడేషన్‌పై రిటైర్ కాబడిన వారికి నుండి పాత పెన్షన్ నిబంధనల మేరకు గ్రాట్యుటీ, పెన్షన్ చెల్లింపు చేయాలని మెమో 38 తేది:05.05.2009లో పేర్కొన్నది. ఈ ఉత్తర్వులనే అమలు చేయాలని ఆర్‌సి.నం.7/5/2012,తేది:26.08.2016 ద్వారా మరోసారి స్పష్టం చేసింది.

రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ ఆదేశాల అమలుకు 08.03.2010లో ఉత్తర్వులిచ్చి జి.ఓ.ఎం.ఎస్.నెం.62, తేది:7.3.14 ద్వారా నిలుపుదల చేసింది.

కావున కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విధంగా మరణించిన లేదా ఇన్‌వాలిడేషన్‌పై రిటైర్ కాబడిన నూతన పెన్షన్ స్కీం ఉద్యోగులకు పాత పెన్షన్ నిబంధనల ప్రకారం గ్రాట్యుటీ, పెన్షన్ చెల్లించాలని ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శికి విజ్ఞప్తి చేశాము.

### అంతర్‌జిల్లా బదిలీ ఉపాధ్యాయుల జీతాల చెల్లింపుకు కృషి

2016 మే 31న బదిలీ కాబడిన అంతర్‌జిల్లా ఉపాధ్యాయుల బదిలీ ఉత్తర్వులలో ఆర్థికశాఖ అనుమతిని పేర్కొననందున గత మూడు నెలల జీతాలు చెల్లింపును జిల్లా ట్రెజరీ అధికారులు నిలుపుదల చేశారని, ఆర్థిక శాఖ అనుమతిని పేర్కొంటూ తిరిగి ఉత్తర్వులిప్పించాలని పాఠశాల విద్యా శాఖ ముఖ్యకార్యదర్శి ఆదిత్యనాథ్‌దాస్‌కు ఆగస్టు 23న విజ్ఞప్తి చేయడమైనది. యుటియఫ్ ప్రాతినిధ్యం మేరకు జీతాలు చెల్లింపుకు సవరణ ఉత్తర్వులు యిస్తూ డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీ & అకౌంట్స్, పాఠశాల విద్యా కమీషనర్‌లకు సెప్టెంబర్ 2న ఆదేశాలు యిచ్చారు.

# ఎస్‌ఎస్‌సి మోడల్ టెస్ట్ పేపర్ల రచయితల అభినందన సభ

యుటియఫ్ ప్రచురణల కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 28న ఎస్‌ఎస్‌సి మోడల్ టెస్ట్ పేపర్ల రచయితల అభినందన సభ యుటియఫ్ రాష్ట్ర కార్యాలయం విజయవాడలో జరిగింది. సభకు ప్రచురణల కమిటీ చైర్మన్ ఎన్.తాండవ కృష్ణ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పిడిఎఫ్ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వర రావు పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ విద్యారంగ సంస్కరణల పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నా యన్నారు. సంస్కరణలు ప్రభుత్వ విద్యా రంగాన్ని, ప్రభుత్వ విద్యా సంస్థలను ప్రోత్సహించేలా ఉండా లన్నారు.



యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు ప్రసంగిస్తూ కేంద్ర ప్రభుత్వం విడుదలచేసిన జాతీయ విద్యా విధానం ముసాయిదా కార్పొరేటీకరణను ప్రోత్సహించేలా ఉందన్నారు. విద్యాహక్కు చట్టం లోని పలు అంశాలను ఈ ముసాయిదా విస్మరించిందన్నారు. రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి ప్రసంగిస్తూ పరీక్షా విధానంలో వస్తున్న సంస్కరణలు, సిసిఇ పరీక్షా విధానం ఉపాధ్యాయులను, విద్యార్థులను గందరగోళ పరుస్తున్న దన్నారు. విద్యార్థి, ఉపాధ్యాయ నిష్పత్తి పరిమితంగా ఉన్నప్పుడే అమలు సాధ్యమవుతుం దన్నారు. దశాబ్దాల తలరబడి యుటియఫ్ రూపొందిస్తున్న మోడల్ టెస్ట్ పేపర్లు విద్యార్థుల అభిమానాన్ని చూరగొంటున్నా యన్నారు.

కార్యక్రమంలో ప్రచురణల కమిటీ కన్వీనర్ వై.నాగభూషణరావు ప్రచురణల కమిటీ నివేదికను ప్రవేశపెట్టారు. అనంతరం మోడల్ పేపర్ల రచయితలను జ్ఞాపికలతో సత్కరించారు. రాష్ట్ర ఆఫీసు బేరర్లు, ప్రచురణల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### సమ్మెటీవ్ పరీక్షలకు ఫీజు వసూలు చేయరాదు

జిల్లా పరిషత్, ప్రభుత్వ పాఠశాలలు మినహా ఇతర మేనేజ్‌మెంట్ పాఠశాలల విద్యార్థుల నుండి ఎస్-1, ఎస్-2, ఎస్-3 పరీక్షలకు 80 రూపాయలు ఫీజు వసూలుచేయాలని కొందరు డిఇఓలు ఆదేశాలు ఇచ్చారు. విద్యాహక్కు చట్టం నిర్దేశం ప్రకారం 1 నుండి 8వ తరగతి వరకు ఏ విధమైన ఫీజులు వసూలు చేయరాదని ఎస్‌పిడి ఎస్ఎస్ఎ వారికి విద్యాశాఖ డైరెక్టర్‌కు విజ్ఞప్తి చేయడం జరిగింది.

### యోగాలో ఆధ్యాత్మిక ప్రమేయం తొలగించాలి.

పాఠశాలల్లో, జూనియర్ కాలేజీల్లో విద్యార్థులకు నిర్వహించ దలచిన యోగా తరగతుల నిర్వహణకు పతాంజలి యోగాపీఠ్, బ్రహ్మకుమారీస్, ఇషాఫౌండేషన్ వంటి ఆధ్యాత్మిక సంస్థలను వినియోగించుకోవాలని విద్యాశాఖ ఇచ్చిన సవరణ ఉత్తర్వులను రద్దు చేయాలని ఆగస్టు 16న విద్యాశాఖ కార్యదర్శి, డైరెక్టర్‌కు విజ్ఞప్తి చేయడమైనది.

అన్ని మతాలకు చెందిన విద్యార్థులుండే విద్యాలయాల్లో ఆధ్యాత్మిక సంస్థల ద్వారా యోగా తరగతులు నిర్వహించడం విరమించుకోవాలని, యోగా శారీరక వ్యాయామంగా, మానసిక ప్రశాంతత ఇచ్చేదిగా శాస్త్రీయంగా వుండాలని, మతభావనలను చొప్పించరాదని చెప్పాము. వ్యాయామ విద్యకు తగినంతమంది పిఇటి, ఫిజికల్ డైరెక్టర్లను నియమించి వారి ద్వారా యోగా తరగతులు నిర్వహించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాము. దీనిపై విద్యాశాఖ కార్యదర్శి క్యాబినెట్ తీర్మానం మేరకు ఈ సవరణ ఉత్తర్వులిచ్చామని మన సంఘం ప్రతిపాదనలు ప్రభుత్వానికి తెలియజేస్తామన్నారు.

### సెలవు దినాల్లో కాంపిటిషన్స్ రద్దు చేయాలి

కృష్ణా పుష్కరాలు జరిగే 12 రోజులు రాష్ట్ర వ్యాపితంగా అన్ని ఉన్నత పాఠశాలల్లో కాంపిటిషన్స్ నిర్వహించాలనే విద్యాశాఖ ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలి. 12వ తేదీ వరలక్ష్మి వ్రతం, 13వ తేదీ రెండవ శనివారం, 14 ఆదివారం, 15 స్వాతంత్ర్య దినోత్సవం, 18 శ్రావణ పూర్ణిమ ప్రభుత్వ సెలవులు / ఆప్షనల్ సెలవులుగా వున్నాయి. ఈ సెలవుల్లో కాంపిటేషన్స్‌కోసం పాఠశాలలు పనిచేయాలనడం విడ్డూరంగా వుందని, ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాము.

### గురుకుల సిబ్బందికి 60 సంవత్సరాల పదవి విరమణ ఉత్తర్వులు అబియన్స్

**- యుటియఫ్ ఖండన**

గురుకులాల (రెసిడెన్సియల్, సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్) ఉపాధ్యాయులు, సిబ్బందికి 60 సంవత్సరాల పదవి విరమణ వయస్సు వర్తింపచేస్తూ ఇచ్చిన ఉత్తర్వులు అబియన్స్‌లో పెడుతూ జి.ఓ.96, తేది:01.09.2016 విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ఆదిత్యానాథ్‌దాస్ ఉత్తర్వులు విడుదల చేయడాన్ని యుటియఫ్ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాము.

ఎపిజెఎసి తరపున, గురుకుల ఐక్యవేదిక తరపున అనేక ప్రాతినిధ్యాల తదుపరి పదవి విరమణ వయస్సు 60 సంవత్సరాలు వర్తింపజేశారని ఈరోజు విడుదల చేసిన ఉత్తర్వుల రద్దు చేయాలని డిమాండ్ చేశాము.

### మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు పిఆర్‌సి అమలు చేయాలి

మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు పిఆర్‌సి అమలు చేయాలని, డిఏ చెల్లించాలని ఆర్థికమంత్రి, ఆర్థికశాఖ అధికారులకు పలుమార్లు విజ్ఞప్తి చేశాము. అందరికీ పిఆర్‌సి అమలుకు విధాన నిర్ణయం తీసుకొన్నామని ఆ మేరకు అనుమతి యిస్తామని ఆర్థికశాఖ కార్యదర్శి తెలిపారు. సర్వీస్ రూల్స్ విడుదల చేయాలని, హెల్త్‌కార్డులు యిప్పించాలని విద్యాశాఖ అధికారులకు ఎంఎస్‌టిఎఫ్, యుటియఫ్ నాయకులు విజ్ఞప్తి చేశారు.

# యుటియఫ్ ఆవిర్భావ దినోత్సవాలు

**2016 ఆగస్టు 10న ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల, పట్టణ కేంద్రాలలో పతాకావిష్కరణ కార్యక్రమాలు, సభలు, సమావేశాలు ఘనంగా జరిగాయి.**

**శ్రీకాకుళం జిల్లా**

యుటియఫ్ 43వ ఆవిర్భావ దినోత్సవం శ్రీకాకుళం యుటియఫ్ జిల్లా కార్యాలయంలో జరిగింది. యుటియఫ్ పతాకాన్ని రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ ఆవిష్కరించారు. గిరిధర్ ప్రసంగిస్తూ అవినీతి, అక్రమాలకు వ్యతిరేకంగా ఉపాధ్యాయ సంక్షేమానికి నికరంగా కృషి చేస్తున్న యుటియఫ్, సామాజిక స్పృహ కలిగిన సంఘంగా సామాజిక రుగ్మతలపై పోరాడేందుకు కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి చౌదరి రవీంద్ర ప్రసంగిస్తూ హక్కులు – బాధ్యతలు రెండు నేత్రాలుగా ఉపాధ్యాయ, విద్యారంగ సంక్షేమం కోసం పనిచేస్తున్న సంఘం యుటియఫ్ అని కొనియాడారు.

యుటియఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎస్.కిషోర్‌కుమార్ ప్రసంగిస్తూ లక్ష సభ్యత్వాలు కలిగి, ఐదుగురు ఎమ్మెల్సీలు కలిగి నిరంతర పోరాటాలు చేస్తున్న సంఘం యుటియఫ్ అని తెలిపారు.

యుటియఫ్ జిల్లా కార్యదర్శి యండ ఉమాశంకర్ మాట్లాడుతూ ప్రభుత్వం సిపిఎస్ రద్దు చేయాలని, పిఆర్‌సి అరియర్స్, డిఏ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో శ్రీకాకుళం నగర అధ్యక్షులు తాండ్ర రామారావు, లావేరు నాయకులు పి.శ్యామలరావు, ఉషారాణి, శ్రీకాకుళం రూరల్ అధ్యక్షులు తాండ్ర రామారావు తదితరులు పాల్గొన్నారు.

**పొందూరు :**



యుటియఫ్ 43వ ఆవిర్భావ దినోత్సవం పొందూరు మండలం, పిల్లల వలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా జరిగింది. కార్యక్రమానికి హెచ్‌ఎం జి.కృష్ణకుమారి అధ్యక్షత వహించారు. యుటియఫ్ పతాకాన్ని సీనియర్ ఉపాధ్యాయులు అరసవెల్లి శ్రీరామ మూర్తి ఆవిష్కరించారు.

యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ ప్రసంగిస్తూ అన్ని ప్రాంతాల, యాజమాన్యాల, కేడర్ల ఉపాధ్యాయుల సంక్షేమం కోసం, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కోసం చారిత్రాత్మకంగా 1974 ఆగస్ట్ 10న యుటియఫ్ ఆవిర్భవించిందని తెలిపారు. "హక్కులు–బాధ్యతలు' రెండు నేత్రాలు అని తెలిపారు. సామాజిక స్పృహతో సామాజిక సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా అకడమిక్ సెల్ నాయకులు సీపాన నర్సింహమూర్తి పిల్లల వలస ఉన్నత పాఠశాల యుటియఫ్ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు పివిడి ప్రసాద్, పి.లక్ష్మణరావు, యుటియఫ్ నాయకులు డి.పెంటయ్య, ఎస్.శ్రీనివాసరావు, ఎన్.రవిబాబు, సిహెచ్ లీలావతి కుమారి, బి.లావణ్య, బి.వెంకటరావులు పాల్గొన్నారు.

**విజయనగరం జిల్లా**

**గరివిడి :**



యుటియఫ్ ఆవిర్భావ దినోత్సం సందర్భంగా యుటియఫ్ పతాక ఆవిష్కరణ మరియు ప్రతిజ్ఞ కార్యక్రమాలను గరివిడి ఎంఆర్‌సి కార్యాలయం వద్ద నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యం.కృష్ణారావు యుటియఫ్ జెండాను ఆవిష్కరించారు. యుటియఫ్ పోరాట ఫలితాలను వివరించడం జరిగింది. జిల్లా కార్యదర్శి మీసాల అప్పలనాయుడు, బి.రాజశేఖర్, రఘునాథరాజు, జి.రాజారావు తదితరులు పాల్గొన్నారు.

**తూర్పుగోదావరి జిల్లా**

యుటియఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆగస్టు 10న జిల్లాలోని 54 కేంద్రాలలో యుటియఫ్ జిల్లా, డివిజన్, పట్టణ, మండల శాఖల ఆధ్వర్యంలో పతాకావిష్కరణ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. జిల్లా కేంద్రం కాకినాడలో యుటియఫ్ హోంవద్ద జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజు యుటియఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లా గౌరవాధ్యక్షులు జి.ప్రభాకరవర్మ, కార్యదర్శులు చక్రవర్తి, చలపతి, సిహెచ్.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

మిగిలిన అన్ని కేంద్రాలలో జిల్లా ఆఫీస్ బేరర్లు, కుటుంబ సంక్షేమ పథకం కార్యదర్శులు, డైరెక్టర్లు పాల్గొని పతాకావిష్కరణలు చేశారు. స్థానిక శాఖలు కార్యక్రమాలు నిర్వహించారు.

**కాకినాడ టౌన్ :**



యుటియఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాకినాడ నగర శాఖ ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద యుటియఫ్ పతాకావిష్కరణ జరిగింది. సీనియర్ నాయకులు విడిఎన్ త్రిమూర్తులు పతాకాన్ని ఆవిష్కరించారు. కుటుంబ సంక్షేమ పథకం జిల్లా కార్యదర్శి సిహెచ్‌వి రమణ, సీనియర్ నాయకులు బుర్రా సత్యనారాయణ, ఎండి రబ్బానీ తదితరులు మాట్లాడారు. అవినీతిపై రాజీలేని పోరాటానికి పునరంకితమవుతామని పాల్గొన్న ఉపాధ్యాయులందరూ ప్రతినబూనారు. ఈ కార్యక్రమం నగర శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జెవివి సుబ్బారావు, ఆర్.సూర్యచక్రం ఆధ్వర్యంలో జరిగింది.

**రాజోలు :**



యుటియఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని రాజోలు మండలశాఖ ఆగస్టు 10న నిర్వహించింది. మండల శాఖ గౌరవాధ్యక్షుడు నగరం పుల్లయ్య, సీనియర్ కామ్రేడ్ మోటూరి సుబ్బారావులు యుటియఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. సీనియర్ నాయకుల త్యాగాలను, వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు ఉండవల్లి శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి కడలి రామ్ కుమార్, అడబాల కాశీ విశ్వేశ్వరరావు, సిహెచ్ దుర్గాప్రసాద్, బిళ్ళ రాచయ్య, రేకపల్లి నాగేశ్వరరావు, గటిగంటి శ్రీనివాస్, జె.తాతారావు, కె.రామదుర్గారావు, కెవివి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**ప్రత్తిపాడు :**

స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో యుటిఫ్ ఆవిర్భావ దినోత్సవం జరిగింది. యుటియఫ్ జిల్లా కార్యదర్శి ఐ.ప్రసాదరావు యుటియఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ప్రసాదరావు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యమ చరిత్రలో యుటియఫ్ పోరాట స్ఫూర్తిని, ఉపాధ్యాయ సమస్యలపై స్పందించిన తీరును వివరించారు. కార్యక్రమంలో యుటియఫ్ గౌరవాధ్యక్షుడు చెరుకూరి చిన సత్యనారాయణ, అధ్యక్ష కార్యదర్శులు శింగిలిదేవి చిట్టిబాబు, రాపర్తి రామలింగేశ్వరరావు, ఎంవి రమణ, ఎస్వీ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**జగ్గంపేట :**

యుటియఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లాలో తొలి మండల యుటియఫ్ కార్యలయ భవన ప్రారంభోత్సవం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జెడ్‌పిటిసి సభ్యులు జ్యోతుల నవీన్ కుమార్, వైస్ యంపిపి మారిశెట్టి భద్రం ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు డివి రాఘవులు, టి.కామేశ్వరరావు, జిల్లా కార్యదర్శులు పి.నాగేశ్వరరావు, వి.చంద్రశేఖరరావు, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ తోలేటి సూర్యనారాయణ, మండల శాఖ బాధ్యులు పివివి సత్యనారాయణ, ఎంవి సాయిరామ్ తదితరులు పాల్గొన్నారు.

**మామిడికుదురు :**



యుటియఫ్ 43వ అవతరణ దినోత్సవం సందర్భంగా మామిడికుదురు మండల విద్యా వనరుల కేంద్రం వద్ద యుటియఫ్ పతాకాన్ని సీనియర్ కార్యకర్త డి.కృష్ణంరాజు ఆవిష్కరించారు. ఉద్యమ గేయాన్ని ఆర్.నాగేశ్వరరావు, ఎ.కొండయ్య, కె.శ్రీనివాసు బృందం ఆలాపించారు. డి.కృష్ణంరాజు మాట్లాడుతూ యుటియఫ్ ఆవిర్భవించినప్పటి నుండి 42 సం॥ల కాలంలో ఉపాధ్యాయులకు ఎన్నో రాయితీలు, సదుపాయాలు సమకూర్చిందని, వాటిని నిలబెట్టుకోవడానికి మరిన్ని ఉద్యమాలు నిర్వహించాలని సందేశమిచ్చారు. ఎన్ఎస్ హుస్సేన్ మాట్లాడుతూ ఉపాధ్యాయులను విద్యా బోధన ప్రశాంత వాతావరణంలో చేసుకునే పరిస్థితులు పాఠశాలలో లేవని, ఆ పరిస్థితులు ప్రభుత్వం కల్పించాలని, రికార్డుల పనిభారం తగ్గించాలని అన్నారు. కె.సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకోవడానికి సమాజంలో అన్ని వర్గాలు ఉద్యమించాలని అన్నారు.

వై.నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఆవిర్భావ దినోత్సవానికి మండల విద్యాశాఖాధికారి పివివి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరుకాగా ఎస్ఎం ఆలీషా, ఎ.కొండయ్య, టిఆర్‌కె గణపతిరావు, కె.శ్రీనివాసు, బి.పెద్దిరాజు, డి.సత్యనారాయణ, పడగా సత్తిబాబు, ఎం.లక్ష్మీనారాయణ, సిహెచ్.కేశవరావు, పిఎస్ సాయిబాబు, డిఆర్‌కె వర్మ, జి.సాయిబాబా (సిహెచ్ఎం), కె.వెంకటేశ్వర్లు, కె.నరసింహారావు సందేశాలివ్వగా 45మంది ఉపాధ్యాయులు హాజరయ్యారు.

**పశ్చిమగోదావరి జిల్లా**

**భీమవరం :**

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని ప్రైవేటీకరిస్తున్న నేపథ్యంలో ఉపాధ్యాయ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేసుకోవలసిన అవసరం ఉందని యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపీమూర్తి అన్నారు. యుటియఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భీమవరంలోని యుటియఫ్ డివిజన్ కార్యాలయం వద్ద సంఘ పతాకాన్ని బి.గోపీమూర్తి ఆవిష్కరించి ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ అమరజీవులు వెంకటస్వామి, రామిరెడ్డి ఆశయాల బాటలో నడిచి విద్యారంగ సక్షేమం కోసం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నేటితరం ఉపాధ్యాయులందరూ కృషి చేయాలన్నారు. విద్యారంగంలో వస్తున్న సంస్కరణలు ప్రాథమిక విద్యారంగాన్ని బాగా బలహీనపరిచిందన్నారు. దీనికి వ్యతిరేకంగా ఉపాధ్యాయులందరూ ఉద్యమాలలో పాల్గొని ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలన్నారు.




ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు ఎంఐ విజయకుమార్, పి.సీతారామరాజు, రాష్ట్ర కౌన్సిలర్ సిహెచ్.పట్టాభిరామయ్య, ఆడిట్ కమిటీ సభ్యులు పి.శ్రీనివాసరాజు, పిఎస్ విజయరామరాజు, సుధాకర్, మల్లుల శ్రీనివాస్, ఇపిసి సురేష్, ఎం.వెంకటేశ్వరరావు, బి.నాగబాబు, నాగేశ్వరరావు, సత్తిబాబు, వామనమూర్తి, గణపతిరావు, చంద్రరావు, పద్మాజీ, సత్యస్వరూప్, ప్రేమరాజు, బుచ్చిరాజు, శ్యామలరావు, రతన్ తదితరులు పాల్గొన్నారు.

### కృష్ణా జిల్లా

**నాగాయలంక :**



అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహలు మూడు ఆశయాలుగా విద్యారంగ పరిరక్షణ కోసం, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పాటు పడుతూ నవ్యాంధ్రప్రదేశ్‌లోనే అగ్రగామిగా ఉన్న ఏకైక సంఘం యుటియఫ్ అని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజి గోపాలకృష్ణ పేర్కొన్నారు. 43వ యుటియఫ్ సంఘ ఆవిర్భావ దినోత్సవం స్థానిక యుటియఫ్ కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ కార్యకర్త తలశిల రంగారావు పతాకాన్ని ఆవిష్కరించి వ్యవస్థాపకులైన అప్పారి వెంకటస్వామి, చెన్నుపాటి లక్ష్మయ్య, రామిరెడ్డి తదితరుల సేవలను కొనియాడారు. పలువురు మాట్లాడుతూ ప్రభుత్వం దొడ్డిదారిన చేసే బదిలీలు నిలిపివేయాలనీ, ఏకీకృత సర్వీస్ నిబంధనలు తక్షణం రాష్ట్రపతి నుండి తీసుకువచ్చేలా కృషి చేయాలనీ, కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేయాలనీ, విద్య కార్పోరేటీకరణను ఆపి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి చర్యలు తీసుకోవాలనీ కోరారు. కాషాయీకరణకు వ్యతిరేకంగా ఉపాధ్యాయుల్ని చైతన్యపర్చడం ప్రజలతో కలిసి ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడమే నేడు మన ప్రధానకర్తవ్యం అని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు మద్దిమురళి, సబ్బినేని సురేష్ డి.నిరీక్షణరావు, డిఎస్ఎస్ భట్టార్, యజ్ఞ నారాయణ, రాఘ వేంద్రరావు, భాస్కరరావు, డి.నవజీవన్ తదితరులు పాల్గొన్నారు.

### గుంటూరు జిల్లా



యుటియఫ్ 43వ ఆవిర్భావ దినోత్సవం ఆగస్టు 10న ఘనంగా నిర్వహించారు. బ్రాడీపేటలోని సంఘ జిల్లా కార్యాలయంలో యుటియఫ్ పతాకాన్ని రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎన్.తాండవ కృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యమంలో యుటియఫ్ దిక్సూచిగా పనిచేస్తుందని చెప్పారు. 43 యేళ్ల ఉద్యమ చరిత్రలో ఉపాధ్యాయుల సంక్షేమం, విద్యారంగ వికాసం కోసం కృషి చేస్తుందన్నారు. యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నిరంతర అధ్యయనం ద్వారా సమాజం పై శాస్త్రీయ అవగాహన పెంచుకోవాలని కార్యకర్తలకు సూచించారు. తద్వారా ఉపాధ్యాయ ఉద్యమంలో నికరంగా పనిచేయటానికి వీలు కలుగుతుందన్నారు. కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.నాగమల్లేశ్వరరావు, ఎం.హనుమంతరావు, కోశాధికారి ప్రేమ్‌కుమార్, కార్యదర్శులు పౌల్‌రాజు, డి.లక్ష్మీపార్వతి పాల్గొన్నారు.

**మంగళగిరి :**

యుటియఫ్ 43వ ఆవిర్భావ దినోత్సవం ఆగస్టు 10న స్థానిక పెన్షనర్స్ హోమ్‌లో జరిగింది. సమావేశానికి మంగళగిరి టౌన్ శాఖ అధ్యక్షులు బి.చిన అంకారావు అధ్యక్షత వహించారు. ఐక్యఉపాధ్యాయ ప్రధానసంపాదకులు ఎన్.కుమార్‌రాజా యుటియఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రసంగిస్తూ రాష్ట్రంలో ఉపాధ్యాయులకు సముచిత స్థానం కల్పించడానికి, ఆర్థిక భద్రత పెంచడానికి యుటియఫ్ నిరంతరం కృషి చేస్తున్నదన్నారు. పాఠశాల విద్యారంగం ప్రభుత్వం ఆధీనంలో ఉన్నప్పుడే అందరికీ సమాన విద్య అందుతుందన్నారు.

కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు బి.ఆదిలక్ష్మి, జిల్లా కార్యదర్శి యు.రాజశేఖర్, ఆడిట్ కన్వీనర్ కె.రవిచంద్రశేఖర్, యుటియఫ్ మండల శాఖ నాయకులు ఎ.వెంకటేశ్వరరావు, పేర్రాజు, నరసింహారావు, రాంబాబు, యు.ఏడుకొండలు, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**తుళ్ళూరు :**



తరువాయి 24 పేజీలో

# ఫ్యాప్టో చైర్మన్‌గా పి.బాబురెడ్డి



యుటియఫ్ రాష్ట్ర కార్యాలయం విజయవాడలో ఆగస్టు 30న ఫ్యాప్టో కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాబోయే రెండేళ్ళకు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. యుటియఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాబురెడ్డి, ఫ్యాప్టో నూతన చైర్మన్‌గా ఎన్నికయ్యారు. వీరి ఎన్నికపట్ల యుటియఫ్ రాష్ట్ర కమిటీ అభినందనలు తెలియజేస్తున్నది.

### ఫ్యాప్టో నూతన కమిటీ

చైర్మన్ : **పి.బాబురెడ్డి** (యుటియఫ్)

సెక్రటరీ జనరల్ : **జి.హృదయరాజు** (ఏపిటిఎఫ్–1938)

**కో–చైర్మన్స్ :**

1. **సిహెచ్.జోసఫ్ సుధీర్ బాబు** (ఎస్‌టియు),
2. **పి.పాండురంగవరప్రసాద్** (ఏపిటిఎఫ్–257)
3. **పి.కృష్ణయ్య** (డిటిఎఫ్)
4. **జి.వి.నారాయణ రెడ్డి** (హెచ్ఎంఏ)

**డిప్యూటీ సెక్రటరీ జనరల్స్ :**

1. **యం.రవిచంద్ర** (ఆర్‌యుపిపి)
2. **పర్రె వెంకట్రావు** (బిటిఏ)

కోశాధికారి : **జి.శౌరిరాయలు** (స్కూల్ అసిస్టెంట్స్ అసోసియేషన్)

**కార్యదర్శులు : ఎస్.సింహాచలం** (ఎస్‌సి, ఎస్‌టియుఎస్), **ఏజిఎస్ గణపతిరావు** (ఏపిపిటిఏ), **బి.కరీముల్లా రావు** (ఏపిపిఇటిఏ & ఎస్ఏ (పిఏ)

# తక్కువ ఖర్చుతో పేదలకు వైద్యం



**ఒంగోలు :** తక్కువ ఖర్చుతో పేదలకు వైద్య సేవలు ఎలా అందించవచ్చునో ప్రకాశం జిల్లా ఒంగోలులో రామిరెడ్డి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో జరిగే వైద్య శిబిరంలో ప్రభుత్వానికి చూపించాలని ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. దాచూరి రామిరెడ్డి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరం సెప్టెంబర్ 4న డిఆర్ఆర్ మున్సిపల్ హైస్కూల్ అవరణలో జరిగింది. యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన వైద్యశిబిరం ప్రారంభ సభలో ఎమ్మెల్సీ వి.బాలసుబ్రహ్మణ్యం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నేడు వైద్యం అత్యంత ఖరీదు అయిందన్నారు. పేదలకు వచ్చే ఆదాయంలో 60% వైద్యానికే ఖర్చు చేస్తున్న పరిస్థితి ఉందన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని తక్కువ ఖర్చుకు అందించాల్సిన ప్రభుత్వం ఆ పని చేయడం లేదని విమర్శించారు. కార్పొరేట్ వైద్యాన్ని ప్రోత్సహిస్తుందని విమర్శించారు. నిస్వార్థ ప్రజా జీవితాన్ని గడిపిన దాచూరి రామిరెడ్డి ఆశయ సాధన కోసం విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరం ప్రతిరెండు నెలలకొసారి మొదటి ఆదివారం జరుగుతుందన్నారు. శిబిరంలో పిట్స్, షుగర్, బిపి, పక్షవాతానికి తక్కువ ఖర్చుతో వైద్యం అందించనున్నట్లు తెలిపారు. ఇది విజయవాడ కేంద్రంగా పనిచేస్తున్న ప్రముఖ న్యూరాలజిస్టు డాక్టర్ గోపాళం శివన్నారాయణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ఈ వైద్యశిబిరాన్ని ప్రజలే నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు.

### క్రమ పద్ధతిలో నిర్వహణ

రామిరెడ్డి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన వైద్యశిబిరం ఒక క్రమపద్ధతిలో జరిగింది. రిజిస్ట్రేషన్ నుండి మందులు ఇచ్చేవరకూ అన్ని పక్కాగా నిర్వహించారు. వ్యాధిగ్రస్తుల పేర్లు నమోదు చేసుకోవడం, సంవత్సరానికి సరిపడా ఓపిబుక్‌ను ఇవ్వడం, ఆ బుక్‌లో రోగి వ్యాధి యొక్క టెస్ట్ ఫలితాన్ని నమోదు చేయడం పక్కాగా జరిగాయి. ఈ ఒపి బుక్ ఆధారంగా ప్రతి రెండు నెలలకొసారి వైద్యం చేయించుకోవచ్చునన్నారు. మార్కెట్‌లో వెయ్యి రూపాయలు చేసే నెల మందులు ఇక్కడ కేవలం నెలకు సరిపడ మందులు వంద రూపాయలకే ఇచ్చారు. శిబిరంలో వైద్యశిబిరం కన్వీనర్ మాదాల వెంకట్రావు, డాక్టర్ శరత్, వెలగా శ్రీనివాస్, జెవివి నాయకులు కె.సుబ్రహ్మణ్యాచారి, డిఎల్ ప్రసాద్, రవి, నర్సయ్య, పి.రమణారెడ్డి, కె.రామారావు, టి.రంగారావు, టి.రాజా, బి.తిరుపతయ్య, శ్రీధర్, కె.రఘుచంద్, వి.మాలకొండయ్య, ఎం.శ్రీనివాస రెడ్డి, జి.హరిబాబు, బాలచంద్రం, నర్సింగ్ విద్యార్థినీలు, ట్రైనీ డాక్టర్లు, యుటిఎఫ్, జెవివి నాయకులు పాల్గొన్నారు.

# ప్రశ్నోత్తరాలు



నిర్వహణ : టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వరరావు,
ఐక్య ఉపాధ్యాయ సంపాదకవర్గ సభ్యులు
mail : ikyopadhyaya1975@gmail.com

**ప్రశ్న : హైస్కూల్, యుపి పాఠశాలల్లోని నాన్‌టీచింగ్ మహిళా ఉద్యోగులకు 5 రోజుల స్పెషల్ సిఎల్ వర్తిస్తాయా?**

**- కె.ఫ్రాన్సిస్‌రెడ్డి, చిల్లకల్లు, కృష్ణా జిల్లా**

**జవాబు :** వర్తించవు. జిఓ నం.374; తేది.16.03.1996నందు ఉమెన్ టీచర్స్ అని మాత్రమే అని వున్నది.

**ప్రశ్న : 2000 డిఎస్‌సిలో ఎంపిక కాబడిన అన్‌ట్రైన్డ్ టీచర్స్‌కి జిఓ నం.69 వర్తిస్తుందా?**

**- పి.కృష్ణారావు, సీతంపేట, శ్రీకాకుళం జిల్లా**

**జవాబు :** వర్తిస్తుంది. అన్‌ట్రైన్డ్ ఎస్‌సి, ఎస్‌టి, బిసి, స్పెషల్ విద్యా వాలంటీర్లందరికి ఈ ఉత్తర్వులు వర్తిస్తాయి.

**ప్రశ్న : మా చెల్లి డిఎస్‌సి-2014లో తెలుగుకి ఎంపిక అయింది. సర్టిఫికెట్‌ల వెరిఫికేషన్ పూర్తి అయింది. పోస్టింగ్ యిచ్చే సమయంలో మీరు 10వ తరగతి వరకు తెలంగాణలో చదివారు జాబివ్వడం కుదరదన్నారు. విభజన చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కలిపారు. అప్పీలు ఎవరికి చేయాలి?**

**-ఎస్.నాగేశ్వరరావు, సిఎం పల్లి, తూ॥గో॥**

**జవాబు :** డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ మరియు విద్యాశాఖ సెక్రటరీకి అప్పీలు చేయండి.

**ప్రశ్న : నా ప్రస్తుత మూల వేతనం 25140/- నేడు 2012 నుండి అనంతపురం జిల్లాలో ఎస్‌జిటిగా పనిచేస్తూ 2014 డిఎస్‌సి ద్వారా డిఇఓగారి అనుమతితో ప్రకాశం జిల్లాలో ఎస్‌జిటిగా నియమించబడ్డాను. నాకు వేతన రక్షణ వర్తిస్తుందా?**

**- జి.ఏసోబు, త్రిపురాంతకం, ప్రకాశం జిల్లా**

**జవాబు :** వర్తిస్తుంది. జిఓ ఎంఎస్ నం.45; తేది.19.02.2014 ప్రకారం వర్తిస్తుంది.

**ప్రశ్న : నేను 24 సం॥ల స్కేలు తీసుకున్న తదుపరి జూనియర్ అసిస్టెంట్‌గా ప్రమోషన్ పొందాను. నా వేతనం ఎఫ్ఆర్ 22ఎ(1) ప్రకారం స్థిరీకరణ చేశారు. తదుపరి మూడు సంవత్సరముల తర్వాత అసిస్టెంట్ పోస్టులో నా వేతనం ఎఫ్ఆర్ 22బి ప్రకారం స్థిరీకరించే అవకాశం వున్నదా?**

**- జి.వెంకటేశ్వర్లు, చిత్తూరు**

**జవాబు :** అవకాశం ఉంది. మొదటి ప్రమోషన్ సందర్భంలో మాత్రమే ఎస్‌పిపి-2 (24 సం॥ల) స్కేలు పొందిన వారికి ఎఫ్ఆర్ 22ఎ(1) ప్రకారం వేతన స్థిరీకరణ చేయ బడుతుంది. రెండవ ప్రమోషన్ సందర్భంలో ఎఫ్ఆర్ 22బి వర్తింపుకు ఎటువంటి ఆటంకాలు లేవు.

**ప్రశ్న : ఉద్యోగ విరమణ చేసిన అనంతరం జిఐఎస్ సొమ్ము పొందాలంటే సేవా పుస్తకంలో నమోదులు తప్పనిసరిగా ఉండాలా?**

**- కె.బాలస్వామి, గుంటూరు**

**జవాబు :** అవును. మీ మంజూరు అధికారి మీకు ఏఏ పీరియడ్‌లలో ఎంత మొత్తం మినహాయింపు జరిగినదో తెలుసు కోవాలంటే సేవా పుస్తకములో నమోదులు అవసరము.

**ప్రశ్న : చైల్డ్‌కేర్ సెలవును ఎన్ని విడతలుగానైనా వాడుకోవచ్చు?**

**- కె.నిర్మలజ్యోతి, నెల్లూరు**

**జవాబు :** మూడు పర్యాయములకు తక్కువ కాకుండా గరిష్ఠంగా 60 రోజులు, బిడ్డల వయస్సు 18 సం॥లోపు ఎన్ని పర్యాయములైనా వాడుకోవచ్చు.

**ప్రశ్న : నేను కానిస్టేబుల్‌గా పనిచేస్తూ డిఎస్‌సి-2014 ద్వారా స్కూల్ అసిస్టెంట్‌గా ఎంపికయ్యాను. కానిస్టేబుల్ సర్వీస్‌లో నా కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంలో నిల్వ ఉన్న మొత్తం డ్రా చేసుకోవచ్చా?**

**- బి.రమణమూర్తి, చిత్తూరు**

**జవాబు :** అవకాశం లేదు. కేంద్ర ప్రభుత్వ ఒ ఎం నం.11/25/2011 ప్రకారము మీ ప్రాన్ నెంబరు మరియు నిల్వ ఉన్న మొత్తం నూతన ఉద్యోగంలో కొనసాగుతాయి.

**ప్రశ్న : మునిసిపాలిటీలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల పిల్లలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తిస్తుందా?**

**- ఎం.రమణ, తెనాలి, గుంటూరు జిల్లా**

**జవాబు :** వర్తిస్తుంది. లెటర్ ఆర్‌సి నం.14311....; తేది.15. 07. 2013 ప్రకారం మున్సిపల్ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు కూడా వారి పిల్లల ట్యూషన్ ఫీ రీయింబర్స్ మెంట్ వర్తిస్తుంది.

## పాఠకులకు గమనిక

ఇ-మెయిల్ (ikyopadhyaya1975@gmail.com) లేదా లేఖల ద్వారా ప్రశ్నలు పంపేవారు వారి పేరు, గ్రామం, జిల్లా పేరు, ఫోన్ నంబరు, ఐక్య ఉపాధ్యాయ చందానంబరు తప్పనిసరిగా వ్రాయాలి. ప్రశ్నలు సూటిగా, స్పష్టంగా ఉండాలి. జిఓ / మెమో కాపీలు కావలసిన వారు సంబంధిత జిల్లాలలో యుటియఫ్ కార్యాలయాలను లేదా బాధ్యులను సంప్రదించాలి. పత్రికా కార్యాలయం నుండి జిఓ / మెమో కాపీలు పంపుటకు వీలుకాదు.

(21 పేజీ తరువాయి)

తుళ్లూరు బాపూజీ ప్రాథమిక పాఠశాలలో యుటియఫ్ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని యుటియఫ్ తుళ్ళూరు మండలశాఖ నిర్వహించింది. కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా ఆడిట్ కన్వీనర్ రవిచంద్రశేఖర్ పాల్గొని పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ ఎంతో మంది యుటియఫ్ సీనియర్ నాయకులు, ఉపాధ్యాయులు చేసిన త్యాగాల ఫలితంగా నేడు ఉపాధ్యాయ వృత్తికి ఎంతో గౌరవం లభించిందన్నారు. 1983లో రీగ్రూపింగ్ స్కేల్స్ సాధనలోనూ, తాజాగా అప్రెంటీస్ విధానం రద్దు చేయడంలోనూ యుటియఫ్ ప్రధాన భూమిక పోషించిందని గుర్తుచేశారు. ప్రభుత్వ విద్యారంగాన్ని, కాపాడుకోవాల్సిన బాధ్యత నేటితరం ఉపాధ్యాయులపై ఉందన్నారు. కార్యక్రమంలో యుటియఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎం.సతీష్, ఆదవి శ్రీనివాసరావు, యుటియఫ్ నాయకులు రమేష్, మెహర్‌బాబా, రత్న జ్యోతి, లకుమాదేవి, ఈశ్వర్, ఓంకార్, సుబ్బారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**మాచర్ల :**




మాచర్ల, వెల్దుర్తి మండల శాఖల ఆధ్వర్యంలో ఆగస్టు 10న మాచర్లలోని పెన్షనర్స్ కార్యాలయంలో యుటియఫ్ పతాకాన్ని యుటియఫ్ సీనియర్ నాయకులు డివిఎస్ ప్రసాద్‌రావు ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శి షేక్ గాలిబ్ సాహెబ్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో యుటియఫ్ ఎప్పుడూ ముందుండి పోరాడు తుందన్నారు. ఈ కార్యక్రమంలో జెవికె ప్రసాదరావు, ఎ.నాసర్‌రెడ్డి, పట్టాభి రామారావు, టి.గోవిందరెడ్డి, విజె ఫ్రాంక్లిన్, ఎస్‌విఎస్ నాగ రాజు, ఎం.నాగేశ్వరనాయక్, బాలనాగమ్మబాబు, డి.ఏడుకొండలు, చుక్లానాయక్, పి.బాబురావు, ప్రభాకరరావు, ఎస్‌కె అలీముస్తాఫా, పి.మల్లిఖార్జునరావు, పి.భాస్కరరావు, ఎస్‌కె నసీర్, ఖదర్‌వలి, కోటేశ్వర రావు, సిహెచ్ నాసరయ్య తదితరులు పాల్గొన్నారు.

**నగరం :**

నగరం మండలంలో 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పతాకావిష్కరణ సీనియర్ నాయకులు ఎవిపికె సుబ్రహ్మణ్యం యుటిఎఫ్ ఆవిష్కరించారు. తరువాత టాలెంట్ టెస్ట్ ఎస్ఎంఆర్‌హెచ్ఎస్ నగరంనందు మండల స్థాయిలో 10వ తరగతి విద్యార్థులకు నిర్వహిం చారు. మండలంలోని 8 హైస్కూల్స్, 10వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా ఎంఇఓ కె.హరిబాబు హాజరైనారు. జిల్లా ఉపాధ్యక్షులు ఎండి గౌస్, మండలశాఖ అధ్యక్షులు ఐ.శ్రీనివాస రావు, మహిళా కార్యదర్శి ఐ.అరుణ కుమారి, జనరల్ సెక్రటరీ ఎంవిబి సుబ్రహ్మణ్యం, ఎవిపికె, జి.వి. కృష్ణయ్య, తంగిరాల రామమోహనరావు, ఎఎల్ విఠల్‌రావు, పివిపిఆర్ విఠల్, ఇతర కార్యవర్గం, తదితరులు పాల్గొన్నారు.

**నెల్లూరు జిల్లా**

యుటియఫ్ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని యుటియఫ్ నెల్లూరు జిల్లా కార్యలయంనందు సీనియర్ కార్యకర్త జె. హాజరత్తయ్య యుటియఫ్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ వి.బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ యుటియఫ్ లేకుంటే ఈ రాష్ట్ర విద్యావ్యవస్థ ఏమైపోయుండేదోనని భయమేస్తుందని, ఈ 43 సం॥లో యుటియఫ్ అటువంటి పాత్ర పోషించిందని, విద్య ప్రైవేటీకరణ కార్పొరేటీకరణ అయిపోయిందని, దీనిని ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, విద్యాశాఖాధికారులు కూడా ఈ వ్యవస్థను బాగుచేసేందుకు సిద్ధపడటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

శాసనమండలిలో దీని మీద చర్చించడానికి మంత్రులు సిద్ధంగా లేరని యుటియఫ్‌గా, ఫ్యాప్టోగా పోరాటాలు చేస్తున్నప్పటికి ఈ ప్రభుత్వం చలించడం లేదని, ప్రక్క రాష్ట్రంలో తల్లిదండ్రులు, మేధావులు విద్యాభిమానులు కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా పోరాటాలు చేస్తు న్నారని, అటువంటి వారిని కలుపుకొని యుటియఫ్ నాయకత్వంలో మరిన్ని పోరాటాలుచేసి ప్రభుత్వ విద్యావ్యవస్థను కాపాడాలని పిలుపు నిచ్చారు.

జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్.నవకోటేశ్వరరావు మాట్లాడుతూ మన నాయకులు అప్పారి వెంకటస్వామి, దాచూరి రామిరెడ్డి గార్ల వారసత్వాన్ని అందిపుచుకున్న మనం ఈ విద్యావ్యవస్థను కాపాడుకు నేందుకు యుటియఫ్ ఇచ్చే పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపు నిచ్చారు.

జిల్లా గౌరవాధ్యక్షులు ఎం.మస్తానయ్య మాట్లాడుతూ సంఘం కార్యకర్తలకు క్రమశిక్షణను నేర్పిందని, వారి కుటుంబాలలో కూడా క్రమశిక్షణ కల్గిన పౌరులు తయారవుతారని ఈ సంఘ సభ్యుడుగా ఉన్నందుకు గర్వపడుతున్నాని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు వివి శేషులు, జివి భాస్కర్, ఎస్.కె.బాబు, రాష్ట్ర కౌన్సిలర్ సిహెచ్.శ్రీహరి, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేశారు.

**కావలి :**



యుటియఫ్ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నెల్లూరు జిల్లా కావలి ప్రాంతీయ కార్యాలయంలో ఉద్యమ పతాకాన్ని సీనియర్ నాయకులు కె.రామ్మూర్తి ఆవిష్కరించారు. యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.శ్రీదేవి మాట్లాడుతూ యుటియఫ్ ఆవిర్భావం నుండి ఉపాధ్యాయ సంక్షేమానికి ఎనలేని కృషి చేసిందన్నారు. కావలి జెండా చెట్టు సెంటర్ నుండి ఆర్‌డిఓ కార్యాలయం వరకు యుటియఫ్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో సిపిఎస్‌ను రద్దు చెయ్యాలని నినాదాలు ఇచ్చారు. ఈ ర్యాలీ సందర్భంగా సీనియర్ నాయకులు పి.జానకిరామ్, ఎల్.గుణశేఖర్‌రెడ్డిలు మాట్లాడుతూ అధ్యయనం, అధ్యాపనం, సామాజికస్పృహ లక్ష్యాలుగా సంఘం ఏర్పడి

నప్పటినుండి ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంతోపాటు, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తూ, అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ, అతిపెద్ద సంఘంగా ఎదిగినదని తెలిపారు. జిల్లా కార్యదర్శులు చలపతిశర్మ, బి.మాధవరావులు పాల్గొని ప్రసంగించారు.

ఈ సందర్భంగా యుటియఫ్ కార్యకర్తలు రక్తదాన శిబిరం నిర్వహించారు. అందులో 30మంది కార్యకర్తలు రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు వి.తిరుమలరావు, ఎస్‌కె అబ్దుల్‌ఆలీ, టివిఎన్ఎస్ ప్రకాశ రావు, టి.శివకుమార్, ఎం.ఆనందరావు, జి.రాజేంద్రబాబు, ఎస్‌వి దుర్గాప్రసాదు, ఎం.చాంద్‌భాషా, యు.ప్రభాకరరావు, హనుమంతరావు, జిల్లా నాయకులు టి.శ్రీనివాసరావు, ఎస్‌వి దుర్గాప్రసాదులు మరియు యుటియఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

**చిత్తూరు జిల్లా**

**పలమనేరు :**




యుటియఫ్ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని పలమనేరు యుటియఫ్ డివిజన్ ఘనంగా నిర్వహించింది. స్థానిక యుటియఫ్ కార్యాలయం వద్ద సంఘం జెండాను యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.సోమచంద్రా రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 1974 ఆగస్టు 10న 1000మందితో ఏర్పాటైన సంఘం రాష్ట్రవ్యాప్తంగా విస్తరించి అవినీతికి వ్యతిరేకంగా పోరాటం చేస్తూ వివిధ కేడర్లు, మేనేజ్‌మెంట్లకు ప్రాతినిధ్యం వహిస్తూ పనిచేస్తుందని అన్నారు. "అధ్యయనం, అధ్యాపనం, సామాజికస్పృహ సూత్రాలతో హక్కులు, బాధ్యతలు రెండు నేత్రాలుగా సంఘం నడుస్తుందన్నారు. కార్యకర్తలు, ఉపాధ్యాయులు విద్యారంగ పరిరక్షణకు, సామాజిక ఆశయాల సాధనకు కృషిచేస్తూ పునరంకితం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు పి.సుధాకర్‌రెడ్డి, సిపి ప్రకాష్, గురుమూర్తిశెట్టి, పాపయ్య, రామ్మోహన్, సిద్ధయ్య, సుబ్రహ్మణ్యం, నాగభూషణం, విజయ్‌కుమార్, కృష్ణమూర్తి, ఆనంద్, నటరాజ, శ్రీనివాసులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**కర్నూలు జిల్లా**

**ఎమ్మిగనూరు :**

స్థానిక ప్రాంతీయ కార్యాలయంలో యుటియఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జిల్లా కార్యదర్శి జె.యల్లప్ప అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. యుటియఫ్ జిల్లా మాజీ గౌరవాధ్యక్షులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు ఎం.పంపాపతి యుటియఫ్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ కేడర్లు, మేనేజ్‌మెంట్లు ప్రాంతాలవారీగా ఉన్న సంఘాలన్నింటిని ఒకే గొడుగు కిందకు తీసు రావడానికి ఒక చారిత్రక అవసరంగా యుటియఫ్ ఏర్పడిందన్నారు. జిల్లా సహాధ్యక్షులు ఎన్.నాగమణి, సీనియర్ ఉపాధ్యాయులు శ్రీనివాసులు మాట్లాడుతూ 43 సం॥ల కాలంలో యుటియఫ్ తన పోరాటాలలో ఉపాధ్యాయుల పక్షాన నిలిచి అప్రెంటీస్ విధానం రద్దు, నోషనల్ ఇంక్రిమెంట్ల సాధన, ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్, కౌన్సిలింగ్ విధానం రూపకల్పన రీగ్రూపింగ్ స్కేళ్ళు మెరుగైన పిఆర్‌సి సాధించడంలో ప్రముఖ పాత్ర వహించి ఉపాధ్యాయులకు ఆర్థిక, సామాజిక హోదా, భద్రత కల్పించడంలో ప్రముఖ పాత్ర వహించింద న్నారు. ఆనాటి నాయకుల ఆశయాలకనుగుణంగా నేటితరం ఉపాధ్యాయులు ఉద్యమాలలో కీలకపాత్ర నిర్వహించవలసిన అవసరం వుందన్నారు.




ఈ సమావేశంలో దావీదు, ఎం.నాగరాజు, హనుమంతు, జ్ఞాన ప్రకాష్, నాగేశ్వరరావు, భాస్కర్, లక్ష్మన్న, రవికుమార్, కౌలన్న, యు రాజు, వేణుగోపాలు, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

**అనంతపురం జిల్లా**

యుటియఫ్ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు స్థానిక జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఎం.సుధాకర్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి ఎస్.మహమ్మద్‌జిలాన్ పాల్గొని పతాకావిష్కరణ గావించారు. రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ మన సంఘం 43వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఉపాధ్యాయులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. మన సంఘం అంచెలంచెలుగా ఉద్యమాలు చేస్తూ సాధారణ ఉపాధ్యాయుల మన్నలను పొందుతుందన్నారు. సిపిఎస్‌ను రద్దుచేసే వరకు అలుపులేని పోరాటాలు చేస్తామని, అందులో భాగంగా సిపిఎస్‌ను రద్దు చేయాలని కోటి సంతకాలు సేకరిస్తున్నామని, ఆగస్టు 31లోగా సేకరించిన సంతకాలను ప్రధానమంత్రికి పంపిస్తున్నామని, అదే విధంగా చలోపార్లమెంట్ నవంబర్ 29న ఢిల్లీలో జరుగు కార్యక్రమానికి సిపిఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు తరలిరావాలని పిలుపునిచ్చారు.

జిల్లా గౌరవాధ్యక్షులు సికె నాగేంద్రబాబు మాట్లాడుతూ విద్యారంగ, ఉపాధ్యాయరంగ సమస్యలను ప్రభుత్వము ఏర్పడి రెండేళ్ళు గడుస్తున్నా సమస్యలను పరిష్కరించకపోగా, కార్పొరేటీకరణ వైపు ప్రభుత్వం మొగ్గు చూపుతుందన్నారు. జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ కౌన్సిలింగ్‌కు విరుద్ధంగా ప్రభుత్వం బదిలీలు చేయడాన్ని విరమించుకోవాలన్నారు. ప్రధానకార్యదర్శి కె.నాగేంద్ర మాట్లాడుతూ సెప్టెంబర్ 2న జాతీయ సమ్మె జరుగుతుందని ప్రధానంగా సిపిఎస్ రద్దుకోరుతూ చేస్తున్న సమ్మె కావున అందులో ఎక్కువ భాగం సిపిఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఉద్యమంలో పాల్గొంటే ప్రభుత్వం దిగివచ్చి సిపిఎస్‌ను రద్దు చేస్తుందని తెలిపారు. కోశాధికారి బి.రామకృష్ణ మాట్లాడుతూ పదినెలల పిఆర్‌సి బకాయిలు, రెండు విడతల డిఏ, స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రి మెంట్లు తదితర సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వి.కోటేశ్వరప్ప, నాయకులు శేషప్ప, గోపాల్, వేణు గోపాల్‌రెడ్డి, వీరన్న, శివరుద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌టిఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవాలు

**2016 ఆగస్టు 12న స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌టిఎఫ్ఐ) ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అందులో భాగస్వామ్య సంఘం అయిన యుటియఫ్ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్‌టిఎఫ్ఐ పతాకావిష్కరణ కార్యక్రమాలు, సభలు, సమావేశాలు నిర్వహించింది.**

**శ్రీకాకుళం జిల్లా**

స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌టిఎఫ్ఐ) 17వ ఆవిర్భావ దినోత్సవం శ్రీకాకుళం యుటియఫ్ కార్యాలయంలో ఆగస్టు 12న జరిగింది. యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ ఎస్‌టిఎఫ్ఐ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ ఎస్‌టిఎఫ్ఐ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా నాణ్యమైన, శాస్త్రీయ సార్వజనీన విద్యకోసం పోరాడుతుం దని తెలిపారు. ప్రభుత్వ విద్యకోసం కేంద్ర ప్రభుత్వం జిడిపిలో 6% బడ్జెట్‌లో 10% రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో 30% నిధులు కేటాయిం చాలని డిమాండ్ చేశారు.

యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి చౌదరి రవీంద్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఎస్‌టిఎఫ్ఐ పిలుపుమేరకు సెప్టెంబర్ 2న సార్వత్రిక సమ్మెను బలపర్చాలని, సిపిఎస్ రద్దుకోసం కోటి సంతకాల ఉద్యమం జరుగు తున్నదని, నవంబర్ 29న 'చలో పార్లమెంట్' కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నామని వాటిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర ఆడిట్ సభ్యులు ఎస్.కిషోర్ కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు జి.రామలక్ష్మి, జిల్లా కార్యదర్శి, శ్రీకాకుళం రూరల్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

**తూర్పుగోదావరి జిల్లా**

ఆగస్టు 12న ఎస్‌టిఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం కాకినాడ యుటిఎఫ్ హోంనందు జరిగిన పతాకావిష్కరణ కార్యక్రమంలో ఎస్‌టిఎఫ్ఐ పతాకాన్ని రాష్ట్ర కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్ ఆవిష్కరించారు. రాజ మండ్రి యుటియఫ్ కార్యాలయం వద్ద జరిగిన పతాకావిష్కరణ కార్యక్రమంలో ఎస్‌టిఎఫ్ఐ పతాకాన్ని జిల్లా అసోసియేట్ అధ్యక్షురాలు ఎన్.అరుణకుమారి ఆవిష్కరించారు. అమలాపురం ఎంప్లాయీస్ హోం వద్ద జరిగిన పతాకావిష్కరణ కార్యక్రమంలో ఎస్‌టిఎఫ్ఐ పతాకాన్ని ఉప్పలగుప్తం మండల శాఖ ప్రధానకార్యదర్శి బిబిఆర్ ప్రసాద్ ఆవిష్కరించారు. రామచంద్ర పురంలో జరిగిన పతాకావిష్కరణ కార్యక్రమంలో ఎస్‌టిఎఫ్ఐ పతాకాన్ని సీనియర్ కార్యకర్త టి.నాగేశ్వరరావు ఆవిష్కరించారు. రాజోలు, జగ్గంపేట, పెద్దాపురం, కిర్లంపూడి, ఏలేశ్వరం, కోరుకొండ, చింతూరు కేంద్రా లుగా ఎస్‌టిఎఫ్ఐ పతాకావిష్కరణలు జరిగాయి.

**పశ్చిమగోదావరి జిల్లా:**



స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌టిఎఫ్ఐ) 17వ ఆవిర్భావ దినోత్సవం యుటియఫ్ జిల్లా కార్యాలయంనందు రాష్ట్ర కార్యదర్శి ఎస్‌కె సాబ్జీ ఎస్‌టిఎఫ్ఐ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం హాజరయిన ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ 17 సం॥లుగా ఎస్‌టిఎఫ్ఐ జాతీయస్థాయిలో విద్యా ప్రైవేటీకరణకు, కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా ఎన్నో ఉద్యమాలు నిర్వహించిందని అన్నారు. విద్యాహక్కు చట్టంకోసం పోరాడి చట్టం పార్లమెంట్‌లో ఆమోదించేలా కృషి చేసిందని తెలిపారు. చట్టం అమలుకు దేశ వ్యాప్తంగా పలు ఉద్యమాలు నిర్వహించిందని అన్నారు. విద్యాహక్కు చట్టం అమలుకు జాతీయస్థాయిలో కేంద్ర బడ్జెట్‌లో 10%, రాష్ట్ర స్థాయిలో 30% నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

సిపిఎస్ రద్దు కోసం దేశవ్యాప్తంగా కోటి సంతకాలు సేకరించి ప్రధానమంత్రికి అందిస్తామని అలానే నవంబర్ 29న 'చలో పార్లమెంట్' నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎస్‌టిఎఫ్ఐ 22 రాష్ట్రాల నుండి 20 లక్షలమంది టీచర్లు సభ్యులుగా ఉన్నారని అన్నారు. ఈ విద్యా సంవత్సరం ప్రతి పాఠశాలలోను గుణాత్మక విద్యను అందించే దుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కోశాధికారి పివి నరసింహారావు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు వి.కనకదుర్గ, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ జి.వి.సూరపరాజు, రాష్ట్ర కౌన్సిలర్ ఎస్ఎస్ బేగంబీబీ, ఏలూరు నగర నాయకులు కెవి అప్పారావు, జి.సాయిశ్రీనివాస్, స్వర్ణలత, రూరల్ మండల నాయకులు నంబూరి రాంబాబు, డి.లింగేశ్వరరావు, మాణిక్యాల రావు తదితరులు పాల్గొన్నారు.

**భీమవరం :**



కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ విధానం రద్దుకు ఉపాధ్యాయులు, ఉద్యోగులు పెద్దఎత్తున ఉద్యమాలలో పాల్గొనాలని యుటియఫ్ జిల్లాశాఖ ప్రధానకార్యదర్శి బి.గోపీమూర్తి అన్నారు. ఎస్‌టిఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బి.గోపీమూర్తి మాట్లాడుతూ విద్య సమాజంలో ఆర్థిక, సాంఘిక అసమానతలను తగ్గిస్తుందని, కానీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రైవేటీకరణ విధానాలవలన అసమాన తలు మరింత పెరుగుతున్నాయన్నారు. ఈ విధానాలను నిలువరించక పోతే బడుగు బలహీన వర్గాలు విద్యకు మరింత దూరమవుతాయ న్నారు. ఈ సందర్భంగా ఎస్‌టిఎఫ్ఐ పతాకాన్ని జిల్లా కార్యదర్శి ఎంఐ విజయ్‌కుమార్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పి.సీతారామరాజు, ఆడిట్ కమిటీ సభ్యులు పి.శ్రీనివాసరాజు, రాష్ట్ర కౌన్సిలర్ సిహెచ్.పట్టాభిరామయ్య, పిఎస్ విజయరామరాజు, ఆర్ఆర్ శర్మ, ఎం.శివరామరాజు, పివి సూర్యనారాయణ, ఎం.వెంక టేశ్వర రావు, కె.చంద్రరావు, వై.నర్సింహామూర్తి, పద్మాజీ పాల్గొన్నారు.

### గుంటూరు జిల్లా



ఎస్‌టిఎఫ్‌ఐ 17వ ఆవిర్భావ దినోత్సవం యుటియఫ్ గుంటూరు జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కె.నాగ మల్లేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కెవిఎస్ లక్ష్మణరావు ముందుగా ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాత చెన్నుపాటి లక్ష్మయ్య కాంస్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. జిల్లా అధ్యక్షులు కె.నాగమల్లేశ్వరరావు ఎస్‌టిఎఫ్‌ఐ పతాకాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథి కెవిఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ విద్యారంగం రాష్ట్ర, ఉమ్మడి జాబితాల నుండి క్రమంగా కేంద్రీకరణ వైపుగా, కేంద్రం పెత్తనంలోకి వెళ్తున్నదని, నీట్‌ను దానికి ఉదాహరణగా చూడవచ్చని, ఈ పరిణామాలు రాష్ట్రాల హక్కులకు నష్టం కలిగిస్తాయని, అలాగే కాంట్రిబ్యూటరీ పెన్షన్‌లాంటి పథకాలు జాతీయ స్థాయిలో ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పెన్షన్ లేకుండా చేస్తున్నాయని ఇటువంటి వాటిని ఎదుర్కోవడానికి ఎస్‌టిఎఫ్‌ఐని బలోపేతం చేయవలసిన అవసరం ఉందని చెప్పారు.

యుటియఫ్ రాష్ట్ర ప్రచురణల విభాగం చైర్మన్ ఎన్.తాండవకృష్ణ మాట్లాడుతూ జాతీయస్థాయి సమస్యల పరిష్కారానికి ఎస్‌టిఎఫ్‌ఐ పోరాటం చేస్తుందని దానిలో భాగంగా సిపిఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సంతకాల సేకరణ కార్యక్రమం, నవంబర్ 29న 'చలో ఢిల్లీ' కార్యక్రమం ఎస్‌టిఎఫ్‌ఐ నిర్వహిస్తున్నదని వీటిని ఉద్యోగులు ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.హను మంతరావు, కోశాధికారి పి.ప్రేమ్‌కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సిహెచ్.పద్మావతి, జిల్లా కార్యదర్శులు పిఐ పాల్‌రాజు, జి.శివ పూర్ణయ్య, ఎం.కళాధర్, ఆడిట్ కమిటీ మెంబర్ ఎన్‌వి జగదీష్‌కుమార్ మరియు ప్రతాపరెడ్డి, ధనరాజారావు, కె.విజయభాస్కర్, ఉదయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

### నెల్లూరు జిల్లా

ఎస్‌టిఎఫ్‌ఐ ఆవిర్భావ దినోత్సవాన్ని యుటియఫ్ కార్యాలయం నందు నిర్వహించారు. సీనియర్ నాయకులు టి.కొండాచారి ఎస్‌టిఎఫ్‌ఐ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగినన సమావేశంలో కొండాచారి మాట్లాడుతూ అప్పారి, రామిరెడ్డి లాంటి నాయకుల త్యాగాలతో యుటియఫ్ రాష్ట్రంతో అతిపెద్ద సంఘంగా ఏర్పడిందని, రాష్ట్రంలో విద్యా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంకోసం యుటియఫ్ ఉంటే దేశంలో వినాశకర పరిస్థితులు ఎదుర్కొనేందుకు జాతీయ స్థాయి సంఘ ఆవశ్యకతను గుర్తించిన అమరజీవి రామిరెడ్డి ఎన్‌టిఎఫ్‌ఐ ఏర్పాటు కృషి చేశారని, ఎస్‌టిఎఫ్‌ఐ ఆవశ్యకత అవసరమైందని బుజువైందని తెలియజేశారు.

జిల్లా అధ్యక్షులు కె.తులసీరాంబాబు మాట్లాడుతూ యుటియఫ్ లాంటి సంఘాలన్నీ కలిసి ఎస్‌టిఎఫ్‌ఐ ఏర్పడిందని, దేశంలో పలు రాష్ట్రాలలో ఎస్‌టిఎఫ్‌ఐ ఉందని దేశంలోని అన్ని రాష్ట్రాలలో ఎస్‌టిఎఫ్‌ఐ అనుబంధ సంఘాలను ఏర్పాటు చేయాలని, విద్యా విధానంలో వచ్చే మతోన్మాద విధానాలను ఎదుర్కొంటుందని తెలియజేశారు. జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్.నవకోటేశ్వరరావు మాట్లాడుతూ ఎస్‌టిఎఫ్‌ఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మన కార్యకర్తలందరూ విద్యార్థుల కు నాణ్యమైన విద్యను అందిస్తామని ప్రతినబూనాలని పిలుపు నిచ్చారు. ఎస్‌టిఎఫ్‌ఐ పిలుపుమేరకు సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోటి సంతకాలు సేకరించాలని, సెప్టెంబర్ 2న జాతీయ సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని, నవంబర్ 29న చలో పార్లమెంట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.


ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కె.నాగిరెడ్డి, జిల్లా కార్యదర్శులు జివి చలపతి శర్మ, ఎస్‌కె ఖాజావలి, మండల నాయకులు ఎం.చిన అచ్చయ్య, సురేంద్ర, సాయిశ్రీధర్, భాస్కర్‌రెడ్డి, ఆర్.శీనయ్య, సీనియర్ కార్యకర్త ఎ.మస్తానయ్య 40మంది కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేశారు.

### చిత్తూరు జిల్లా




ఎస్‌టిఎఫ్‌ఐ 17వ ఆవిర్భావ దినోత్సవాన్ని స్థానిక యుటియఫ్ జిల్లా కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఎస్‌టిఎఫ్‌ఐ పతాకాన్ని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.సోమచంద్రారెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం వచ్చేటట్లు చేస్తామని యుటియఫ్ కార్యకర్తలందరూ ప్రతిజ్ఞ చేయించారు. దీనిని అన్ని పాఠశాలలకు వర్తింప చేయడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి, పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలన్నారు. దేశవ్యాప్తంగా "ఒకే విద్యా విధానం" అమలయ్యేలా "కామన్ స్కూల్ విధానం"ను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా నాయకులు సిపి ప్రకాష్, గురు మూర్తిశెట్టి, డివిజన్ నాయకులు పాపయ్య, సిద్దయ్య, విజయ్‌కుమార్, కృష్ణమూర్తి, నటరాజ, సుబ్రహ్మణ్యం, మురళీకృష్ణ, హేమచంద్రారెడ్డి, కోదండరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**తిరుపతి :**



స్థానిక పెద్దకాపు లే ఔట్‌లోని యుటియఫ్ కార్యాలయంలో స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతీయస్థాయిలో ప్రభుత్వ విద్యను పటిష్టపరుచుటకు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి జాతీయస్థాయిలో 17 రాష్ట్రాలలోని ఉపాధ్యాయ సంఘాలతో ఎస్‌టిఎఫ్‌ఐ ఏర్పాటు చేశారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసేందుకు నడుంబిగించాయని, వారికి ప్రజలు గుణపాఠం చెబుతారన్నారు.

జిల్లా ఆర్థిక కార్యదర్శి ఎం.జనార్ధనరెడ్డి, జిల్లా కార్యదర్శి ముత్యాలరెడ్డిలు మాట్లాడుతూ ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయుల (స్కూల్ అసిస్టెంట్ల)కు నిర్వహించనున్న టిఎన్ఎటిని ఫ్యాప్టో నిర్ణయం మేరకు జిల్లాలోని ఉపాధ్యాయులు బహిష్కరించారని, ఆన్‌లైన్ నమోదును కూడా బహిష్కరించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జివి రమణ, మోహన్‌కుమార్, రమణప్ప, శ్రీనివాసులు, రామచంద్రారెడ్డి, రెడ్డిశేఖర్, వంశీకృష్ణ, మునిరామయ్య, నాగేశ్వర్‌నాయుడు, రుద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.

**కడప జిల్లా**

ఎస్‌టిఎఫ్‌ఐ 17వ ఆవిర్భావ దినోత్సవాన్ని యుటియఫ్ జిల్లా కార్యాలయంలో జెండాను జిల్లా ప్రధానకార్యదర్శి బి.లక్ష్మిరాజ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించటంలో ఎనలేనికృషి చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేయటానికి పూనుకొందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగం బలోపేతానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు

సిపిఎస్ రద్దుకోసం దశలవారీ పోరాటాలకు పిలుపు ఇచ్చిందన్నారు. ఈ నెల 31వరకు కోటి సంత కాల సేకరణ, సెప్టెంబర్ 2 సార్వత్రికసమ్మె, నవంబర్ 29న 'చలో పార్లమెంట్' కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమా లలో సిపిఎస్ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

జిల్లా గౌరవాధ్యక్షులు పి.చంద్రశేఖర్, ట్రెజరర్ ఎస్‌వి సుబ్బరాజు, యుటియఫ్ నాయకులు సివి రమణ, కె.నరసింహారావు, కె.మస్తాన్ భాషా, వై.శ్రీహరి, ఎన్.దానయ్య, అనిల్‌కుమార్, టి.క్రిష్ణయ్య తదితరు లు పాల్గొన్నారు.

**కర్నూలు జిల్లా**

**ఎమ్మిగనూరు :**




ఎస్‌టిఎఫ్‌ఐ 17వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రాంతీయ కార్యాలయంలో ఎస్‌టిఎఫ్‌ఐ జెండాను జిల్లా సహాధ్యక్షులు ఎన్.నాగమణి ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎస్‌టిఎఫ్ఐ, యుటియఫ్ ఆధ్వర్యంలో కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 2న సార్వత్రిక సమ్మె, నవంబర్ ఉద్యోగ, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

జిల్లా కార్యదర్శి యల్లప్ప మాట్లాడుతూ ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయుల, విద్యార్థుల నిష్పత్తి ఎక్కువగా వుంది. రాష్ట్రంలో సిసిఇ విధానాన్ని ప్రవేశపెట్టిన విద్యాశాఖ దీనిని పరిగణలోకి తీసుకోవడం లేదు. సెక్షన్స్‌ను పరిగణలోకి తీసుకోకుండా పిల్లల సంఖ్యను బట్టి పోస్టులు మంజూరు చేస్తున్నారు. సిసిఇ ప్రయోగాలు, నోట్ బుక్స్‌లో పరీక్షలు, ఆన్‌లైన్ రిపోర్టులు, రికార్డులు ఉపాధ్యాయుల బోధనా సమయాన్ని హరిస్తున్నాయి. విద్యార్థికి తెలియకుండా పరీక్షించే విధానం చివరకు పరీక్షల చుట్టూనే తిరుగుతుంది. ఆన్‌లైన్ పరీక్ష వ్రాయడానికి కంప్యూటర్ పరిజ్ఞానం అందరికి లేదన్నారు. ఈ పరీక్ష ఆధారంగా భవిష్యత్తులో బదిలీలలో పాయింట్లు, పదోన్నతులలో ప్రాధాన్యత ఇస్తారేమో అని ఉపాధ్యాయులలో ఆందోళన నెలకొని వుందన్నారు.

కావున ప్రభుత్వం వెంటనే ఆన్‌లైన్ పరీక్షను విరమించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యుటియఫ్ నాయకులు దావీదు, హనుమంతు, ఎం.నాగరాజు, జ్ఞానప్రకాష్, శాంతిరాజు, విజయ్, గోపాలు, పెద్దారెడ్డి, ఖాజా, రాఘవేంద్ర, భాస్కర్, కౌలన్న, శ్రీనివాసులు, ఆంజనేయులు, రఫీక్, యు.రాజు తదితరులు పాల్గొన్నారు.

**అనంతపురం జిల్లా**



ఎస్‌టిఎఫ్‌ఐ 17వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యుటియఫ్ జిల్లా కార్యాలయంలో ఉద్యమ పతాకాన్ని జిల్లా గౌరవాధ్యక్షులు సికె నాగేంద్రబాబు ఎస్‌టిఎఫ్‌ఐ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం జిల్లా అధ్యక్షులు ఎం. సుధాకర్ అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర కార్యదర్శి ఎస్.మహమ్మద్‌జిలాన్ మాట్లాడుతూ స్కూల్ అసిస్టెంట్లకు సామర్థ్య పరీక్షలు అవసరం లేదని, డిఎస్‌సి ద్వారా మెరిట్ ప్రాతిపదికన ఎంపిక కాబడిన ఉపాధ్యాయులు మరియు గత 5 సంIIలుగా టెట్‌నందు ఉత్తీర్ణత పొంది డిఎస్‌సికి అర్హత పొందిన ఉపాధ్యాయులు ప్రతి సంవత్సరం విద్యాశాఖ ఏర్పాటు చేసే వృత్యంతర సామర్థ్య శిక్షణలు ఉండగా, నేషనల్ సర్వే నివేదికల ఆధారంగా ఉపాధ్యాయులలో బోధనా సామర్థ్యంలో లోపం ఉన్నట్లు నిరూపించే ప్రయత్నాలు మానుకోవాలని అన్నారు.

అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎం.సుధాకర్, కె.నాగేంద్ర మాట్లాడుతూ పాఠశాలల రిపోర్టులు, విద్యా శాఖకు ఏ డేటా కావాలన్నా ఆన్‌లైన్ అప్‌లోడ్ చేయడంతో బోధన సమయమంతా వృధా అయిపోయి, బడుగు బలహీన వర్గాల విద్యా ర్థులకు గుణాత్మక విద్యను ఏ విధంగా అందిస్తారని, ప్రభుత్వం కార్పొరేటీకరణను ప్రోత్సహించడానికి ఈ ప్రయోగాలు చేస్తున్నారని దీనిని ప్రతి ఉపాధ్యాయుడు త్రిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి బి.రామకృష్ణ, మండల నాయకులు వెంకట రాముడు, శివరుద్రకొండప్ప, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ రద్దుకై ర్యాలీలు - సమావేశాలు

**శ్రీకాకుళం జిల్లా**

**రాజాం :**

**సిపిఎస్ రద్దుకై "చలో పార్లమెంట్"ను విజయవంతం చేయండి**



యుటియఫ్ రాజాం డివిజన్ శాఖ సమావేశం డివిజన్ కార్యదర్శి పక్కివాసు అధ్యక్షతన ఆగస్టు 22న జరిగినది. "రియో ఒలింపిక్స్"లో తెలుగుతేజం పివి సింధు సాధించిన పతకంనకు యుటియఫ్ అభినందనలు తెలియజేయడం జరిగినది. కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానమును రద్దు చేసి పాత పెన్షన్ విధానంను పునరుద్దరింప చేయాలని కోరుతూ దేశవ్యాప్తంగా ఎస్‌టిఎఫ్ఐ ఆధ్వర్యంలో నవంబర్ 29న "మార్చ్ టూ పార్లమెంట్" కార్యక్రమం నిర్వహించబడుతుందని, ఉపాధ్యాయులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొనాలని యుటియఫ్ జిల్లా అధ్యక్షులు రెడ్డి మోహనరావు అన్నారు. వాసు మాట్లాడుతూ నెలవారి ప్రమోషన్స్ జిల్లాలో వెంటనే ఇవ్వాలని, ప్రభుత్వ పాఠశాల బలోపేతా నికి ప్రభుత్వం, ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో అన్ని మండల శాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పి.సురేష్ కుమార్, ఎం.కృష్ణమూర్తి, పి.మురళి, జె.నీలయ్య, డి.కృష్ణా రావు, ఎస్.బాబురావు నాయుడు, బి.గౌరిశ్వరరావు, ఆర్.ధర్మరాజు, తిరుపతి రావు, ఆర్.సుధాకర్, వై.కంటి, బి.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

**పశ్చిమగోదావరి జిల్లా**

**భీమవరం :**

**సిపిఎస్ రద్దు కోరుతూ కోటి సంతకాల సేకరణ ప్రారంభం**



సిపిఎస్ రద్దుచేసి, పాత పెన్షన్ విధానం అమలు చేయాలని భీమవరం ప్రకాశం చౌక్ సెంటర్‌లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని యుటియఫ్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపీమూర్తి తొలి సంతకాన్ని చేసి ప్రారంభించి మాట్లాడుతూ నూతన పెన్షన్‌లో ఉద్యో గుల నుండి 10% వసూలుచేసి దానిని షేర్‌మార్కెట్లో పెట్టి ప్రభుత్వం వ్యాపారం చేస్తూ కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా ఉద్యోగ, ఉపాధ్యాయుల జీవన భద్రతను దెబ్బతీసే విధంగా ప్రవరిస్తోందని వారన్నారు.

నూతన పెన్షన్ విధానం కొరకు పార్లమెంట్‌లో 2013లో పిఎఫ్ఆర్‌డిఏ రూపంలో చట్టం తీసుకొచ్చినప్పుడు కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు వున్న అన్ని రాజకీయ పార్టీలు (వామపక్షాలు మినహా) మద్దుతు తెలిపాయన్నారు. సిపిఎస్ రద్దు కోసం ఎస్‌టిఎఫ్ఐ ఆధ్వర్యంలో జరిగే అన్ని పోరాటాలలో ఉద్యోగ, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. నవంబర్ 29న "చలో పార్లమెంట్" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

భీమవరం డివిజన్ ఎన్‌జిఓ అధ్యక్షులు మరియు జెఏసి చైర్మన్ కె.కామరాజు మద్దతుగా పాల్గొని సిపిఎస్ వల్ల కలిగే నష్టాలను వివరించారు. సిపిఎస్ రద్దుకు యుటియఫ్ చేసే అన్ని కార్యక్రమాలకు ఏపిఎన్‌జిఓ మరియు జెఏసి తరపున పూర్తి మద్దతు వుంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమాన్ని యుటియఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సిహెచ్ పట్టాభి రామయ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు పి.సీతారామరాజు, ఎంఐ విజయకుమార్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు పి.శ్రీనివాసరాజు, ఉండి మండల అధ్యక్షులు కె.సాయిరామ్, పాలకొడేరు మండల అధ్యక్ష, కార్యదర్శులు పివెస్ విజయరామరాజు, జి.సుధాకర్, కాళ్ళ మండల అధ్యక్షులు రవిచంద్రకుమార్ మరియు వై.బుచ్చిరాజు, మల్లుల శ్రీనివాస్, పిల్లి శ్రీనివాస్, ఆర్.శర్మ, చెన్నకేష్, రాజేష్‌కుమార్, వర్మ, శ్రీనివాస్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

**తూర్పుగోదావరి జిల్లా**

**రాజోలు :**

**కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం కోరుతూ సంతకాల సేకరణ**




కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం రద్దు కోరుతూ యుటియఫ్ రాజోలు మండలశాఖ ఆధ్వర్యంలో ఆగస్టు 30న సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు యు.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, పిఆర్‌సి అరియర్స్ వెంటనే చెల్లించాలని, పండిట్, పిఇటి అప్‌గ్రేడేషన్ జిఓ వెంటనే విడుదల చేయాలని, ఉపాధ్యాయులకు

ప్రభుత్వం విద్యార్థులకు ఇంకను సరఫరా చేయాల్సిన ఉచిత పుస్తకాలను వెంటనే విడుదల చేయాలని, ఉపాధ్యాయులకు ఏకీకృత సర్వీస్ రూల్స్‌ను వెంటనే రూపొందించి ప్రమోషన్లు కల్పించా లని, పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో మండలశాఖ గౌరవాధ్యక్షులు ఎన్.పుల్లయ్య, ప్రధానకార్యదర్శి కె.రామ్‌కుమార్, మోటూరి సుబ్బారావు, అడబాల కాశీ విశ్వేశ్వర రావు, సిహెచ్.దుర్గాప్రసాద్, బిళ్ళరాచయ్య, రేకపల్లి నాగేశ్వరరావు, గటిగంటి శ్రీనివాస్, వైవివి ప్రసాద్, జె.తాతారావు, జివి భాస్కర రావు, కెవిఎన్ బాబు, ఎ.సత్తిబాబు, కె.రామదుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

**కృష్ణ జిల్లా**

**కలిదిండి :**

**సిసిఎస్ విధానాన్ని రద్దు చేయాలి**



ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని యుటియఫ్ మండల శాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు వై.వెంకటేశ్వర రావు, నున్న ఆంజనేయులు డిమాండ్ చేశారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ యుటియఫ్ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సిపిఎస్ విధానం వల్ల ఉద్యోగుల పదవీ విరమణ అనంతరం వారికి భద్రత ఉండదన్నారు. ఉద్యోగి సర్వీస్ కాలంలో మరణిస్తే వారి కుటుంబ సభ్యులకు ఎటువంటి ఆర్థిక భద్రత ఉ ండదన్నారు. అందుకే సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ సంతకాల సేకరణ చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు నాగరాజు, రవీంద్ర, నాగేశ్వరరావు, రేణుకాలరావు, రామకృష్ణ, రాఘవయ్య, నరేంద్ర పాల్గొన్నారు.

**గుంటూరు జిల్లా**

**సామాజిక భద్రత కలిగించే పాతపెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలి - కెఎస్ లక్ష్మణరావు**

సామాజిక భద్రత కలిగించే పాతపెన్షన్ విధానాన్ని పునరుద్దరించా లని నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేయాలని మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు డిమాండ్ చేశారు. యుటియఫ్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో యుటియఫ్ హాల్‌నందు సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని – కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జరిగినది. ఈ సమావేశానికి యుటియఫ్ జిల్లా అధ్యక్షులు కె.నాగమల్లేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ పెన్షన్ భారమయ్యిందనే సాకుతో పెన్షన్ ఫండును ప్రైవేట్ వాళ్ళ చేతిలో పెట్టి భద్రతలేకుండా చేసే కుటిల ఎత్తుగడ పాలకవర్గాలు చేశాయని విమర్శించారు. హక్కుగా వున్న పెన్షన్‌ను లేకుండా చేసి సిపిఎస్ విధానాన్ని తెచ్చిన ప్రభుత్వ విధానాన్ని తిప్పికొట్టేందుకు పోరాటం ద్వారానే సాధ్యం అని చెప్పారు. వామపక్ష ప్రభుత్వం త్రిపుర ఇప్పటికీ పాత పెన్షన్ విధానాన్ని అమలు జరుగుతుందని తెలిపారు.

యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆర్థిక సంస్కరణలో భాగంగా ప్రజలను, ఉద్యోగ, ఉపాధ్యాయులను చీల్చి బలహీన పర్చడం ద్వారా అసంతృప్తులను ఉద్యమంలోకి మారకుండా పాలకులు చూస్తారని చెప్పారు. ఈ నేపథ్యంలోనే సిపిఎస్ ప్రత్యేక ఉద్యమం అని చెబుతూ ఉమ్మడిగా ఉద్యమాలు చేయడం ద్వారానే సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారు. యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిహెచ్.పద్మావతి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ హక్కులను హరించే విధానాలను వ్యతిరేకంగా ఉద్యమించాలని డిమాండ్ చేశారు.

యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.హనుమంత రావు మాట్లాడుతూ నవంబర్ 29న జరిగే 'చలో ఢిల్లీ' కార్యక్రమాన్ని సిపిఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని కోరారు. యుటియఫ్ జిల్లా కోశాధికారి పి.ప్రేమ్‌కుమార్, జిల్లా కార్యదర్శి ఎం. కళాధర్, జి.వి.పూర్ణయ్య తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమం అనంతరం శంకర్‌విలాస్ సెంటర్‌లో సంతకాల సేకరణ చేశారు. కార్యక్రమంలో జగదీష్, రంగారావు, ఏ.వెంకటేశ్వరరావు, బురాన్ ఆలి, ఆదినారాయణ, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కర్నూలు జిల్లా**

**కోసిగి :**

**సిపిఎస్ రద్దు విధానాన్ని రద్దు చేయాలి**



కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానమును రద్దు చేసి పాత పెన్షన్ విధానంను పునరుద్దరించాలని డిమాండ్ చేస్తూ ప్రధానమంత్రికి లేఖ రాస్తూ కోటి సంతకాల సేకరణలో భాగంగా కోసిగి బస్టాండులో యుటియఫ్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది. అనంతరం మండల సహాధ్యక్షులు రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ సిపిఎస్ విధానాన్ని రద్దుచేసే వరకు తమ పోరాటం ఆగదన్నారు. సంతకాల సేకరణ కార్యక్రమంలో పెద్దఎత్తున ఉపాధ్యాయులు, ఉద్యోగులు పాల్గొన్నారు. వారిని ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రపంచ బ్యాంకు ఆర్థిక విధానాల ఒప్పందం మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాన్ని 2004 తర్వాత ఉద్యోగంలో చేరిన వారికి సిపిఎస్ విధానాన్ని అమలు చేస్తున్నారని, ఇది లోపభూయిష్టమయినదని, 35 సం॥లు ప్రజలకు సేవలు అందించిన ఉద్యోగులకు పదవీ విరమణ అనంతరం పెన్షన్ అమలు చేయలేకపోవడం ప్రభుత్వాలు సిగ్గుమాలిన చర్య అని, కావున దీన్ని వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. నవంబర్ 29న "చలో పార్లమెంట్" ముట్టడి కార్యక్రమం చేపడుతు న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాదాపు 250మందిపైగా ఉపా ధ్యాయులు, ఆర్టీసి, బ్యాంకు, రెవెన్యూ, హెల్త్, పంచాయితీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# వివిధ సమస్యలపై ర్యాలీలు - ధర్నాలు

**విజయనగరం జిల్లా**

**మున్సిపల్ టీచర్లు స్థానిక సమస్యలపై పోరాటం**

విజయనగరం మున్సిపల్ పరిధిలోగల పాఠశాలలు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విజయనగరం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. విజయనగరం మున్సిపల్ శాఖ అధ్యక్షులు కె.రాము అధ్యక్షతన జరిగిన ధర్నా శిబిరాన్ని జిల్లా గౌరవాధ్యక్షులు ఎ.శివవర్మ ప్రారంభించారు. అనంతరం ధర్నా శిబిరాన్ని ఉద్దేశించి యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు, పాఠశాలల సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్య వైఖరిని ఖండించారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు గల ఉన్నత పాఠశాలలకు ప్రధానోపాధ్యాయులను నియమించకపోవడం, పదోన్నతులు కల్పించకపోవడం, కామన్ సీనియార్టీ లిస్టును తయారు చేయకపోవడం, వృత్తి విద్యాకోర్సులను అన్ని హైస్కూళ్లకు విస్తరించకపోవడం వంటి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

విజయనగరం మున్సిపల్ పరిధిలో నూతన పాఠశాలలు ఏర్పాటు చేయాలని, జనాభారీత్యా పాఠశాలలు అవసరమని, మున్సిపల్ యంత్రాంగం దీనిపై స్పందించాలని యుటియఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.శేషగిరి అన్నారు.

యుటియఫ్ జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసరావు, పైడితల్లి, సూర్యానారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ.కృష్ణారావు, నాయకులు జి.నిర్మల, జి.వెంకటరావు, రమేష్ పట్నాయక్, జె.ఈశ్వరరావులతో పాటు పార్వతీపురం మున్సిపల్ శాఖ ప్రధానకార్యదర్శి కె.భాస్కరరావులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సర్వీస్ అంశాలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్య లతో కూడిన వినతిపత్రాన్ని కమీషనర్‌కు అందజేశారు.

**పశ్చిమగోదావరి జిల్లా**

**డిఇఓను తక్షణమే సస్పెండ్ చేయాలి - సంఘాల డిమాండ్**

**ఏలూరు :**

జిల్లా విద్యాశాఖాధికారి జిల్లాలో పాఠశాల స్కూలు క్యాలెండర్‌ను విస్మరించి స్వంత అజెండాతో పాఠశాల విద్యా వ్యవస్థను నాశనం చేసే విధంగా నియంతృత్వ పోకడలతో నియంతలా వ్యవహరించడం పట్ల తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ 12 ఉపాధ్యాయ సంఘాలు యుటియఫ్, పిఆర్‌టియు, ఏపిటిఎఫ్-1938, డిటిఎఫ్, ఏపియుఎస్, ఏపిపిటిఏ, వైఎస్ఆర్‌టిఎఫ్, బిటిఏ, ఎంబిటిఎస్, ఎఎస్‌టియు, పిఇటి, ఎస్‌ఎల్‌టిఏ ఆధ్వర్యంలో వేలాదిమందితో సెప్టెంబర్ 1న జిల్లా విద్యా శాఖాధికారి కార్యాలయము వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ధర్నా శిబిరానికి అధ్యక్షవర్గంగా బి.గోపీమూర్తి, పి.వెంకటేశ్వరరావు వ్యవహరించారు. ధర్నా శిబిరాన్ని ఫ్యాప్టో చైర్మన్ పి.బాబురెడ్డి, జాక్టో చైర్మన్ ఎం.కమలాకర్ ప్రారంభించారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రాము సూర్యారావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా జిల్లాలో అధికారుల మెప్పుకోసం రకరకాల కార్యక్రమాలతో ఇబ్బంది పెట్టడం సమంజసం కాదన్నారు. డిఇఓ వైఖరిపై శాసనమండలిలోను, విద్యాశాఖ కార్యదర్శి, కమీషనర్‌లతో చర్చిస్తామన్నారు. ఫ్యాప్టో చైర్మన్ పి.బాబురెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యా యులను పాఠశాలల్లో బోధనా కార్యక్రమాలకు దూరంచేస్తూ ప్రతీది ఆన్‌లైన్ చేయాలని, బడిగంటలు పేరుతో ఉపాధ్యాయులను నడిరోడ్డు మీద పడవేసే విధంగా వ్యవహరించడం శోచనీయమన్నారు. పశ్చిమ గోదావరి జిల్లాలో ప్రారంభమైన ఉద్యమాన్ని రాష్ట్ర వ్యాపిత ఉద్యమంగా నిర్మిస్తామని అన్నారు. ఏపిటిఎఫ్ 1938 రాష్ట్ర ప్రధానకార్యదర్శి వై. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ స్కూల్ ఇన్‌స్పెక్షన్ కోడ్ ఆఫ్ కాండక్ట్‌కు భిన్నంగా సందర్శించిన పాఠశాల ఉపాధ్యాయులను అక్కడికక్కడే సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించి ఉపాధ్యాయుల మానసిక స్థైర్యాన్ని దెబ్బతీస్తున్నారని డిఇఓ వైఖరిని ఖండించారు.

కృష్ణా, గుంటూరు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ నియంతలా వ్యవహరించిన అధికారులు సస్పెండ్ అయిపోయారన్నారు. ఉపాధ్యాయుల ఆత్మాభిమానాన్ని దెబ్బతీస్తున్న డిఇఓను తక్షణమే సస్పెండ్ చేయాలన్నారు. ఏపియుఎస్ రాష్ట్ర అధ్యక్షులు దండు బాపిరాజు మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖాధికారి గత సంవత్సరం బేస్‌మెంట్‌ను వ్యతిరేకించిన సందర్భంలో వచ్చే విద్యా సంవత్సరం నుండి బేస్‌మెంట్ అమలు చేయమని హామినిచ్చి అందుకు భిన్నంగా వ్యవహరించటం శోచనీయం అన్నారు. ధర్నాలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శులు షేక్ సాబ్జీ, ఎస్.జయప్రభ, అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పి.జయకర్, బి.గోపీమూర్తి, పిఆర్‌టియు రాష్ట్ర కార్యదర్శి పి.ఆంజ నేయులు, వివిధ సంఘాల నాయకులు పి.వెంకటేశ్వరరావు, కెవి సుబ్బారావు, ఆర్‌విఎం శ్రీనివాస్, జి.కృష్ణ, కె.నరహరి, ఎన్.శ్రీనివాస రావు, కె.రాజ్‌కుమార్, వి.ధర్మరాజు, సాంబశివరావు, సిహెచ్ సుధీర్, జి.వెంకటేశ్వరరావు, మనోకుమార్, ఎం.ఎన్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా జెఏసి చైర్మన్ ఎల్.విద్యాసాగర్ మాట్లాడుతూ డిఇఓ ఉపాధ్యాయులను వర్గాలుగా విడదీసి పబ్బం గడుపుకోవాలనే ఆలోచన విరమించుకుని ప్రశాంత వాతావరణం కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. పోరాటానికి మద్దతుగా ఎన్‌జిఓ జిల్లా కార్యదర్శి ఆర్‌ఎస్ హరనాథ్, సిహెచ్.శ్రీనివాసు తదితరులు మద్దతు ప్రకటించారు. చర్చలకు ఆహ్వానించిన జిల్లా విద్యాశాఖాధికారి సుదీర్ఘంగా 4 గం॥లు చర్చలు జరిపి అంగీకారానికి వచ్చి వేదికపైకి వచ్చి దానికి భిన్నంగా చర్చలు విఫలం కావటాన్ని ఉపాధ్యాయ జెఏసి తీవ్రంగా పరిగణించి తదుపరి కార్యచరణ ప్రకటించింది. సెప్టెంబర్ 2వ తేదీన జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయులు బ్లాక్ బ్యాడ్జీలతో పనిచేయాలని, 3వ తేదీ నుండి రిలే నిరాహారదీక్షలు, 7వ తేదీ నుండి నిరవధిక నిరాహార దీక్షలకు పిలుపునిచ్చినట్లు నాయకులు ప్రకటించారు.

**పిఎఫ్ ఋణాలు సత్వర మంజూరుకు సిఇఓ హామీ**

జిల్లా పరిషత్తు పిఎఫ్ ఋణాలు మంజూరులో జరుగుచున్న అవక తవకలపై విచారణ నిర్వహించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆగస్టు 24న యుటియఫ్ జిల్లా శాఖ చేపట్టిన ఆందోళన కార్యక్రమంలో జరిగిన నిరాహారదీక్షా శిబిరంలో ఎమ్మెల్సీ రాము సూర్యావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల ప్రావిడెంట్ ఫండ్‌ను గృహ నిర్మాణానికి, వైద్య ఖర్చులు, పిల్లల వివాహాలు విద్యావసరాలకు ఉపయోగ పడుతుందని దాచుకుంటుంటే సకాలంలో దాచుకున్న డబ్బును ఋణాలు మంజూరు చేయకుండా ఉపాధ్యాయులను ముప్పతిప్పలు పెట్టడం సరికాదన్నారు. సత్వరమే ఋణాలు మంజూరుచేసి టీచర్ల అవసరాలకు ఆదుకోవాలన్నారు. శిబిరాన్ని సందర్శించి మద్దతు ప్రకటించిన జెఏసి చైర్మన్ ఎల్.విద్యాసాగర్ మాట్లాడుతూ ఋణాల మంజూరులో వివక్షత చూపిస్తున్న సూపరిండెంట్‌ను విధుల నుండి తొలగించి పిఎఫ్ ఋణాల సిస్టమ్‌ను ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్నం జరిగిన చర్చల్లో జెడ్‌పి సిఇఓ డి.సత్య నారాయణ సంబంధిత సూపరిండెంట్‌ను బాధ్యతలనుండి తొలగించినట్లు తెలియ జేసి, ఉపాధ్యాయుల ఋణాలు సత్వర మంజూరుకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. మిగిలిన సమస్యలపై డిప్యూటీ సిఇఓతో సమావేశం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

చర్చల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రాము సూర్యారావు, జెఏసి చైర్మన్ ఎల్.విద్యాసాగర్, ఎన్జిఓ సంఘం జిల్లా వైస్‌ప్రెసిడెంట్ రామకృష్ణ, యుటియఫ్ కార్యదర్శి షేక్ సాబ్జీ, జిల్లా గౌరవాధ్యక్షులు ఎం.రామ కృష్ణ, అధ్యక్షులు జి.జయకర్, కోశాధికారి పి.వి.నరసింహారావు పాల్గొన్నారు. నిరాహారదీక్షల్లో జిల్లా కోశాధికారి పి.వి.నరసింహారావు, సహాధ్య క్షురాలు వి.కనకదుర్గ, జిల్లా కార్యదర్శి విబివిఎస్ సుబ్రహ్మణ్యం, జిల్లా కార్యవర్గ సభ్యులు దేవానంద్, టి.రవికుమార్, వివి రాఘవులు, డి. లింగేశ్వరరావు, ఎస్.బాబి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

**భీమవరం :**

**డిఇఓ వైఖరిపై ఉపాధ్యాయ సంఘాల నిరసన ప్రదర్శన**

స్థానిక పిఎస్ఎం బాలికోన్నత పాఠశాలనందు ఆగస్టు 19న ఉపాధ్యాయ సంఘాల సమావేశం జరిగినది. ఈ సమావేశంలో యుటియఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సిహెచ్.పట్టాభిరామయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులను డిఇఓ బెదిరించే విధంగా, మానసిక ఆందోళన కలిగించే విధంగా వ్యవహరించడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. డిఇఓ తన వైఖరి మార్చుకోవాలని కోరారు.

అనంతరం పిఎస్ఎం బాలికోన్నత పాఠశాల నుండి భీమవరం తహశీల్దారు కార్యాలయం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శులు ఎంఐ విజయకుమార్, సిహెచ్.వి.సత్యనారాయణ, పిఆర్టియు రాష్ట్ర కార్యదర్శి ఎంపిఎస్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు సిహెచ్.చటం, చంద్ర శేఖర్, డిటిఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్.శ్రీనివాసరావు, యుటియఫ్ సీనియర్ నాయకులు జివి రామానుజరావు, జి.భూలక్ష్మీ, పిఎన్ విజయ రామరాజు, ఆర్.కమల్‌రాజు, కెహెచ్ సాయిరాం, జి.సుధాకర్, సిహెచ్ కుమారబాబ్జీ, డి.పుల్లారావు, టి.సురేష్, శర్మ, వామనమూర్తి, మురళీధర్ శ్రీనివాస్, పిఆర్టియు నాయకులు డి.దావీదు, సిహెచ్.ఈశ్వరరావు, రమేష్‌కుమార్, నరసింహారావు తదితరులు ఉపాధ్యాయులు హాజరయ్యారు.

**బోధనేతర కార్యక్రమాల బహిష్కరణ**

స్కూల్ క్యాలెండర్‌లో లేని బేస్మెంట్ పరీక్షల నిర్వహణ, మార్కులు ఆన్‌లైన్ చేయుట, యాప్‌లలో కార్యక్రమాల ఫోటోలు అప్‌లోడ్ చేయడం, కిచెన్ గార్డెన్ నిర్వహణ, 46 కాలమ్స్ ప్రొఫార్మా ఆన్‌లైన్ చేయుట మొ॥ బోధనేతర కార్యక్రమాలను బహిష్కరించుటకు పశ్చిమ గోదావరి జిల్లా ఉపాధ్యాయల సంఘాల జెఏసి ఏకగ్రీవంగా ఆమోదించి యున్నందున వారి పిలుపుమేరకు భీమవరం మండల విద్యాశాఖా ధికారి వారికి సెప్టెంబర్ 4న నోటీసును అందజేయుట జరిగినది. ఈ కార్యక్రమంలో మండల యుటియఫ్ ప్రధానకార్యదర్శి మరియు యుటియఫ్ రాష్ట్ర కౌన్సిరల్ సిహెచ్.పట్టాభిరామయ్య, పిఆర్టియు మండల అధ్యక్షులు బి.త్రినాధరావు, వైఎస్ఆర్టిఎఫ్ మండల అధ్యక్షులు సిహెచ్.విజయసారధి పాల్గొన్నారు.

**తూర్పుగోదావరి జిల్లా**

**టిఎస్ఐటి రద్దుకు కదం తొక్కిన హైస్కూల్ ఉపాధ్యాయులు**



యుటియఫ్ తూర్పుగోదావరి జిల్లా శాఖ పిలుపుమేరకు జిల్లాలోని 5 విద్యా డివిజన్ కేంద్రాలలోను ఆగస్టు 17న హైస్కూల్ ఉపాధ్యాయులు పెద్దఎత్తున ర్యాలీచేసి నిరసనలు తెలియజేశారు. విద్యా ప్రణాళికలో ఎటువంటి మార్పులు లేకుండా విద్యాబోధన జరిపేందుకు ఉపాధ్యాయులకు అవకాశమివ్వాలని, వారి బోధనా సమయానికి ఏ విధమైన ఆటంకాలు కల్పించవద్దని, కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న సిబ్బందిని నియమించడం ద్వారా పని ఒత్తిడి తగ్గించాలని, ఉపాధ్యాయ సామర్థ్య పరీక్షను రద్దు చేయాలని నినదించారు.

**కాకినాడ :**



కాకినాడ ఉప విద్యాశాఖాధికారి కార్యాలయం వద్ద జరిగిన నిరసన ప్రదర్శనకు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జోగా అప్పారావు నాయకత్వం వహించారు. జిల్లా కార్యదర్శులు చక్రవర్తి, చలపతి, వి.సోనీ, సిహెచ్‌వి రమణలు ప్రసంగించారు. ఐచ్ఛిక సెలవులు, స్థానిక సెలవులు సమాచారం ఇచ్చి వాడుకోవచ్చునని, వాటిపై ఎటువంటి ఆంక్షలు ఉండవని స్పష్టం చేశారు.

**రాజమండ్రి :**

రాజమండ్రి ఉప విద్యాశాఖాధికారి కార్యాలయం వద్ద జరిగిన నిరసన ప్రదర్శనకు జిల్లా అసోసియేట్ అధ్యక్షురాలు ఎన్.అరుణకుమారి నాయకత్వం వహించారు. జిల్లా కార్యదర్శులు ఎ.షరీఫ్, టిజి వాషింగ్టన్ ఉపాధ్యాయుల నుద్దేశించి ప్రసంగించారు.

**అమలాపురం :**



అమలాపురం ఉప విద్యాశాఖాధికారి కార్యాలయం వద్ద జరిగిన నిరసన ప్రదర్శనకు జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వరరావు నాయకత్వం వహించారు. జిల్లా కార్యదర్శులు బేతినీడి శ్రీనివాసరావు, నల్లి విశ్వనాథ్, జె.సత్యనారాయణ, ఎం.వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు కె.సత్యనారాయణ తదితరులు ఉపాధ్యాయులనుద్దేశించి ప్రసంగించారు. సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకువెళ్తా మన్నారు.

**రామచంద్రపురం :**

పిఠాపురం ఉప విద్యాశాఖాధికారి కార్యాలయం వద్ద జరిగిన నిరసన ప్రదర్శనకు జిల్లా కోశాధికారి కెవి ప్రసాద్ బాబు నాయకత్వం వహించారు. జిల్లా కార్యదర్శులు జి.అప్పలనాయుడు, పి.నాగేశ్వరరావు, ఆర్‌వి రమణమూర్తి ఉపాధ్యాయులనుద్దేశించి ప్రసంగించారు.



**చిత్తూరు జిల్లా**

**పలమనేరు :**

### ఉపాధ్యాయుల ఆన్‌లైన్ పరీక్షను రద్దు చేయాలి - ఫ్యాప్టో

రాష్ట్రంలో పాఠశాలల్లో పనిచేయుచున్న స్కూల్ అసిస్టెంట్లకు సామర్థ్య పరీక్షలు ఆన్‌లైన్‌ద్వారా నిర్వహించాలనడం సమంజసం కాదని దీనిని వెంటనే రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) డిమాండ్ చేసింది. ఈ పరీక్ష ఉపాధ్యాయుల సామర్థ్యాన్ని వెలికి తీయడానికి కాకుండా వారిని అవమానించే విధంగా వుందని విమర్శించారు. పలమనేరులోని ఎంఆర్‌సి కార్యాలయం ముందర అన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.సోమచంద్రారెడ్డి మాట్లాడుతూ మారిన పాఠ్యాంశాలకనుగుణంగా ప్రతి సంవత్సరం పున:శ్చరణ తరగతులు నిర్వహిస్తున్నారని అవసరమైతే దీనిని మరింత విస్తృతపరచ వచ్చన్నారు. ఈ పరీక్షా విధానంవల్ల భవిష్యత్తులో అనేక విపరిణామాలకు దారితీసే అవకాశం వుందన్నారు. కనుక ఈ పరీక్షను రద్దుచేసి అందురు ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఎన్ఎస్ వెంకట్రామన్, పి.సుధాకరరెడ్డి, కె.ప్రసన్న కుమార్, మునాఫ్, నాగరాజు, జయకుమార్, గురుమూర్తిశెట్టి, విజయ కుమార్, నటరాజు, గురుప్రసాద్, అమానుల్లాఖాన్ వివిధ ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ధర్నా

పలమనేరు మున్సిపాలిటీ పరిధిలో 8 కి.మీ.ల ఏరియాలో పని చేస్తున్న పాఠశాలల ఉపాధ్యాయులు మరియు ఉద్యోగులకు పెంచిన ఇంటిఅద్దె అలవెన్స్ 14.5%ను అమలు చేస్తూ గెజిట్ నోటీఫికేషన్ విడుదల చేయాలని, ఉపాధ్యాయులకు నిర్వహించతలపెట్టిన ఆన్‌లైన్ పరీక్షను వెంటనే రద్దు చేయాలని, సిపిఎస్ రద్దు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేస్తూ పలమనేరు ఎంఆర్‌సి కార్యాలయం వద్ద ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఆగస్టు 17న భారీ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ధర్నాను ఉద్దేశించి యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.సోమచంద్రా రెడ్డి మాట్లాడుతూ "జిల్లాలోని పలమనేరు, పుంగనూరు, పుత్తూరు, నగరి పట్టణాకుల హెచ్ఆర్ఏను 12% నుంచి 14.5%నకు పెంచుతూ ప్రభుత్వం జిఓ నం.48ను విడుదలచేసి, సంవత్సన్నరకాలం గడిచినా అమలుకు నోచుకోలేదన్నారు. దీనికి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు.

స్థానిక శాసన సభ్యులు ఎన్.అమరనాథ్ రెడ్డి విచ్చేసి, శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లాస్థాయి సమస్యలను జిల్లా పాలనాధికారి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తానని, ఉపాధ్యాయుల ఆన్‌లైన్ పరీక్షరద్దు, సిపిఎస్ విధానం రద్దుపై అసెంబ్లీలో తీర్మానానికి, ఉపాధ్యాయుల పెండింగ్ డిఏ బకాయిలు, పిఆర్‌సి అరియర్స్ చెల్లింపుకు సంబంధిత మంత్రులు, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తానని" అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ఆర్‌వి బాలాజి, వైస్ చైర్మన్ చాంద్‌భాషా, ఉపాధ్యాయ సంఘాల నాయకులు నాగరాజు, గురుప్రసాద్, గురుమూర్తిశెట్టి, నటరాజా, వెంకటరామన్, మునాఫ్, సుబ్రహ్మణ్యం, టి.రవి, విజయ్ కుమార్, అస్లాం, అమానుల్లాఖాన్, పుష్పావతి, గాయత్రి, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

**కడప జిల్లా**

### 13న పరీక్ష రద్దు చేయాలని ర్యాలీ - ధర్నా

### ఉపాధ్యాయుల ఆన్‌లైన్ పరీక్ష రద్దు చేసేవరకు పోరాటం



కడప జిల్లా ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక సమావేశం ఆగస్టు 12న డిసిఇబి హాల్‌లో నిర్వహించారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక (ఫ్యాప్టో) నాయకులు మాట్లాడుతూ విద్యాశాఖ అధికారులు అర్థాంతరంగా స్కూల్ అసిస్టెంట్లకు ట్రైనింగ్ నీడ్స్ ఐడెంటిఫికేషన్ టెస్ట్ ఆన్‌లైన్ పరీక్ష నిర్వహించ తలపెట్టడం దుర్మార్గ చర్య అన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని బలహీనపరచటానికి ఇలాంటి అనవసరపు పరీక్షలు నిర్వహిస్తుందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాల్సిన ప్రభుత్వం ఉపాధ్యాయులను రిపోర్టులు తయారు చేసే గుమస్తాగా మారుస్తున్నదన్నారు. అధికారుల బెదిరింపులకు భయపడవద్దని మీకు అండగా ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ఉంటుందని తెలిపారు.

ట్రైనింగ్ నీడ్స్ ఐడెంటిఫికేషన్ టెస్ట్ పరీక్ష రద్దు చేయాలని డిసిఇబి హాల్‌నుండి డిఇఓ / ఆర్‌జెడి ఆఫీసుల వరకు ర్యాలీగా వెళ్ళి అక్కడ ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు జివి నారాయణ రెడ్డి, కె.శ్రీనివాసరాజు, కన్వీనర్ బి.లక్ష్మీరాజ, నాయకులు రఘునాథ్‌రెడ్డి, కె.చెంచురెడ్డి, రామక్రిష్ణరాజు, బి.సుబ్బరాయుడు, బివి సుబ్బయ్య, మూర్తి, శివశంకర్ రెడ్డి, మేకల శివార్జున, ఎస్.రామమోహన్‌రెడ్డి, ఎస్.నాగమునిరెడ్డి, ఆర్‌వి ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఆన్‌లైన్ పరీక్ష కమీషనర్ ఉత్తర్వులు దగ్ధం చేసిన యుటియఫ్

స్కూల్ అసిస్టెంట్స్ మరియు వ్యాయామ ఉపాధ్యాయులకు ఆన్‌లైన్‌లో పరీక్ష విద్యాశాఖ కమీషనర్ ఉత్తర్వులను రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కార్యాలయం వద్ద ప్రతులను యుటియఫ్ నాయకులు దగ్ధం చేశారు.

ఈ సందర్భంగా జిల్లా ప్రధానకార్యదర్శి బి.లక్ష్మీరాజా మాట్లాడుతూ ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వటానికి ఆన్‌లైన్‌లో ప్రతిభా పరీక్ష నిర్వహించటం అర్థరహితం, అధికారుల అవివేకానికి నిదర్శనమన్నారు. ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణ ఉండాలి తప్ప ఇలాంటి పరీక్షల పేరుతో ప్రభుత్వ విద్యాశాఖ నిర్వీర్యం చేయటానికి ఒక పన్నాగమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు పి.చంద్రశేఖర్, యుటియఫ్

# మోడల్ స్కూల్ టీచర్ల సమస్యల పరిష్కారానికై డైరెక్టరేట్ ఎదుట సెప్టెంబర్ 16, 17 నిరాహార దీక్షలు

మోడల్ స్కూళ్ళలో అపరిష్కృత సమస్యల పరిష్కారంకోసం ఎపిఎంఎస్‌టియఫ్ డైరెక్టరేట్ ఎదుట నిరాహారదీక్షలకు పిలుపు నిచ్చింది. సెప్టెంబర్ 16,17 ఉదయం 10 గంటలకు విజయవాడ లో డైరెక్టరేట్ ఎదుట నిర్వహిస్తున్న నిరాహార దీక్షలకు రాష్ట్రంలోని అన్ని మోడల్‌స్కూల్స్‌లో పనిచేస్తున్న ప్రిన్సిపల్స్, పిజిటి మరియు టిజిటిలు తరలి రావాలని ఆ సంఘ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.మురళీమోహన్, ఎన్.బోసుబాబులు పిలుపు నిచ్చారు.

గత మూడు సంవత్సరాలుగా పలుమార్లు విద్యాశాఖ డైరెక్టర్ కమీషనర్ మరియు విద్యాశాఖ కార్యదర్శికి అనేకసార్లు విన్నపాలు సమర్పించినా ఫలితం కనబడలేదని, ఏప్రిల్ 28వ తేదీ విజయవాడ లో మహాధర్నా నిర్వహించడం జరిగిందని, అయినప్పటికి సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం స్పందించలేదన్నారు.

మోడల్‌స్కూల్ ఉపాధ్యాయులకు 10వ పిఆర్‌సి వర్తింపు, సర్వీస్‌రూల్స్, 010హెడ్ ద్వారా జీతాలు, ఎపిజిఎల్ఐ, జిపిఎఫ్ స్కీమ్‌ల వర్తింపు, ఖాళీపోస్టుల భర్తీ, హిందీ పిజిటి పోస్టు కేటాయింపు, బాలికల కోసం వసతి గృహాలు ప్రారంభించడం, పొరుగు సేవల సిబ్బంది జీతాలను 10వ పిఆర్‌సి ప్రకారం చెల్లించడం పిజిటిలను ఇంటర్ స్పాట్ వాల్యుయేషన్‌కు అనుమతిం చడం, విద్యార్థులకు యునిఫాంలు పంపిణీ చేయడం, హాస్టల్స్ చుట్టూ ప్రహరీగోడలను నిర్మించడం అలాగే కారుణ్య నియామకాల ను చేపట్టడం లాంటి అనేక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నిరాహార దీక్షలు చేపడుతున్నా మన్నారు.

నాయకులు శ్రీధర్, కె.గాయత్రి, కె.నరసింహారావు, ఎస్. ఓబులేసు, శ్రీహరి, రఫీక్ అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

**బద్వేలు పట్టణం:**

**గురువులను పరీక్షించాలనుకుంటే ప్రతిఘటన తప్పదు**



ఉపాధ్యాయులకు సామర్ధ్య పరీక్షలు నిర్వహించాలనే ఆలోచనను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విరమించుకోకపోతే ఉపాధ్యాయులనుండి ప్రతిఘటన తప్పదని యుటియఫ్ కడప జిల్లా సహాధ్యక్షులు మాదన విజయకుమార్ హెచ్చరించారు. ఆగస్టు 12న బద్వేలు పట్టణంలోని స్థానిక ఎమ్మార్సీ ఆవరణలో ఉపాధ్యాయులకు సామర్ధ్య పరీక్షలు నిర్వహించాలనే ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ యుటియఫ్ ఆధ్వర్యంలో జిఓ కాపీలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ డిఎస్‌సి ద్వారా మెరిట్ ప్రాతిపదికన ఎంపిక కాబడిన ఉపాధ్యాయులు మరియు గత ఐదు సంవత్సరాలుగా టెట్‌నందు ఉత్తీర్ణత పొందితేనే డిఎస్‌సికి అర్హత పొందిన ఉపాధ్యాయులు ప్రతి సంవత్సరం విద్యాశాఖచే ఏర్పాటు చేస్తున్న వృత్యంతర సామర్ధ్య శిక్షణలు వుండగా, నేషనల్ సర్వే నివేదిక ఆధారంగా ఉపాధ్యాయులలో బోధనా సామర్ధ్యంలో లోపం వున్నట్లుగా నిరూపించే ప్రయత్నాలను చేస్తూ, ఉపాధ్యాయులకు సామర్థ్య పరీక్షలు నిర్వహించాలనుకోవడం తగదని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ నాయకులు వి.క్రిష్టఫర్, కె.కంచి రెడ్డి, చక్రపాణి, యస్.దేవానందం, రామాంజనేయరెడ్డి, మస్తాన్‌వలి, వెంకటరమణ, జయరాజు, రమణ, గురుమూర్తి, క్రిష్ణమూర్తి, అగస్టీన్ బాబు, ప్రధానోపాధ్యాయులు రఘురామిరెడ్డి, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**వేంపల్లి మండలం :**

**జిఓ ప్రతుల దహనం**



రాష్ట్రంలోని అందరు పాఠశాల సహాయకులకు మరియు వ్యాయామ ఉపాధ్యాయులకు శిక్షణా అవసరాల గుర్తింపు పరీక్షను నిర్వహించాలని జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులను యుటియఫ్ ఆధ్వర్యంలో వేంపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో దహనం చేయడం జరిగింది. జిల్లా కార్యదర్శి మహేష్‌బాబు మాట్లాడుతూ ఈ ఉత్తర్వులు ప్రభుత్వ ఉపా ధ్యాయులను అవహేళన చేయడానికే తప్ప చిత్తశుద్ధి ఎంతమాత్రం లేదని వారు తెలిపారు. కార్యవర్గ సభ్యులు శ్రీనివాసులు మాట్లాడుతూ కంప్యూటర్‌పై ఎటువంటి పరిజ్ఞానంలేని ఉపాధ్యాయులకు ఇది గుది బండగా మారుతుందని, టెట్, డిఎస్‌సి పరీక్షల ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులకు మరలా ఇలాంటి పరీక్షలు నిర్వహించి మానసికంగా దెబ్బతీయడానికి ప్రభుత్వం కుట్ర పన్నుతోందని దీనిని అన్ని ఉపాధ్యాయ సంఘాలు ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నాయని వారు తెలిపారు. కార్యక్రమంలో యుటియఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.గంగన్న, ఇ.అక్బర్‌భాష, ఆర్థిక కార్యదర్శి టివి రమణ, గంగరాజు, చంద్రమోహన్, ఇతర సంఘాల నాయకులు వెంటేశం శెట్టి, జనార్ధన్‌రెడ్డి, శిబ్యాల శ్రీనివాసులు పాల్గొన్నారు.

# సభలు - సమావేశాలు - సదస్సులు

**శ్రీకాకుళం జిల్లా**

**ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయండి**

పేదలు, దళితులు, గిరిజనులకు నిలయాలుగా వున్న ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్చలు చేపట్టాలని విద్యారంగానికి నిధులు పెంపుదల చేయాలని, ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ పిలుపునిచ్చారు.

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఇన్‌చార్జి హెచ్‌ఎం వి.గోవిందరావు అధ్యక్షతన ఆగస్టు 27న జరిగిన సమావేశం లో గిరిధర్ ప్రసంగిస్తూ సిపిఎస్ రద్దుకోసం, పిఆర్‌సి అరియర్స్ చెల్లింపు కోసం ఇతర విద్యారంగ సమస్యల పరిష్కారంకోసం కృషి చేయాలని కోరారు. సిపిఎస్ రద్దు కోసం నవంబర్ 29న 'చలో పార్లమెంట్' విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఇన్‌చార్జి హెచ్‌ఎం వెంకటరావు, కార్యదర్శి సిహెచ్.విశ్వనాథం, యుటియఫ్ జిల్లా కార్యదర్శి వై.ఉమాశంకర్, పొందూరు మండల శాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు బొడ్డేపల్లి జనార్ధనరావు, లక్ష్మణరావు, పివిడి ప్రసాద్, ఎస్.నర్సింహమూర్తి, జి.గోపాలరావు, ఉపాధ్యాయ నాయ కులు దుర్గారావు, గోవిందరావులు తదితరులు పాల్గొన్నారు.

**తూర్పుగోదావరి జిల్లా**

**ఉపాధ్యాయులలో చైతన్యం నింపుతున్న స్టడీ సర్కిల్స్**

ఆగస్టు 6న 'విద్యారంగంలో నూతన పరిణామాలు' అనే అంశంపై జిల్లాలో స్టడీసర్కిల్స్ జరిగాయి. రాజోలులో జిల్లా కార్యదర్శి ఎన్.విశ్వ నాథ్, అమలాపురంలో జిల్లా కార్యదర్శి ఎం.వెంకటేశ్వరరావు, కొత్త పేటలో జిల్లా కార్యదర్శి పెంకే వెంకటేశ్వరరావు, మండపేటలో జిల్లా అధ్యక్షులు డివి రాఘవులు, రామచంద్రపురంలో జిల్లా కార్యదర్శి ఎం.ఆర్.సి.మోహన్, పిఠాపురంలో జిల్లా కోశాధికారి కెవి ప్రసాద్ బాబు, అన్నవరంలో జిల్లా కార్యదర్శి ఆర్‌వి రమణమూర్తి, ఏలేశ్వరంలో జిల్లా కార్యదర్శి పి.నాగేశ్వరరావు, జగ్గంపేటలో జిల్లా గౌరవాధ్యక్షులు జి.ప్రభాకరవర్మ, పెద్దాపురంలో జిల్లా కార్యదర్శి వి.చంద్రశేఖరరావులు కార్యకర్తలకు అవగాహన కల్పించారు.

ఆగస్టు 29, 30 తేదీలలో 'సెప్టెంబర్ 2 అఖిల భారత సమ్మె' అనే అంశంపై జిల్లాలో స్టడీసర్కిల్స్ జరిగాయి. రాజోలులో జిల్లా కార్యదర్శి ఎన్.విశ్వనాథ్, పి.గన్నవరంలో జిల్లా కార్యదర్శి బేతినీడి శ్రీనివాసరావు, అమలాపురంలో జిల్లా కార్యదర్శి ఎం.వెంకటేశ్వరరావు, ముమ్మిడివరంలో జిల్లా కార్యదర్శి జె.సత్యనారాయణ, కొత్తపేటలో జిల్లా కార్యదర్శి పెంకే వెంకటేశ్వరరావు, మండపేటలో జిల్లా అధ్యక్షులు డివి రాఘవులు, రామచంద్రపురంలో జిల్లా కార్యదర్శి ఎంఆర్‌సి మోహన్, పిఠాపురంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజు, అన్నవరంలో జిల్లా కార్యదర్శి ఆర్‌వి రమణమూర్తి, ఏలేశ్వరంలో జిల్లా కార్యదర్శి పి.నాగేశ్వరరావు, జగ్గంపేటలో జిల్లా గౌరవాధ్యక్షులు జి. ప్రభాకరవర్మ, పెద్దాపురంలో జిల్లా కార్యదర్శి వి.చంద్రశేఖరరావు, కోరుకొండలో జిల్లా కార్యదర్శి ఎ.షరీఫ్, చింతూరులో జిల్లా కార్యదర్శి పి.కిష్టయ్యలు కార్యకర్తలకు సమ్మె డిమాండ్లను, ఆవశ్యకతను వివరించారు.

**యుటియఫ్ సామాజిక స్పృహకు నిలువెత్తు నిదర్శనం**

**కుటుంబ సంక్షేమ పథకం**

**పెద్దాపురం :**

ఆగస్టు 8న పెద్దాపురం నందు దివంగత బి.నాగేశ్వర రావు సంతాప సభ జరిగింది. కుటుంబ సంక్షేమ పథకం చెక్ పంపిణీ పెద్దాపురం మున్సిపల్ చైర్మన్ వి.రాజా సూరిబాబు రాజు చేతుల మీదుగా జరిగింది. జిల్లా కార్యదర్శి వి.చంద్రశేఖరరావు, కుటుంబ సంక్షేమ పథకం ప్రధాన కార్యదర్శి సిహెచ్.వి.రమణ, పెద్దాపురం పట్టణ శాఖ బాధ్యులు ఎం.శివప్రసాద్, జి.వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



**కాకినాడ టౌన్ :** ఆగస్టు 11న కాకినాడ యుటియఫ్ హోంనందు దివంగత సిహెచ్.సత్యవతి సంతాప సభ మరియు కుటుంబ సంక్షేమ పథకం చెక్ పంపిణీ జరిగింది. జిల్లా బాధ్యులు జోగా అప్పారావు, చక్రవర్తి, చలపతి, కుటుంబ సంక్షేమ పథకం ప్రధాన కార్యదర్శి సిహెచ్‌వి రమణ, కాకినాడ నగర శాఖ బాధ్యులు జెవివి సుబ్బారావు, ఆర్ సూర్యచక్రం, సిబిఎస్ ఇమ్మానియేల్, పి.సువర్ణరాజు తదితరులు పాల్గొన్నారు.

**డిఎస్‌సి శిక్షణా తరగతులు**

**చింతూరు :** ఆగస్టు 21,22 తేదీలలో ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలయందు యుటియఫ్ తూర్పుగోదావరి జిల్లాచే ఐటిడిఏ స్పెషల్ డిఎస్‌సి అభ్యర్ధులకు శిక్షణా తరగతులు జిల్లా కార్యదర్శి పి.కిష్టయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.

**రంపచోడవరం :**

ఆగస్టు 24,25 తేదీలలో ఎంఆర్‌సి రంపచోడ వరంనందు యుటియఫ్ తూర్పుగోదావరి జిల్లాచే ఐటిడిఏ స్పెషల్ డిఎస్‌సి అభ్యర్ధులకు శిక్షణా తరగతులు జిల్లా కార్యదర్శి పి.కిష్టయ్య, ఇ.చైతన్య కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

**ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులు కల్పించాలి**

**ఎస్ఎస్‌సి ఫలితాల అభినందన సభలో ఎమ్మెల్సీ**

ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు కల్పించాలని ఉభయ గోదావరి జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ రాము సూర్యారావు అన్నారు. ఆగస్ట్ 25న కాకినాడ యుటియఫ్ హోంనందు ఎస్‌టిఎఫ్ఐ పిలుపుమేరకు జరిగిన విద్యాసదస్సు మరియు ఎస్ఎస్‌సి ఉత్తమ ఫలితాల సాధకుల అభినందన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి యుటియఫ్ తూర్పుగోదావరి జిల్లా గౌరవాధ్యక్షులు జి.ప్రభాకరవర్మ అధ్యక్షత వహించారు. ఎమ్మెల్సీ రాము సూర్యారావు మాట్లాడుతూ అన్ని మతాల సారం ఒక్కటేనని, పేదలకు సాయం చేయాలని, మానవసేవే మాధవ సేవ అనీ, గుడికి బదులు బడులకు నిధులు ఇచ్చి ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. తన పర్యటనలో ప్రభుత్వ బడులలో కనీస వసతులు లేవని వెల్లడైందని, దీనిపై శాసన మండలిలో ప్రభుత్వాన్ని నిలదీస్తానన్నారు.

## సిపిఎస్ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు గ్రాట్యుటీ అమలు చేయాలి - కార్యవర్గ సమావేశం

కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిన మాదిరిగానే 01.09.2004 తరువాత నియామకమైన ఉద్యోగులు, ఉపాధ్యాయులందరికీ డెత్ రిటైర్మెంట్ గ్రాట్యుటీని అమలు చేయాలని, సిపిఎస్ రద్దు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని యుటియఫ్ తూర్పుగోదావరి జిల్లా ఏకగ్రీవంగా తీర్మానించింది. ఆగస్టు 28న కాకినాడ యుటియఫ్ హెూంనందు జరిగిన యుటియఫ్ తూర్పుగోదావరి జిల్లా కార్యవర్గ సమావేశానికి జిల్లా అధ్యక్షులు డివి రాఘవులు అధ్యక్షత వహించారు. అధ్యక్షోపన్యాసంలో ఆయన మాట్లాడుతూ పెరిగిన ఆర్థిక, సామాజిక హెూదాలను ఉద్యమ ఫలితాలుగా గుర్తెరిగి ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలను నిలబెట్టుకునేలా పనిచేయాలని పిలుపునిచ్చారు.

సంఘం కార్యక్రమాలతో కూడిన కార్యదర్శి నివేదికను జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వరరావు ప్రవేశపెట్టారు. ఆర్థిక నివేదికను జిల్లా కోశాధికారి కెవి ప్రసాద్ బాబు ప్రవేశపెట్టారు. కుటుంబ సంక్షేమ పథకం నివేదికను ఆ పథకం కోశాధికారి డిఎస్ నాగేశ్వరరావు ప్రవేశ పెట్టారు. సంతాప తీర్మానాలను, ఐక్యఉపాధ్యాయ పత్రిక నివేదికను జిల్లా గౌరవాధ్యక్షులు జి.ప్రభాకరవర్మ ప్రవేశపెట్టారు. నివేదికలపై హాజరైన శాఖలు చర్చించి ఏకగ్రీవంగా ఆమోదించాయి. నవంబర్ 29న 'చలో పార్లమెంట్' సందర్భంగా పెద్దఎత్తున ఉపాధ్యాయులను సమీకరిస్తామని సమావేశానికి హాజరైన మండల, పట్టణ, నగర శాఖల బాధ్యులు ప్రకటించారు. సమావేశంలో జిల్లా కార్యదర్శులు బేతినీడి శ్రీనివాసరావు, ఇ.చైతన్య కిరణ్, నల్లి విశ్వనాథ్, జనిపెల్ల సత్య నారాయణ, ఎ.షరీఫ్, చలపతి, పెంకే వెంకటేశ్వరరావు, ఆర్వి రమణ మూర్తి, కుటుంబ సంక్షేమ పథకం ప్రధానకార్యదర్శి సిహెచ్వి రమణ తదితరులు పాల్గొన్నారు. సమావేశం జరిగిన కార్యక్రమాల అమలును సమీక్షించి, భవిష్యత్ కర్తవ్యాలను నిర్దేశించింది.

**కృష్ణ జిల్లా**

**చాట్రాయి :**

## విద్యను నిర్వీర్యం చేస్తున్న పాలకవర్గాలు

విద్య ప్రాధాన్యతను తెలియజేస్తూనే హక్కుల కోసం పోరాడాలని యుటియఫ్ కృష్ణ జిల్లా కోశాధికారి ఎ.కృష్ణసుందరరావు తెలిపారు. మండల కేంద్రమైన చాట్రాయిలో యుటియఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల నూతనంగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన 2014 డిఎస్సి ఉపాధ్యాయులకు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ పాలకవర్గాలు ప్రభుత్వ విద్యను ప్రాధాన్యతను తెలియజేస్తూనే మన హక్కుల కోసం పోరాడాలని ఆయన తెలిపారు. ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన పెన్షన్ విధానం వలన ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. దీనికి వ్యతిరేకంగా ఉపాధ్యాయులంతా పోరాడాలని ఆయన తెలిపారు. అదే విధంగా నిరంతరం ఉద్యోగ నిర్వహణలో ఎదురయ్యే సమస్యలు వాటికి పరిష్కారాలు పని విధానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో యుటియఫ్ జిల్లా నాయకులు డి.శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షులు జె.చంటి, మండల ప్రధానకార్యదర్శి గోలి సత్యనారాయణ రెడ్డి, సీనియర్ నాయకులు పాకాల రత్తయ్య పాల్గొన్నారు.

**గుంటూరు జిల్లా**

**తెనాలి :**

## డిఎస్సి 2014 ఉపాధ్యాయుల అభినందన సభ

తెనాలి మున్సిపాలిటీలో నూతనంగా 2014 డిఎస్సి ద్వారా నియమించబడిన ఉపాధ్యాయుల అభినందన సభ ఆగస్టు 10న పట్టణశాఖ అధ్యక్షులు గంగరాజు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేవిధంగా విద్యాబోధన చేయాలని సూచించారు. మున్సిపల్ సర్వీస్ రూల్స్ వెంటనే ప్రకటించాలని, సిపిఎస్ రద్దు చేయాలని, పండిట్, పిఇటి పోస్టుల అప్‌గ్రేడేషన్‌లో రేషియో ప్రకారం మున్సిపాలిటీలకు పోస్టులు కేటాయించాలని కోరారు.



జిల్లా అధ్యక్షులు కె.నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి యుటియఫ్ కృషి చేస్తోందన్నారు. జిల్లా ప్రధానకార్యదర్శి హనుమంతరావు మాట్లాడుతూ నూతనంగా చేరిన ఉపాధ్యాయుల జీతాల సమస్యపై యుటియఫ్ ప్రాతినిధ్యం చేసిందన్నారు. ఐక్యఉపాధ్యాయ సంపాదకవర్గ సభ్యులు టి.మల్లేశ్వరరావు, పట్టణశాఖ గౌరవాధ్యక్షులు అహ్మద్‌హుస్సేన్, ప్రధాన కార్యదర్శి బసమేశ్వరరావు, సహాధ్యక్షులు రమణ, ప్రసన్నకుమార్, చక్రవర్తి, డివిఆర్ ప్రసాద్ పాల్గొన్నారు. యుటియఫ్ సీనియర్ నాయకులు సుబ్బారావు, దాతృత్వంతో నూతన ఉపాధ్యాయులకు సేవా పుస్త కములు పంపిణీ చేయడం జరిగింది.

**ప్రకాశం జిల్లా**

## పదోన్నతులు వెంటనే ఇవ్వాలి - యుటియఫ్ డిమాండ్

యుటియఫ్ జిల్లా ఆఫీసు బేరర్ల సమావేశం జిల్లా సహాధ్యక్షులు ఓవి వీరారెడ్డి అధ్యక్షత సెప్టెంబర్ 4న యుటియఫ్ కార్యాలయంలో ఒంగోలునందు సమావేశం జరిగింది. జిల్లా ప్రధానకార్యదర్శి పి. రమణారెడ్డి కార్యకలాపాల నివేదిక ప్రవేశ పెట్టారు.

ముఖ్య అతిథిగా ఫ్యాప్టో చైర్మన్ మరియు యుటియఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాబురెడ్డి సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ సర్వీస్ రూల్స్, పండితుల అప్‌గ్రేడేషన్ ప్రభుత్వం అమలు చేయాలన్నారు. హైస్కూల్స్‌లో సిసిఇ విధానం వలన బోధనా సమయం తగ్గడం, ప్రాజెక్టుల పేరుతో విద్యార్థులు కంప్యూటర్‌లకు అంకితమవడం దీనిని సమీక్షించాలన్నారు. సిసిఇ మార్కులు, గ్రేడింగ్ కంప్యూటరీకరణకు ఫ్యాకల్టీ నియమించాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రంలోని అన్ని జిల్లాలో ఖాళీగా ఉన్న పోస్టులకు పదోన్నతులు ఇవ్వగా ప్రకాశం జిల్లాలో నేటికి ఇవ్వలేదని దుయ్యబట్టారు. దీనికోసం యుటియఫ్ ప్రత్యక్ష ఆందోళనకు సిద్ధపడుతుందని తెలియజేశారు.

రాష్ట్ర కార్యదర్శి కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ డిఇఓ పూల్‌లో ఉన్న నూతన డిఎస్సి ఉపాధ్యాయులకు 3 నెలలైనా జీతాలు రాకపోవడం శోచనీయమన్నారు. వెంటనే వారి జీతాల కోసం విద్యాశాఖాధికారి చర్యలు తీసుకోవాలన్నారు. మద్రిపూడి హైస్కూల్ హెచ్ఎం మరియు ఎంఇఓలపై అవినీతి అక్రమాలను ఆధారాలతో యిచ్చినా ఎంక్వైయిరీ పేరుతో తారుమారు చేయడానికి అధికారులు ప్రయత్నిస్తున్నారని, వారిపై తగిన క్రమశిక్షణ తీసుకోవాలని డిమాండ్ చేశారు. చీరాల ఎంఇఓ ఎఫ్ఏసి గత 4 నెలలుగా రాలేదన్నారు. ఉత్తర్వులు ఉన్నా నేటికి ఎఫ్ఏసి ఇవ్వకపోవడం అధికారుల మధ్య సమన్వయ లోపం కన్పిస్తుందన్నారు. జిల్లా గౌరవాధ్యక్షులు ఎం.వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ డిఇఓ కార్యాలయంలో అవినీతిని అరికట్టాలని, మెడికల్ బిల్లులు జాప్యాన్ని నివారించాలని

వై.పాలెం, పెదారవీడు ఎంఇఓలపై వచ్చిన ఆరోపణలపై చర్యలు తీసుకోవాలని డిఇఓని కోరారు.

సెప్టెంబర్ 20లోపల పదోన్నతులు ఇవ్వకపోతే తదుపరి జిల్లాశాఖ ప్రత్యక్ష ఆందోళనా కార్యక్రమం చేపడుతుంది. హెచ్ఎం జెడ్పిహెచ్ఎస్ మద్రిపూడి మరియు ఎంఇఓ అవినీతి ఆరోపణలపై తక్షణం చర్యలు తీసుకోవాలని సెప్టెంబర్ 16న మద్రిపూడి ఎంఇఓ కార్యాలయం వద్ద యుటియఫ్ ధర్నా చేయాలని నిర్ణయించింది. వై.పాలెం, పెదారవీడు ఎంఇఓలపై వచ్చిన ఆరోపణలపై విచారించి తగు చర్యలు తీసుకోవాలి. డిఎస్సి-2014లో నియమించబడి, పాఠశాలల్లో ఖాళీ లేక డిఇఓ పూల్లో ఉన్న టీచర్లకు 3 నెలలుగా జీతాలు యివ్వలేదు. వెంటనే చర్యలు తీసుకోవాలి. సిసిఇ విధానం రద్దు చేయాలి, హైస్కూల్కు కంప్యూటర్ టీచర్స్ని నియమించాలి. వారిచే డేటా ఎంట్రీ పని చేయించాలి. పిఆర్సి అరియర్స్ చెల్లించాలని సమావేశం తీర్మానించింది.

### గంగవరం :

### విద్యార్థులతో మమేకమైన ఉపాధ్యాయులే నిజమైన గురువులు

యుటియఫ్ ఆధ్వర్యంలో జెపిహెచ్ఎస్ జిఎల్ఎస్ ఉన్నత పాఠశాల లో, గంగవరం మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల 10వ తరగతి విద్యార్థులకు సుమారు 200మందికి నోటు పుస్తకములు పంపిణీ కార్యక్రమం ఆగస్టు 19న పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.తాజుద్దీన్ అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమానికి టీచర్ ఎమ్మెల్సీ వి.బాల సుబ్రహ్మణ్యం, వై.శ్రీనివాసులురెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. టీచర్ ఎమ్మెల్సీ మాట్లాడుతూ విద్యార్థులందరిలోను ప్రత్యేకతలు వుంటాయని, వాటిని గమనించి వారితో మమేకమై బోధన చేసే వారే నిజమైన ఉపాధ్యాయులు అని అన్నారు. ముఖ్యంగా బడికి విద్యార్థులందరూ హాజరుకావాలని ఏదైనా కారణాలతో నిలిచిపోయినట్లయితే భయపడకుండా తిరిగి పాఠశాలకు హాజరుకావాలని అటువంటి విద్యార్థులను ఉపాధ్యాయులు తయారుచేయాలని అన్నారు. అటువంటి వారిని చేరదీసి పాఠాలు చెప్పగల్గిననాడే మనం నిజమైన ఉపాధ్యాయు లౌతామని, పిల్లలను ప్రేమించాలని వారి సమాజ స్థితిగతులను తెలుసు కోవాలని అన్నారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ వై.శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పరీక్షలు పెట్టడం, రేషన లైజేషన్ పేరుతో పాఠశాలల మూతవేయటం, ఎస్సి, ఎస్టి హాస్టళ్ళను మూసివేయటం మానుకోవాలన్నారు. ఉపాధ్యాయులను వేధించడం వారిని క్షోభకు గురిచేయటం మంచిది కాదని, విద్యా సంవత్సరం మధ్యలో ఎటువంటి ఇబ్బందులు వుండకూడదని వారన్నారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.సోమచంద్రా రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఎన్.సోమశేఖర్నాయుడు, జిల్లా కార్యదర్శులు పి.సుధాకర్రెడ్డి, సిపి ప్రకాష్, జివి రమణ, గంగవరం మండల యుటియఫ్ అధ్యక్షులు దయానందుడు, ప్రసన్నకుమార్, నటరాజ, పిసి బాబు, శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు ఉమామహేశ్వర్ రెడ్డి, గంగవరం ఎంఇఓ టి.శాంతకుమారి, బైరెడ్డిపల్లె ఎంఇఓ సాయిలీల, ఎం.సుబ్రహ్మణ్యం, బైరెడ్డిపల్లె విశ్రాంత ఎంఇఓ కన్నయ్య, గురుమూర్తి శెట్టి, పాపయ్య, ఇళయకుమార్, యోగానందం, మునిరాజు, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### కడప జిల్లా

### నూతన విద్యావిధానం కార్పొరేటీకరణకు ప్రతిరూపం

యుటియఫ్ కడప జిల్లా ఆఫీసు బేరర్స్ సమావేశం జిల్లా కార్యా లయంలో జిల్లా అధ్యక్షులు ఎస్.ఓబుల్రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి బి.లక్ష్మిరాజ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేయటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అడుగులు వేస్తున్నాయని ఆరోపించారు. అందులో భాగంగానే నూతన విద్యావిధానం ముందుకు తెచ్చిందన్నారు. ఈ నూతన విద్యావిధానం కార్పొరేటీకరణకు, కాషాయీకరణకు ప్రతిరూపంగా ఉందన్నారు.

కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దుచేసి పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలని నవంబర్ 29న 'చలో పార్లమెంట్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా ఉపాధ్యాయులంతా పాల్గొంటారు. భాషా పండితులు పిఇటి పోస్టులు అప్గ్రేడ్ ఉత్తర్వులు అమలు చేయాలన్నారు. మున్సిపల్ ఉపాధ్యాయు లకు సర్వీస్రూల్స్ ప్రకటించాలి. ఎయిడెడ్ ఖాళీలను భర్తీ చేయాలి. ప్రమోషన్స్ ఇవ్వాలన్నారు. రూ.398/-తో పనిచేసిన కాలానికి నోషనల్ ఇంక్రిమెంట్లు ప్రకటించాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో జిల్లా సహాధ్యక్షులు ఎం.విజయ్కుమార్, ట్రెజరర్ ఎస్వి సుబ్బరాజు, జిల్లా కార్యదర్శులు, బి.హరిప్రసాద్, జి.ప్రేమ్ కుమార్, ఎస్.జాబీర్, పి.మహేష్బాబు, వై.రవికుమార్, కె.నరసింహా రావు, రాష్ట్ర కౌన్సిలర్ వై.మస్తానయ్య, ఆడిట్ కన్వీనర్ ఏఓ దేవదత్తం పాల్గొన్నారు.

### వేంపల్లి మండలం :

### ఉపాధ్యాయులందరు ప్రతిభా పరీక్షను బహిష్కరించండి

యుటియఫ్ వేంపల్లి మండలం సమావేశం జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి.లక్ష్మీరాజా మాట్లాడుతూ అందరూ స్కూల్ అసిస్టెంట్లు మరియు వ్యాయామ ఉపాధ్యాయులకు శిక్షణా అవసరాల గుర్తింపు పరీక్ష నిర్వహించాలనుకోవటం అర్థరహితం. ఉపాధ్యాయులకు వృత్యం తర శిక్షణలు మాత్రమే ఉండాలి తప్ప ఇలాంటి పరీక్షలు నిర్వహించ టానికి పూనుకోవటం అమానుషం. ఉపాధ్యాయుల ఆత్మస్థైర్యం దెబ్బ తీయటానికేనని, ఉపాధ్యాయ ప్రతిభా పరీక్ష నిర్వహణ ఆలోచన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఈ పరీక్ష రద్దు కోసం ప్రత్యక్ష ఆందోళనకు పూనుకుంటామని తెలిపారు. ఉపాధ్యాయు లందరు ఈ పరీక్షను బహిష్కరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి పి.మహేష్బాబు, కార్యవర్గ సభ్యులు సి.శ్రీనివాసులు, నాయకులు అక్బర్భాషా, పి.గంగన్న, ఎన్వి గంగరాజు, టివి రమణ పాల్గొన్నారు.

### మోడల్ స్కూల్ సమస్యల పరిష్కారానికై నిరాహార దీక్షలు

### రాష్ట్ర కార్యవర్గ సమావేశం

మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలు తక్షణమే పరిష్కరిం చాలని యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. స్థానిక యుటియఫ్ రాష్ట్ర కార్యాలయంలో ఆగస్టు 7న ఏపిఎంఎస్టిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథులుగా యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు మరియు రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి పాల్గొన్నారు. ఏపిఎంఎస్టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.మురళీమోహన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 10వ పిఆర్సి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రధానకార్యదర్శి ఎన్. బోసుబాబు మాట్లాడుతూ సర్వీస్రూల్స్ను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏపిఎంఎస్టిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.చంద్రశేఖర్ మాట్లాడుతూ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు హెల్త్కార్డు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో సమస్యల పరిష్కారానికి సెప్టెంబర్ 16, 17 తేదీలలో పాఠశాల డైరెక్టరేట్ ముందు నిరాహార దీక్ష చేయడానికి రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశానికి అన్ని జిల్లాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు మరియు రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మె

**సెప్టెంబర్ 2న దేశవ్యాప్తంగా జరిగిన సమ్మెకు సంఘీభావంగా యుటియఫ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా, డివిజన్ కేంద్రాలలో కార్మిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ప్రదర్శనలో పాల్గొని మద్ధతు తెలిపింది.**

**తూర్పుగోదావరి జిల్లా**

తూర్పుగోదావరి జిల్లాలో సెప్టెంబర్ 2న జరిగిన సార్వత్రిక సమ్మెకు మద్దతుగా జిల్లాలోని 31 కేంద్రాలలో యుటియఫ్ కార్యకర్తలు, ఉపాధ్యాయులు ర్యాలీలో పాల్గొన్నారు. జిల్లా కేంద్రం కాకినాడలో వివిధ కార్మిక సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక హెడ్ పోస్టాఫీస్ నుండి జిల్లా కలెక్టరేట్ వరకు జరిగిన ర్యాలీలో జిల్లా గౌరవాధ్యక్షులు జి.ప్రభాకరవర్మ, అసోసియేట్ అధ్యక్షులు జోగా అప్పారావు, కుటుంబ సంక్షేమ పథకం ప్రధానకార్యదర్శులు సిహెచ్‌వి రమణ తదితరులు పాల్గొన్నారు.

అమలాపురంలో గడియారం స్థంభం నుండి తహాశీల్దార్ కార్యాలయం వరకు జరిగిన ర్యాలీలో జిల్లా ప్రధానకార్యదర్శి టి. కామేశ్వరరావు, కార్యదర్శి ఎం.వెంకటేశ్వరరావు, జివి రమణ తదితరులు పాల్గొన్నారు. మిగిలిన అన్ని కేంద్రాలలో జిల్లా ఆఫీస్ బేరర్స్, కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**ప్రకాశం జిల్లా**

**మార్కాపురం :**

**సార్వత్రిక సమ్మెకు మద్దతుగా బైక్ ర్యాలీ**




దేశవ్యాప్తంగా నిర్వహించిన సార్వత్రిక సమ్మెకు యుటియఫ్ మద్దతు పలికింది. సెప్టెంబర్ 2న యుటియఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు మోటార్ సైకిల్ ప్రదర్శన చేపట్టారు. స్థానిక జడ్‌పి బాలుర ఉన్నత పాఠశాల నుంచి ఈ ప్రదర్శనను యుటియఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఓవీ వీరారెడ్డి ప్రారంభించారు. కార్మికులకు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాల సవరణతో కార్మికుల కడుపుకొట్టే పనికి స్వస్తి పలకాలని హితవు పలికారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగులు, కార్మికులు, ఉపాధ్యాయులకు నష్టం కలిగించేవిధంగా వ్యవహరిస్తున్నాయని ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆరోపించారు. కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి బి.శ్రీరాములు, పి.మహంత్‌నాయక్, ఎన్.సురేష్‌రెడ్డి, పి. ప్రభాకర్, వెన్నాకాశిరెడ్డి, మార్కాపురం పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి.చలపతిరావు, ఎన్ఎస్ఎల్ రవికుమార్, మార్కాపురం మండల అధ్యక్ష కార్యదర్శులు జిపి రామయ్య, విసిహెచ్ వెంకటేశ్వరరెడ్డి, పెద్దారవీడు మండల అధ్యక్ష కార్యదర్శులు ఎ.చెన్నారెడ్డి, ఎస్‌కెఎం ఖాశీంపీరా, తర్లుపాడు మండల అధ్యక్ష కార్యదర్శులు వి. వెంకటరెడ్డి, వి.వెంకటేశ్వర్లు, యుటియఫ్ సీనియర్ నాయకులు ఎం. మాధవరావు, శ్యాంసుభాకర్, పి.చలమారెడ్డి, ఎం.శ్రీనివాసనాయక్, ఆర్‌పి నాసరయ్య, వి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

**నెల్లూరు జిల్లా**

**సార్వత్రిక సమ్మెకు సమాయత్తంకండి**

యుటియఫ్ కార్యకర్తల సమావేశం నెల్లూరు జిల్లా యుటియఫ్ కార్యాలయంనందు ఆగస్టు 26న ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కార్మిక సంఘాలు తలపెట్టిన 'సార్వత్రిక సమ్మె'కు సమాయత్తం కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

అంతర్‌జిల్లా బదిలీలలో వెంటపడి జరిపించేందుకు ప్రయత్నించామని, డిఎస్‌సి 2014 ఉపాధ్యాయులకు 01.06.2016 నుండి జీతాలు ఇప్పించేందుకు తగిన కృషి చేశామని, ఉపాధ్యాయులకు పరీక్షలు పెట్టాలనని ప్రయత్నించిన ప్రభుత్వ విధానాన్ని ఖండించామని ఫ్యాప్టో పక్షాన చర్చలు జరిపి నిలుపుదల చేయించామని, ఇషా, పతంజలి తదితర మత సంస్థల ద్వారా నిర్వహించతలపెట్టిన యోగాను వ్యతిరేకించామని, మత సామరస్యాన్ని కాపాడే విధంగా తగిన ప్రతిపాదనలు సూచించామని, సుబ్రహ్మణ్యం కమిటీ రిపోర్టు వచ్చిందని మన ప్రతిపాదనలు చెప్పామని, పండిట్, పిఇటిల అప్‌గ్రేడేషన్‌లో అన్ని జిల్లాలకు సమానంగా ఇవ్వమని చెప్పామని అన్నారు.

స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు, హెచ్‌పిఎల్ ఎన్‌క్యాష్‌మెంట్, 50 సం॥ నిండిన వారికి అప్రయత్న పదోన్నతి, ఉమ్మడి సర్వీస్ రూల్స్, బదిలీలు, రేషనలైజేషన్ తదితర తాజా సమాచారం తెలియజేశారు. జెఎసి గత సమావేశపు వివరాలు తెలియజేశారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు కె.తులసీరాంబాబు అధ్యక్షత వహించగా జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్.నవకోటేశ్వరరావు, గౌరవాధ్యక్షులు ఎం.మస్తానయ్య, కోశాధికారి కె.నాగిరెడ్డి, కార్యదర్శులు ఎన్. సుబ్బారావు, జివి భాస్కర్, ఎస్.కె.బాబు, బి.వెంకటేశ్వర్లు, వీరేంద్రనాథ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

**సెప్టెంబర్ 2 సార్వత్రిక సమ్మెకు మద్దతు**

ప్రభుత్వ పరిరక్షణకు, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల హక్కుల రక్షణకు, సిపిఎస్ విధానం రద్దుకొరకు సెప్టెంబర్ 2న జరిగిన సార్వత్రిక సమ్మెకు నెల్లూరు జిల్లాలో 8 కేంద్రాలలో 165మంది యుటియఫ్ కార్యకర్తలు బ్యాడ్జీలు ధరించి, జెండాలు చేబూని కార్మికుల ర్యాలీలో పాల్గొని మద్దతు తెలియజేశారు.

జిల్లా కేంద్రంలో 50మంది కార్యకర్తలు జిల్లా అధ్యక్షులు కె.తులసీరాంబాబు, ప్రధానకార్యదర్శి ఎన్.నవకోటేశ్వరరావు, గౌరవాధ్యక్షులు ఎం.మస్తానయ్య, కోశాధికారి కె.నాగిరెడ్డి, జిల్లా కార్యదర్శులు ఎన్‌వి సుబ్బారావు, జివి భాస్కర్, ఎస్‌కె ఖాజావలి, రాష్ట్ర కౌన్సిలర్లు సిహెచ్ శ్రీహరి, డి.గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

సూళ్ళూరుపేటలో 25మంది కార్యకర్తలు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జిజె రాజశేఖర్ పాల్గొన్నారు. కావలిలో 15మంది కార్యకర్తలు రాష్ట్ర కార్యదర్శి బి.శ్రీదేవి, జిల్లా కార్యదర్శి జివి చలపతి శర్మ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.అజయ్‌సంపత్ కుమారి, సీనియర్ నాయకులు పి.జానకిరాం పాల్గొన్నారు. ఆత్మకూరులో 20మంది కార్యకర్తలు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.శివప్రసాద్ పాల్గొన్నారు. నాయుడుపేటలో 20మంది కార్యకర్తలు జిల్లా కార్యదర్శి ఎం.రామ్మూర్తి రాజు పాల్గొన్నారు. వింజమూరులో 15మంది కార్యకర్తలు రాష్ట్ర కౌన్సిలర్ కామాక్షయ్య, మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఐవి చెంచలబాబు యాదవ్, హైస్కూల్ బాధ్యులు హరిప్రసాద్, పిచ్చయ్యలు పాల్గొన్నారు. పొదలకూరులో 10మంది కార్యకర్తలు జిల్లా కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు, మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పుల్లయ్య, సుభాషిణీలు పాల్గొన్నారు. అనంతసాగరంలో 10మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

**కడప జిల్లా**

### సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

యుటియఫ్ కడప జిల్లా కార్యాలయంలో సెప్టెంబర్ 2న జరిగే సార్వత్రిక సమ్మె బుక్‌లెట్స్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధానకార్యదర్శి బి.లక్ష్మీరాజ మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రభుత్వరంగాలను నిర్వీర్యం చేయటానికి కుట్ర పన్నుతున్నారన్నారు. అలాగే ప్రైవేట్ కార్పొరేట్ వారు దోచుకోవటానికి ఎర్ర తివాచి పరిచిందన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులందరికి నూతన పెన్షన్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానం కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు పి.చంద్రశేఖర్, రాష్ట్ర కౌన్సిలర్ వై.మస్తానయ్య, జిల్లా నాయకులు సివి రమణ, ఎస్.మస్తాన్‌భాషా, ఎస్.రఫీక్ పాల్గొన్నారు.

### ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సమస్యలు పరిష్కరించాలి




దేశవ్యాపిత సార్వత్రిక సమ్మె, ర్యాలీలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాలు పెద్దఎత్తున పాల్గొన్నారు. యుటియఫ్ జిల్లాశాఖ ర్యాలీగా ఆర్‌టిసి బస్‌స్టాప్ మురళి సర్కిల్, సంధ్య సర్కిల్, యర్రముక్కపల్లి సర్కిల్ నుండి కొత్త కలెక్టరేట్ వరకు సాగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధానకార్యదర్శి బి.లక్ష్మీరాజ మాట్లాడుతూ నిరుద్యోగం, పెరిగిన పరిస్థితులు దిగజారుతున్నాయి. నిజ వేతనాలు పడిపోతున్నాయి. దేశంలో కొనసాగుతున్న ఆర్థిక మాద్యం, అభివృద్ధి పేరుతో ప్రచార ఆర్భాటం జరుగుతున్నది. కార్పొరేట్ల సేవలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు తరిస్తున్నాయన్నారు. ఉన్న కార్మికుల హక్కులను కాలరాస్తున్నదన్నారు. అధిక ధరలతో కొనుగోలు శక్తి పడిపోయింద న్నారు. కనీసం వేతనం రూ.18000/-లు, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, కార్మికులు పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్) రద్దుచేసి పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వరంగ సంస్థలలో పెట్టు బడులు ఉపసంహరణ మరియు రక్షణ, రైల్వే, భీమా, బ్యాంకింగ్ రంగాలకు అపరిమిత విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆపాలన్నారు.

ఈ ర్యాలీలో యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు పి.చంద్రశేఖర్, ట్రెజరర్ ఎస్.వి.సుబ్బరాజు, రాష్ట్ర కౌన్సిలర్ వై.మస్తానయ్య, జిల్లా కౌన్సిలర్ సి.శ్రీనివాసులు, జిల్లా నాయకులు సివి రమణ, సుబ్బయ్య, కె.గంగన్న, వి.జయభాస్కర్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

**అనంతపురం జిల్లా**

### సార్వత్రిక సమ్మెకు జెఏసి సంఘీభావ ర్యాలీలో యుటియఫ్




కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక, ప్రభుత్వరంగ వ్యతిరేక చర్యల్ని నిరసిస్తూ జరిగిన సార్వత్రిక సమ్మెకు సంపూర్ణ మద్దతు అనంతపురం యుటియఫ్ ప్రకటించి జెఏసి సంఘీభావ ర్యాలీలో పాల్గొన్నారు. జిల్లావ్యాప్తంగా అన్ని తాలూకా కేంద్రాలలో యుటియఫ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చర్యలను నిరసిస్తూ సంఘీభావ ర్యాలీలో పాల్గొన్నారు.

అనంతపురంలో జెఏసి ర్యాలీ ఎన్‌జిఓ హోమ్ నుండి ప్రారంభమై, సప్తగిరి సర్కిల్ మీదుగా వెళ్ళి టవర్‌క్లాక్ వరకు సాగింది. ఈ ర్యాలీలో యుటియఫ్ నాయకులు, కార్యకర్తలు ప్లకార్డులు చేతబూని నినదించారు. ఈ కార్యక్రమంలో జెఏసి నాయకులు ప్రసంగించారు. యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మహమ్మద్‌జిలాన్ ప్రసంగిస్తూ ప్రభుత్వ సర్వీస్ నందు 33 ఏళ్ళు ప్రజలకు, ప్రభుత్వానికి సేవ చేసినా ఉద్యోగుల సంక్షేమానికి కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం గొడ్డలిపెట్టు అని దీనిని రద్దుచేసి, పాత పెన్షన్ విధానము కొనసాగించాలని, ప్రభుత్వ విద్యను కార్పొరేట్ రంగానికి ధారాదత్తం చేసే చర్యలు మానుకోవాలని, బడుగు బలహీన వర్గాల పిల్లల విద్యకు ప్రభుత్వ విద్యయే ఆధారమని ప్రభుత్వం గుర్తించాలని, అన్ని శాఖలలో ఉన్నటువంటి ఖాళీలను భర్తీచేసి నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి కె.నాగేంద్ర మాట్లాడుతూ విద్యతో పాటు వైద్యాన్ని ప్రజలకు దూరంచేసే ప్రయత్నాన్ని మానుకోవాలని, ఉద్యోగుల, ఉపాధ్యాయుల, పెన్షనర్లకు బకాయిపడ్డ పిఆర్‌సి అరియర్స్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు సికె నాగేంద్రబాబు, కోశాధికారి బి.రామకృష్ణ, జిల్లా కార్యదర్శి వి.కోటేశ్వరప్ప, మాజీ జిల్లా కార్యదర్శి వేణుగోపాల్‌రెడ్డి, మండల నాయకులు సి.గోపాల్, మహబూబ్ ఖాన్, వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎఫ్ ఎమ్మెల్సీల పర్యటనలు

**తూర్పుగోదావరి జిల్లా :**

**రాము సూర్యారావు పర్యటన**

ఈ విద్యా సంవత్సరంలో ఉభయ గోదావరి జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ రాము సూర్యారావు జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. పి.గన్నవరం, రాజోలు, కాకినాడ టౌన్, రౌతులపూడి & శంఖవరం, గండేపల్లి & జగ్గంపేట, రంగంపేట, మండలపేట రూరల్, తొండంగి, గోకవరం, కె.గంగవరం & మండపేట టౌన్, సామర్లకోట టౌన్, అమలా పురం రూరల్ & టౌన్, ఉప్పలగుప్తం, అల్లవరం, రాజమండ్రి రూరల్, అంబాజీపేట, ఆలమూరు, అనపర్తి, కపిలేశ్వరపురం, పెద్దాపురం టౌన్, కాకినాడ టౌన్, పెదపూడి, రాయవరం శాఖల పరిధిలో గల ఉన్నత పాఠశాలలు, కళాశాలలో కృతజ్ఞతాపూర్వక పర్యటన చేశారు. ఉపాధ్యాయుల, పాఠశాలల సమస్యలను అడిగి తెలుసు కుంటున్నారు. ఈ నియోజకవర్గంలో ఇప్పటివరకు గెలిచిన ఏ టీచర్ ఎమ్మెల్సీ కూడా గెలిచిన తరువాత పాఠశాలలవైపు చూడలేదని, ఆ క్రమంలో ఆర్ఎస్ఆర్ ఏమిటో నిరూపించుకుంటున్నారని ఉపాధ్యాయులలో హర్షాతిరేకాలు వ్యక్తమౌతున్నాయి.

**నెల్లూరు జిల్లా**

**ఉపాధ్యాయ ఎమ్మెల్సీ వి.బాలసుబ్రహ్మణ్యం పర్యటన**

ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు విఠపు బాలసుబ్రహ్మణ్యం ఆగస్టు 24,25,26 తేదీలలో వెంకటగిరి, బాలాయ పల్లి మండలా లలో పర్యటించారు. రెండు మండలాల్లోని అన్ని ఉన్నత పాఠశాల లను సందర్శించి ఉపాధ్యాయుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతులు నేటి విద్యారంగ పరిణామాలు, ప్రభుత్వ విధానాలు మొ॥ అంశాలపై చర్చించారు. సిపిఎస్ విధానం ప్రధాన సమస్యగా ఉందని , అందుకు అందరం సంఘటితమై సుదీర్ఘ పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. రేషనలైజేషన్ పేరుతో ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలు కుదేలైనాయని, ముందుముందు మరింత ప్రమాదంలో పడనున్నాయని, ఉపాధ్యాయులు అప్రమత్తం కావాలని అన్నారు.

గురుకుల పాఠశాలల ఉపాధ్యాయులకు త్వరలో పిఆర్సి వస్తుందని అందుకు మావంతు కృషి చేస్తామని చెప్పారు. పోరాటాల ఫలితంగానే 'ఏకీకృత సర్వీస్' ఒక కొలిక్కి వచ్చిందని, వివిధ యాజమాన్యాలకింద పనిచేస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయుల సమస్యలను ఏకరవు పెట్టామని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు యుటియఫ్ కార్యకర్తలు, సంఘం అండగా వుంటుందని హామీ ఇచ్చారు.

ఎయిడెడ్ పాఠశాలలను ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, ఉన్నకొద్ది పాఠశాలలనైన నిలబెట్టే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెంకటగిరిలోని కేంద్రీయ విద్యాలయం, ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలు, మోడల్ స్కూల్, ఎయిడెడ్ ఉన్నత పాఠశాల మరియు అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించారు. మూడవ రోజు బాలాయపల్లి మండలంలోని ఉన్నత పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయుల సమస్యలు, ప్రస్తుత విద్యారంగ పరిస్థితులపై చర్చించారు.

ప్రభుత్వం పాఠశాలలను మూసేసే దిశగా అడుగులు వేస్తున్న నేపథ్యంలో ఉపాధ్యాయులు మరింత అంకితభావంతో కృషి చేసి విద్యా ప్రమాణాలను ఉన్నత స్థాయికి పెంచాల్సిన అవసరం వుందని ఉద్బోధించారు. ప్రభుత్వ పాఠశాలల ఫలితాలే మన ఉనికిని కాపాడతాయని సూచించారు. ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన పరీక్షను బహిష్కరించాలని యుటియఫ్ ఇచ్చిన పిలుపుకు ఉపాధ్యాయులు ఉద్యమ పక్షం నిలబడినందుకు అభినందించారు.

విబిఎస్ పర్యటనలో స్థానిక యుటియఫ్ నాయకులు ఎం.కుమారస్వామి, పి.కృష్ణయ్య, ఎస్.జయచంద్ర, కె.ఉదయకుమార్, కె.ప్రభాకర్, పి.సుబ్రహ్మణ్యం, ఎన్.మీనయ్య, బి.యోహాన్, పి.కార్తికేయన్, యు.సుదీంద్రనాథ్, పి.రత్నశేఖర్, డి.వేణు, బహదూర్, ఫిరోజ్ఖాన్, ఎస్.శ్రీనివాసులు, ఎం.చలపతి పాల్గొన్నారు.

# వివిధ సమస్యలపై ప్రాతినిధ్యాలు

**కృష్ణ జిల్లా**

**ప్రమోషన్స్‌లో జరిగిన అవతవకలను సరి చేయాలి**

**డిఇఓకి వినతి**

జిల్లా విద్యాశాఖాధికారి ఎ.సుబ్బారెడ్డిని యుటియఫ్ కృష్ణాజిల్లా శాఖ జిల్లాలో జరిగిన పదోన్నతులలో జరిగిన అవకతవకలు, తదితర సమస్యలను పరిష్కరించవలసినదిగా కోరడమైనది.

ఆగస్టు 4న జరిగిన ఎస్ఏ (మాథ్స్) ప్రమోషన్స్‌లో ఎస్‌సి జనరల్ క్యాటగిరిలో సీనియర్ ఉపాధ్యాయుడు అయిన ఎస్.త్రినాథ్, ఎంపియు పిఎస్ గనుగపాడు, తిరువూరు మండలం బదులుగా జూనియర్ ఉపాధ్యాయుడు కె.రాజేంద్రప్రసాద్‌కు ప్రమోషన్ ఇచ్చియున్నారు. దానిపై మెమోరాండంను జిల్లా విద్యాశాఖాధికారికి ఇవ్వగా తక్షణమే స్పందించి కె.రాజేంద్రప్రసాద్‌కు రివర్షన్ ఇచ్చి ఎస్.త్రినాథ్‌కు ప్రమోషన్ కల్పించినారు.

స్టెపప్ చేసుకొనుటకు వివిధ క్యాడర్‌ల ఉపాధ్యాయుల సీనియార్టీ లిస్టును విడుదల చేయవలసినదిగా కోరడమైనది. దానికి ప్రయత్నం చేస్తున్నా అని చెప్పినారు.

2013లో జరిగిన ఎన్నికలలో పోస్టల్ బ్యాలెట్ సస్పెండ్ అయిన ఉపాధ్యాయులు కోర్టు నిర్దోషులుగా ప్రకటించినప్పటికి వారి సస్పెన్షన్ పీరియడ్ సెటిల్ చేయవలసినదిగా కోరడమైనది. ఇంకా డిఇఓ ఆఫీస్‌లో పెండింగ్‌లో ఉన్న అనేకమైన వ్యక్తిగత సమస్యలపై చర్చించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి కెఏ ఉమామహే శ్వరరావు, కోశాధికారి ఎ.కృష్ణసుందరరావు, తిరువూరు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.త్రినాథ్, ఎన్.ముత్తయ్య, ఆగిరిపల్లి నుండి ఆర్. వెంకటేశ్వరరావు, కె.అజరయ్య, జి.వెంకట్రావు, జోగిరాజు తదితరులు పాల్గొన్నారు.

**గుంటూరు జిల్లా**

**యుటియఫ్ నాయకులతో చర్చలు జరిపిన డిఇఓ**



ఉపాధ్యాయ పెండింగ్ సమస్యలు పరిష్కారం కోరుతూ నిబంధ నలకు భిన్నంగా జరిగిన పదోన్నతులు రద్దు చేయాలని కోరుతూ జిల్లా

విద్యాశాఖాధికారి 14 అంశాలతో కూడిన ధర్నా నోటీసు అందిం చుట, ఆగస్టు 4న ధర్నా నిర్వహించుట జరిగినది. ఈ నేపథ్యంలో డిఇఓ ఆహ్వానం మేరకు జిల్లా విద్యాశాఖాధికారి సమక్షంలో ఆగస్టు 11న చర్చలు జరిగాయి.

ధర్నా నోటీసులో పేర్కొన్న 14 అంశాల మీద పూర్తిస్థాయిలో చర్చించుట జరిగిందని, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం పదోన్నతులలో కలెక్టర్ వారి పరిధిలో వుందని, పదోన్నతులు కల్పించే సందర్భంలో లోపాలు జరగకుండా చర్యలు తీసుకొంటానని డిఇఓ తెలియపర్చియున్నారు. కోర్టు తీర్పును అమలుచేసే సందర్భంలో డిఎస్ఇ వారి అనుమతితో మాత్రమే చేస్తానని, ఎల్ఎఫ్ఎల్ పోస్టుల సంఖ్యలో వ్యత్యాసంగల 30 పోస్టులను, డైరెక్టర్‌వారి ఉత్తర్వుల ప్రకారం త్వరలోనే చర్యలు తీసుకొంటానని తెలియపర్చుట జరిగినది.

మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు మంజూరులో జాప్యంలేకుండా చర్యలు తీసుకొనుట జరుగుతుందని, ఉపాధ్యాయులకు రిజిష్టర్ పోస్ట్ ద్వారా అందించుట జరుగుతుందని తెలిపారు. ప్రతి 3 మాసాల కొకసారి ఉద్యమ సంఘాలతో సమావేశం ఏర్పాటుకు అంగీకరించుట జరిగిందని తెలిపారు.

నెలవారీ పదోన్నతులు నిర్ణీత గడువులోగా యిచ్చుట జరుగుతుం దని, ఎయిడెడ్ ఉపాధ్యాయుల జీతాలు విధిగా 1వ తేదీన చెల్లించుట జరుగుతుందని, అవినీతికి పాల్పడుతున్న ఆడిటర్‌పై అధికారులకు తెలియపర్చి, చర్యలు తీసుకొనుట జరుగుతుందని తెలిపారు.

యుటియఫ్ ప్రతిపాదించిన 14 అంశాలమీద వ్రాతపూర్వకమైన మినిట్స్ అందించుట జరుగుతుందని డిఇఓ తెలియపర్చియున్నారని యుటియఫ్ నాయకులు తెలిపారు. సెలవుపెట్టి ధర్నాలో ఉపాధ్యాయు లు పాల్గొనడం ఉపాధ్యాయుల హక్కు అని యుటియఫ్ నాయకులు తెలిపారు.

యుటియఫ్ పక్షాన చర్చల్లో పాల్గొన్న ప్రతినిధులు, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.నాగమల్లేశ్వరరావు, ఎం.హనుమంతరావు, రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, ప్రచురణల కమిటీ చైర్మన్ ఎన్.తాండవ కృష్ణ, జిల్లా కోశాధికారి పి.ప్రేమ్‌కుమార్ ఉన్నారు. డిఇఓ శ్రీనివాసులు రెడ్డి వారితోపాటు ఏడి-1 సూర్య ప్రకాశరావు, ఏడి-2 నారాయణ రావు, జిల్లా కార్యాలయ సిబ్బంది సమక్షంలో చర్చలు పూర్తిస్థాయిలో జరిగినట్లు వారు తెలిపారు.

### గుంటూరు జిల్లా

#### సమరభేరి పుస్తక ఆవిష్కరణ

దేశవ్యాప్తంగా సెప్టెంబర్ 2న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ కార్మిక సంఘాలు ప్రచురించిన 'సమరభేరి' పుస్తకావిష్కరణ కార్యక్రమం యుటియఫ్ జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా పిడిఎఫ్ ఎమ్మెల్సీల ఫ్లోర్‌లీడర్ వి.బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సరళీకరణ, ప్రైవేటీకరణ విధానాలను తీవ్రస్థాయిలో అమలు చేస్తున్నాయని, ఉద్యోగ భద్రతలేని పరిస్థితి, ఘోరమైన శ్రమదోపిడీ జరుగుతుందని అన్నారు. 'కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్'పేరుతో ఉద్యోగులకు పెన్షన్ లేకుండా చేశారని ఇటువంటి పరిస్థితులను ఎదుర్కోవటానికి సెప్టెంబర్ 2న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. మరో ఎమ్మెల్సీ వై.శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని కార్మికులందరికీ 18వేల రూపాయలు కనీస వేతనం చెల్లించాలని, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులన్నిం టినీ భర్తీ చేయాలని, ఆశా, ఐకెపి, మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనంగా తక్షణం నెలకు రూ.5000/-లు చెల్లించాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.నాగమల్లేశ్వరరావు, ఎం.హనుమంతరావు, కోశాధికారి పి.ప్రేమ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### నెల్లూరు జిల్లా

#### "పాతికేళ్ళ సంస్కరణలు - వాటి పర్యవసానాలు" స్టడీ సర్కిల్

నెల్లూరు జిల్లా యుటియఫ్ కార్యాలయంనందు "పాతికేళ్ళ సంస్కరణలు వాటి పర్యవసానాలు" అనే అంశంపై ఆగస్టు 22న యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు స్టడీ సర్కిల్‌లో పాల్గొని ప్రసంగించారు. నూతన ఆర్థిక సంస్కరణలు పాతికేళ్ళు పూర్తైన సందర్భంగా మన ఆర్థిక విధానాలు పరిశీలిస్తే దేశంలో 5,26,000 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, మన రాష్ట్రంలో 44,000మంది ఆత్మహత్య చేసుకున్నారని, దేశానికి పట్టుగొమ్మలైన "నవరత్నాల"లో పెట్టుబడులు ఉపసంహరించు కున్నారని కీలకమైన రక్షణ రంగంలో కూడా విదేశీ ప్రత్యక్ష పెట్టు బడులు ఆహ్వానిస్తున్నారని ఇది చాలా ప్రమాదకరమని తెలియజేశారు. సేవా రంగాలలో అభివృద్ధి కనిపిస్తున్నా ఇది స్థిరమైంది కాదని, ఉత్పత్తి రంగాలు కాకుండా అణు ఉత్పాదక రంగాలలో పెట్టు బడులు వస్తున్నాయని, వృద్ధి పెరిగిందని అభివృద్ధి జరగలేదని తెలియజేశారు.

దేశ స్వాలంబనకే ముప్పు ఏర్పడిందని అంతర్జాతీయంగా చూచినా ఎక్కడైతే ఈ ఆర్థిక విధానాలు ప్రవేశ పెట్టారో అక్కడ వ్యవస్థ చిన్నాభిన్నంగా తయారైందని ప్రజా ఉద్యమాలు ఊపందుకున్నాయని, ఎన్నికల రిఫరెండంగా ఈ ఆర్థిక విధానాలు మారాయని తెలియజేశారు. కావున ఈ ఆర్థిక విధానాలపై ఇంకా భ్రమల్లో ఉన్న ఉపాధ్యాయులను చైతన్యవంతుల్ని చేయాలని వీటికి వ్యతిరేకంగా జరిగే ప్రజా పోరాటాలలో మనవంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.తులసీరాంబాబు, ఎన్.నవకోటేశ్వర రావు, కోశాధికారి కె.నాగిరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

### కడప జిల్లా

#### యుటియఫ్ కార్యాలయ ప్రారంభోత్సవం



**ప్రొద్దుటూరు** యుటియఫ్ మండలశాఖ ప్రొద్దుటూరు రీజియన్ పరిధిలో గల ప్రొద్దుటూరు, రాజుపాలెం, చాపాడు, దువ్వూరు మరియు ప్రొద్దుటూరు అర్బన్ శాఖలకు సంబంధించి ఉపాధ్యాయుల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందిస్తూ వారి సమస్యల సాధన కోసం పోరాటాలు చేయడంలో యుటియఫ్ ముందుంటుందని వారు అన్నారు. గాంధీ రోడ్డునందుగల గాంధీబొమ్మ వద్దగల భవనంలో యుటియఫ్ మండల శాఖ కార్యాలయాన్ని ప్రారంభించింది.

ఆగస్టు 28న యుటియఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్.ఓబుళరెడ్డి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ప్రొద్దుటూరు అర్బన్, రూరల్, రాజుపాలెం, చాపాడు, దువ్వూరు మండలా యుటియఫ్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు మరియు నాయకులు, కార్యకర్తలు ఇతర ఉపాధ్యాయ యూనియన్ నాయకులు పాల్గొన్నారు. కార్యాలయంనందు కంప్యూటర్‌ను యుటియఫ్ జిల్లా కార్యదర్శి రాచంరెడ్డి లోకేశ్వరరెడ్డి ప్రారంభించారు.

**కర్నూలు జిల్లా**

**కోసిగి :**

### బాల్యవివాహాలు అరికట్టేందుకు ప్రతి ఒక్కరు నడుంబిగించాలి

బాల్యవివాహాలను అరికట్టేందుకు సమాజంలోని ప్రతిఒక్కరు నడుం బిగించి ముందుకు రావాలని, బాల్య వివాహాలు విద్య ద్వారానే అరికట్టగలమని, కోసిగి మండల ఎంపిడిఓ వరలక్ష్మి, ఎస్ఐ ఇంతియాజ్ బాషాలు అన్నారు. ఆగస్టు 8న కోసిగిలోని చౌడేశ్వర కళ్యాణ మండపం నందు యుటియఫ్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 'బాల్య వివాహాలు - అనార్థాలు'పై విద్యార్థిని విద్యార్థులకు చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపిడిఓ వరలక్ష్మి మాట్లాడుతూ, బాలికలు చైతన్యవంతులైనప్పుడే బాల్య వివాహాలు అరికట్టగలమని తెలిపారు.

ఎస్ఐ ఇంతియాజ్ భాషా ప్రొజెక్టర్ ద్వారా బాల్య వివాహాలు - అనర్థాలు, చట్టాలు, ట్రాఫిక్ నియమాలు సంబంధించి సంక్షిప్త వీడియోలను బాలబాలికలకు చూపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, చిన్న వయసులో పెళ్ళిళ్ళు చేసుకోవడం తీవ్రమైన నష్టానికి గురిచేస్తుందని, తల్లిదండ్రులను ఒప్పించి తన లక్ష్యం నెరవేరేంతవరకు విద్యార్థులు చదువుకొని ఆపై పెళ్ళి చేసుకో వాలని తెలిపారు. అలాగే కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దేవసహాయం మాట్లాడుతూ, రాజారాంమోహన్ రాయ్, కందుకూరి వీరేశలింగం, వేమన వంటి సంఘ సంస్కర్తలను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు వారి అడుగుజాడల్లో ముందుకు వెళ్ళాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ కోసిగి మండల ప్రధానకార్యదర్శి భాస్కర్, సహాధ్యక్షులు రామకృష్ణ రెడ్డి, లక్ష్మన్న, వీరభద్రయ్య, ఎస్ఎఫ్ఐ నాయకులు నాగరాజు, కర్రప్ప, రాంబాబు, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి లింగన్న, కెవిపిఎస్ మంత్రాలయం నియోజకవర్గం అధ్యక్షులు విజయ్ కుమార్ తదితరులు మాట్లాడారు. ఇందులో జిల్లా పరిషత్ బాలికల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు, నారాయణ కళాశాల, జూనియర్ కళాశాల, మౌంట్‌కార్మెల్, కస్తూరిబా పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

### గ్రేటర్ విశాఖలో పనిచేస్తున్న టీచర్లకు ఏపిజిఎల్ఐ బాండ్స్ మంజూరు చేయాలి



గ్రేటర్ విశాఖలో పనిచేస్తున్న టీచర్లకు ఏపిజిఎల్ఐ బాండ్స్ జారీ చేయుట గురించి, జమలు నగదు చేయుట గురించి జాయింట్ డైరెక్టర్ మేఘన శేఖర్‌కి ప్రాతినిధ్యం యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి డి.రాము, జిల్లా ప్రధానకార్యదర్శి వైఏఆర్‌కె ప్రసాద్, జివిఎంసి ప్రధాన కార్యదర్శి నందగోపాల్, కార్యదర్శి రాంబాబు పాల్గొని విజ్ఞప్తి చేయగా జాయింట్ డైరెక్టర్ సమస్యలను అన్నింటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# ప్రభుత్వ ఉత్తర్వులు

1. భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టుల అప్‌గ్రేడేషన్‌కు అనుమతి.
   **జి.ఓ.ఎం.ఎస్.నం.144, ఆర్థిక (హెచ్ఆర్-2) శాఖ, తేది.2.8.2016**
2. 2016-17 సం॥లో రాష్ట్రంలోని అన్ని పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో యోగా లేదా మెడిటేషన్ అమలు ఉత్తర్వు జిఓ ఎంఎస్ నం.37; తేది.06.06.2016నకు సవరణ.
   **జిఓ ఎంఎస్ నం. 80, పాఠశాల నిర్వహణ; తేది.16.08.2016.**
3. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు జులై 1,2015 నుండి కరువు భత్యం (డిఏ) పెంపుదల.
   **జిఓ ఎంఎస్ నం.172; తేది.27.08.2016.**
4. పెన్షనర్లకు జులై 1, 2015 నుండి డియర్‌నెస్ రిలీఫ్ పెంపుదల.
   జిఓ ఎంఎస్ నం.173; తేది.30.08.2016.
5. ఆర్ఎంఎస్ఏ పథకం క్రింద మోడల్ పాఠశాలలకు అనుబంధంగా బాలికల హాస్టళ్ళ నిర్మాణానికి రూ.4,57,80,000/-లు బడ్జెట్ విడుదల.
   **జిఓ ఆర్‌టి నం.215; తేది.29.08.2016.**
6. ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ విద్యా సంస్థల సొసైటీ సిబ్బందికి పదవీ విరమణ వయస్సు 60 సం॥లకు పెంపుదల ఉత్తర్వులు నిలుపుదల.
   **జిఓ ఎంఎస్ నం.96; తేది.01.09.2016.**
7. బక్రీదు సెలవు 13.09.2016కు మార్పు ఉత్తర్వులు
   **జిఓ ఆర్‌టి నం.1904, తేది.09.09.2016.**
8. ది.31.05.2016న జరిగిన అంతరజిల్లా బదిలీలకు నోటిఫికేషన్ ఉత్తర్వులు.
   **మెమో నం.108382/ఎస్ఇఆర్-2/ఎ2/2015; తేది. 01.09.2015.**

## పాఠకులకు గమనిక :

తెలుగు మాస పత్రికలలో ఇంగ్లీషులో ప్రభుత్వ ఉత్తర్వులు, ఇంగ్లీషులో వ్యాసాలు వంటివి ప్రచురించరాదని ఇటీవల పోస్టల్ శాఖ వారు అభ్యంతరం తెలిపారు. అందువలన ప్రభుత్వ ఉత్తర్వుల నంబరు, వివరాలు మాత్రమే ఈ నెలలో ప్రచురించడం జరిగింది. ప్రభుత్వ ఉత్తర్వులు యథావిధిగా ప్రచురించడానికి పోస్టల్ డిపార్టుమెంట్ వారికి, రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్ పేపర్స్ వారికి ప్రతిపాదనలు పంపడం జరిగింది. పోస్టల్ పర్మిషన్ కొరకు కృషి చేయడం జరుగుతున్నది. అసౌకర్యానికి చింతిస్తున్నాం

**- సంపాదకవర్గం**